అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 5-1-2024
సమగ్ర తెలుగు దినపత్రిక



కేప్‌టౌన్‌లో కేక
7 వికెట్ల తేడాతో
భారత్ ఘన విజయం

సంపుటి : 10 సంచిక : 05 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

ఒక్కటిగా ముందుకెళ్ళాలి...
పార్టీ విజయానికి రేయింబవళ్లు పనిచేయాలి

- కాంగ్రెస్ సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే
- రాహుల్ గాంధీ భారత్‌జోడో న్యాయ్ యాత్రకు రోడ్‌మ్యాప్ సిద్ధం



వివరాలు 3లో

రెండు ఎమ్మెల్సీ స్థానాలకు 29న ఉప ఎన్నిక
- షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ
- ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో కడియం, కౌశిక్ రెడ్డి స్థానాలు ఖాళీ
- 11న నోటిఫికేషన్
- 18న నామినేషన్లకు చివరి గడువు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) గురువారం షెడ్యూల్ విడుదల చేసింది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కడియం శ్రీహరి, కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ స్థానాలకు వారు రాజీనామా చేయగా ఈ రెండు స్థానాలూ ఖాళీ అయ్యాయి. ప్రస్తుతం ఖాళీ అయిన ఈ ఎమ్మెల్సీ స్థానాల పదవీ కాలం 2027 నవంబర్ 30 వరకు ఉంది. ఈ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 11న విడుదల కానుంది. ఈ నెల 18 నామినేషన్లకు చివరి తేదీ కాగా... 19 పరిశీలన, 22 ఉపసంహరణకు చివరి తేదిగా సీఈసీ ప్రకటించింది. 29న ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్టు పేర్కొంది. అలాగే ఈ షెడ్యూల్‌లో యూపీలో కూడా ఒక స్థానానికి ఉప ఎన్నికజరపనున్నట్టు తెలిపింది.

కాంగ్రెస్‌లో వైఎస్ఆర్‌టీపీ విలీనం
షర్మిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే
- పార్టీ ఆదేశిస్తే అండమాన్‌లోనైనా పని చేస్తా : షర్మిల



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ(వైఎస్ఆర్‌టీపీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొలిత భర్త అనిల్, పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆమె ఏఐసీసీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కార్యాలయ లాన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ(సంస్థాగత) కెసి వేణుగోపాల్, ఏపీ ఇంచార్జ్ మాణిక్యం ఠాకూర్, ఏపీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ చీఫ్ ఖర్గే, రాహుల్ గాంధీ ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జన్ పథ్ 10లో సోనియా గాంధీని కలిశారు. దాదాపు 10 నిమిషాలకు పైగా ఈ భేటీ సాగింది. షర్మిల పార్టీలో చేరడంపై అగ్రనేత సోనియా సంతోషం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని అందిపుచ్చుకొని, దక్షిణాదిన కాంగ్రెస్ బలోపేతం కోసం పని చేయాలని ఆమె సూచించినట్టు తెలిసింది. పార్టీలో చేరడంపై ఆమె ఆనందం వ్యక్తం చేసినట్టు సమాచారం. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో వేదికగా జరిగిన లోక్‌సభ వ్యూహ రచన మీటింగ్‌లో ఆమె పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకునేందుక షర్మిల భర్త బ్రదర్ అనిల్ విముఖత వ్యక్తం చేశారు. షర్మిలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే... అనంతరం అనిల్‌కు కండువా వేసే ప్రయత్నం చేశారు. ఇందుకు అనిల్ నిరాకరించడంతో... అదే కండువాను రాహుల్ గాంధీ షర్మిలకు ...13లో

ఆస్తుల విభజనకు సహకరించండి
అదనంగా ఐపీఎస్‌లను ఇవ్వండి



- ఏపీ నుంచి బకాయిలు ఇప్పించండి
- యాంటీ నార్కోటిక్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో బలోపేతానికి నిధులు ఇవ్వండి : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి
- హైదరాబాద్ మెట్రో రెండో దశ, మూసీ రివర్‌ఫ్రంట్‌పై కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పురీతో భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్ అధికారులను కేటాయించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను కేటాయించారని తెలిపారు. జిల్లాల విభజన, వివిధ శాఖల పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్రానికి అదనంగా 29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తికి కేంద్ర మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారు. 2024లో కొత్తగా వచ్చే ఐపీఎస్ బ్యాచ్ నుంచి తెలంగాణకు అధికారులను అదనంగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీ నార్త్‌బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో గురువారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి చెందిన పలు అంశాలను అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజనను పూర్తి చేయాలని, పదో షెడ్యూల్ పరిధిలోని సంస్థల వివాదాన్ని పరిష్కరించాలని, న్యూఢిల్లీలోని ఉమ్మడి రాష్ట్ర భవన్ విభజనను ...3లో



పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించండి
జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు సీఎం, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి

పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని జల్ శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజప్తి చేశారు. జలశక్తి మంత్రి షెకావత్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను కేంద్ర మంత్రికి వివరించారు. కరువు, ఫ్లోరైడ్ పీడిత జిల్లాలైన ...3లో

ఓడినా...బీఆర్ఎస్‌లో మార్పు రాలే
ఇంకెవ్వరు రాష్ట్రాన్ని పాలించొద్దనే ధోరణి..పార్లమెంట్ ఎన్నికల్లోనూ కారు గల్లంతు
కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసుతోనే పుస్తకాలు విడుదల : ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

వివరాలు 3లో

కాళేశ్వరం సమస్యను సీబీఐకి అప్పగించొద్దు
సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి...పార్టీలు, నీటిపారుదల నిపుణులతో
అఖిలపక్షం నిర్వహించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

జగన్..జర జాగ్రత్త..
ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై కేసీఆర్ సూచన
- బీఆర్ఎస్ అధినేతను పరామర్శించిన ఏపీ సీఎం
- దాదాపు గంటసేపు ఏకాంతంగా భేటీ
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చర్చ
- కేటీఆర్‌కు ధైర్యం చెప్పిన ఏపీ సీఎం

వివరాలు 13లో..



కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్
హైకోర్టు ఉత్తర్వులు



నవతెలంగాణ -హైదరాబాద్
కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రశ్నాపత్రంలో తప్పులు, కొన్ని ప్రశ్నలపై అభ్యంతరాలు ఉన్న వాటిని సమీక్ష చేసి తగిన నిర్ణయం తీసుకునేందుకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలుగులో అనువాదం చేయని నాలుగు ప్రశ్నలతోపాటు అభ్యంతరాలు వెల్లడిస్తున్న ఇతర ప్రశ్నలతో కలిపి 13 ప్రశ్నలపై కమిటీ సమీక్షించాలని చెప్పింది. గతంలో ఏర్పాటైన కమిటీలో అందరూ జేఎన్‌టీయూ ప్రొఫెసర్లే ఉండటాన్ని తప్పుపట్టింది. ప్రశ్నాపత్రాలను తయారు చేసిన జేఎన్‌టీయూ ప్రొఫెసర్లతోనే కమిటీ వేసి, దాని సిఫార్సులను అమలు చేయడం సరికాదన్న అభ్యర్థుల వాదనను అనుమతించింది. సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి, ఎంపికైన అభ్యర్థులు ...13లో



అద్దె బస్సు సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ : టీఎస్ఆర్టీసీ

వివరాలు 13లో..



నిర్మాణం గురించి శ్రద్ధే లేదు..
మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు..
- బీఆర్ఎస్ పేరును టీఆర్ఎస్‌గా మార్చండి
- కేటీఆర్, హరీశ్ మధ్య గ్యాప్ పెరిగింది
- అగ్రనేతల మధ్య మరింత సమన్వయం అవసరం
- పార్లమెంటు స్థానాల సన్నాహక సమావేశాల్లో అధిష్టానానికి గులాబీ నేతల మొర
- నేడు చేవెళ్లపై సమీక్ష

వివరాలు 13లో..

రిపబ్లిక్ డే నుంచి రూ.2500!
మహాలక్ష్మి పథకం రెండో హామీపై సర్కారు కసరత్తు



- రేషన్‌కార్డు లేని వారి దరఖాస్తులనూ పరిశీలించి ఎంపిక
- లబ్దిదారుల తుది జాబితా తర్వాతే బ్యాంకు అకౌంట్ల వివరాల స్వీకరణ
- 17 నాటికి కంప్యూటరీకరణ పూర్తి చేయాలని ఆదేశం
- 10 రోజుల పాటు ఆయా శాఖల, మీసేవా సిబ్బందిని వాడుకునే వెసులుబాటు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మరో తీపి కబురు చెప్పబోతున్నది. మహిళలకు రూ.2500 స్కీమ్ అమలుకు సంబంధించిన ప్రకటనను సీఎం రిపబ్లిక్ డే రోజు ప్రకటించనున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి నుంచి ఆ స్కీమ్ అమలు ప్రక్రియ మొదలు పెట్టడంతో పాటు ఉత్పన్నమయ్యే సమస్యలనూ క్షుణ్ణంగా అధ్యయనం చేసి దాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసే ప్రయత్నంలో సర్కారు ఉంది. లబ్దిదారుల గుర్తింపు, తుది జాబితాను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారగణానికి రాష్ట్ర సర్కారు ఆదేశాలు జారీ చేసింది. లబ్దిదారుల తుది జాబితా జారీ తర్వాతనే బ్యాంకు అకౌంట్ వివరాలను స్వీకరించే అవకాశమున్నట్టు తెలిసింది. రేషన్‌కార్డు లేకుండా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులెవరు? అని గుర్తించే ప్రక్రియను ఈ నెల 17 తర్వాత మొదలు పెట్టనున్నది.
ప్రజాపాలన ద్వారా దరఖాస్తుల స్వీకరణ శనివారంతో పూర్తికానున్నది. వాటిని ఈ నెల 17 వరకల్లా కంప్యూటరీకరణ చేసేందుకు అధికార యంత్రాంగం చకచకా ఏర్పాట్లు చేస్తున్నది. దీనిపై ఇప్పటికే కలెక్టర్లతో సీఎస్ ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేశారు. మండల కేంద్రాల్లోని ఐకేపీ, ఉపాధి హామీ, రెవెన్యూ, ఎంపీడీఓ, విద్యాశాఖ, అగ్రికల్చర్, తదితర శాఖల్లోని సిబ్బందితో కంప్యూటరీకరణ చేయనున్నారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు 10 రోజుల పాటు ఈ డాటా ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కంప్యూటర్‌పై అవగాహన ఉన్న మీసేవా కేంద్రాల సిబ్బందిని గానీ, నిరుద్యోగ యువతను గానీ పది రోజులపాటు డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా వినియోగించుకోవాలనే ఆలోచనలో కూడా ప్రభుత్వముంది. ఇందుకు వారికి అదనంగా కొంత మొత్తం రుసుము చెల్లించే అంశం కూడా పరిశీలనలో ఉన్నది. ఒక్కొక్క దరఖాస్తు ఎంట్రీ చేసినందుకు రూ. 5 చెల్లించే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెల 17 నాటికి దరఖాస్తులను కంప్యూటరీకరణ చేయాలనే స్పష్టమైన ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. కంప్యూటరీకరణ చేసే సమయంలో పొరపాట్లు దొర్లకుండా ఇదివరకు గ్రామాలకు కేటాయించిన స్పెషల్ టీంలను దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని ఆదేశించింది. టీమ్‌ల వారీగా ఆయా గ్రామాల యొక్క దరఖాస్తులను ఎంట్రీ చేయాల్సిన బాధ్యతను ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు చేయనున్నారు. ఐదేండ్ల పాటు అందించబోయే ఆరు గ్యారంటీలు సహా అన్ని రకాల సమస్యలపైనా ప్రత్యేక దరఖాస్తులను కూడా ప్రజాపాలనలో ...13లో



పొంగులేటికి నవతెలంగాణ శుభాకాంక్షలు
- సమాచార మంత్రికి అభినందనలు తెలిపిన పత్రిక బృందం
- సీజీఎం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేత
- మినిస్టర్స్ క్వార్టర్స్‌లో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ- హైదరాబాద్
రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నవతెలంగాణ ప్రతినిధి బృందం గురువారం కలిసింది. పత్రిక సీజీఎం పి. ప్రభాకర్ ఆధ్వర్యంలో మినిస్టర్స్ క్వార్టర్స్‌లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన బృందం ముందుగా పుష్పగుచ్ఛం అందించి మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. ఆత్మీయ పలకరింపుల అనంతరం మంత్రి నవతెలంగాణ క్యాలెండర్‌ను, డైరీని ఆవిష్కరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మీడియా వారధిగా ఉండాలని, మీడియాకు తమ ప్రభుత్వం ఎల్లవేలలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేశ్, జనరల్ మేనేజర్లు ఎ.వెంకటేశ్, వి.లింగారెడ్డి, కె. రఘు, పి, నరేందర్‌రెడ్డి, మొఫిసిల్ రాష్ట్ర ఇన్‌చార్జ్ జి.వేణుమాధవరావు, ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మార్పును జీర్ణించుకోలేకపోతున్న బీఆర్ఎస్

ప్రభుత్వంపై అసహనం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం

- కొత్త సర్కారుకు కొంత సమయమిస్తాం
- ఐదు ఎంపీ స్థానాలపై కేంద్రీకరించాం : కూనంనేని
- ఇండియా కూటమిని బలోపేతం చేస్తాం : నారాయణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజాస్వామ్యంలో జరిగిన మార్పును, రాష్ట్రంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి మారడాన్ని బీఆర్ఎస్ భరించలేకపోతున్నదనీ, జీర్ణించుకోలేకపోతున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలరోజులు కాకుండానే ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని చెప్పారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయమివ్వాలని తాము నిర్ణయిం చామన్నారు. రెండు రోజులపాటు జరిగిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గం, కార్యవర్గం, రాష్ట్ర సమితి సమావేశాల సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఖమ్మం, వరంగల్, పెద్దపల్లి, నల్లగొండ, భువనగిరి పార్లమెంటు స్థానాలపై కేంద్రీకరించామని చెప్పారు.

ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్, సీపీఐ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశాయని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ తమకు ఒక సీటు కావాలని కాంగ్రెస్‌ను అడుగుతామన్నారు. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు కమిటీలను నియమించి మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని నిర్ణయించామని అన్నారు. కొంత సమయం తర్వాతే ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ప్రజల కోరికలు ప్రతిబింబించేలా వ్యవహరిస్తామన్నారు. జర్నలిస్టుల ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామంటూ బీఆర్ఎస్ గొప్పలు చెప్పిందనీ, అవన్నీ కాగితాలకే పరిమితమని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లోనూ అసంతృప్తి ఉందన్నారు.

ఈవీఎంలపైనే బీజేపీ ఆశలు : అజీజ్ పాషా

గత ప్రభుత్వంలో కేవలం ఒక కుటుంబమే రాష్ట్రాన్ని పాలించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొంత విశాల దృక్పథంతో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నదని అన్నారు. పార్లమెంట్ నుంచి ప్రతిపక్షాలను బయటకు పంపి బీజేపీ ప్రభుత్వం మూడు క్రిమినల్ బిల్లులను ఆమోదించడం అన్యాయమని చెప్పారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లో గెలిచాక వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనూ గెలుస్తామన్న ధీమాతో బీజేపీ ఉందన్నారు. ఈవీఎంలపైనే ఆశలు పెట్టుకుందని అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.

పొగబాంబు బీజేపీ ముందస్తు ప్రణాళిక : నారాయణ

దేశంలో 'ఇండియా కూటమి' బలపడుతున్న నేపథ్యంలోనే బీజేపీ ముందస్తు ప్రణాళికలు వేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. పార్లమెంటులో పొగబాంబు ఘటన అందులో భాగమేనని విమర్శించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవాన్ని అడ్డంపెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు పొందాలని బీజేపీ చూస్తున్నదని అన్నారు. ఏ సమయంలో ఎలాంటి కార్యక్రమం చేపట్టాలనే దానిపై బీజేపీ ప్రత్యేక క్యాలెండర్‌ను రూపొందించిందని విమర్శించారు. దేశంలో ఇండియా కూటమిని బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. దేశవ్యాప్తంగా తాము పది నుంచి 12 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఏపీ సీఎం జగన్ పరామర్శించడం రాజకీయంలో భాగమేనని అన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరితే జగన్ భయపడ్డారని చెప్పారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

- సింగరేణి సీఎమ్‌డీ బలరాంనాయక్‌కు సీఐటీయూ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలనీ, ఇతర సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చొరవ చూపాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో సింగరేణి సీఎమ్‌డీ బలరాంనాయక్‌కు ఆ సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది సెప్టెంబర్‌లో చేసిన అగ్రిమెంట్‌లోని మిగిలిన అంశాలను అమలు చేయించడంలో చొరవ తీసుకుని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారించాలని కోరారు. త్వరలోనే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రూ.30 లక్షల ఇన్సూరెన్స్‌ను అమలు చేస్తామనీ, ఈఎస్ఐ అమలు కోసం కోసం కృషి చేస్తామని సీఎమ్‌డీ హామీనిచ్చారని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేశ్ తెలిపారు.

నంబర్‌వన్ 420 కేసీఆరే

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోనే నెంబర్‌వన్ 420 అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ పెద్ద మోసగాడు ఆయనలా అందరు మోసగాళ్లు అనుకుంటే ఎట్లా? అని ప్రశ్నించారు. హామీలను అమలు చేయలేదంటూ 'కాంగ్రెస్ 420' అని మంత్రి కేటీఆర్ అనడం ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. గురువారం అసెంబ్లీ మీడియాపాయింట్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన అమలు చేయనందుకు ప్రజల్లో బీఆర్ఎస్‌యే 420గా నిలబడిందని చెప్పారు.

కేటీఆర్ అధికార మత్తు దిగలేదా?

- ఆదివాసీ కాంగ్రెస్ చైర్మెన్ బెల్లయ్యనాయక్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌కు అధికార మత్తు దిగలేదని ఆదివాసీ కాంగ్రెస్ చైర్మెన్ బెల్లయ్యనాయక్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టి నెల రోజులు కాకముందే ఎందుకంత ఫ్రస్టేషన్‌కు గురి అవుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో అధికారులు ఎక్కడా పని చేయలేదన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం బీఆర్ఎస్ ఎంపీలుగానీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో పోరాటం చేయలేదని విమర్శించారు. ఇప్పటివరకు రాష్ట్ర విభజన హామీలు ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. బొగ్గు స్కామ్ జరిగితే బీజేపీ ఎందుకు బయటకు తీసుకురాలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతిపై కేంద్రం ఎందుకు విచారణ జరపలేదన్నారు.

బీఆర్ఎస్‌ను ఎవరూ వీడరు

- మేము గేట్లు తెరిస్తే కాంగ్రెస్‌లో ఒక్కరూ ఉండరు : మాజీ మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీని ఎవరు వీడరనీ, తాము గేట్లు తెరిస్తే కాంగ్రెస్‌లో ఎవరు ఉండబోరని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లోజరిగిన కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన కాంగ్రెస్ ప్రభుత్వపై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అయన తేలిగ్గా కొట్టి పారేశారు. తమకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం లేదని చెప్పారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఇచ్చిన హామీలనే బీఆర్ఎస్ పార్టీ అడుగుతోందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మేము తొందరపడుతున్నాం అంటున్నారు, కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీల తేదీలనే గుర్తు చేస్తున్నామని చెప్పారు. రైతు బంధు ఇవ్వక పోవడం వల్ల ఎవరు నష్టపోతున్నారు? రైతుల పక్షాన మాట్లాడటం తప్పా? అని అయన ప్రశ్నించారు. యాసంగి పంటకు సిద్ధమైన రైతులకు పెట్టుబడి సాయం అందక ఇబ్బంది పుడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి వినోద్ కుమార్ విజయం తథ్యమని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గాల వారీగా చూస్తే బీఆర్ఎస్‌కు పార్లమెంటు నియోజక వర్గంలో 5600 ఓట్లు అధికంగా వచ్చాయని గుర్తు చేశారు. మూడు సార్లు ఓడి పోయిన బండి సంజయ్ మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

హైదరాబాద్‌లో రావి నారాయణరెడ్డి విగ్రహం ప్రతిష్టించాలి

- తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12 ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లే చౌరస్తాలో రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ట్రస్ట్ అధ్యక్షులు సురవరం సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ప్రమోటర్ల సమావేశాన్ని నిర్వహించారు. జైని మల్లయ్య గుప్తా, జి పిచ్చిరెడ్డి, సోలిపేట రామచంద్రారెడ్డి, ఎం లింగారెడ్డి, బొమ్మగాని వెంకటయ్య మరణం పట్ల సంతాపం ప్రకటించారు. ఆ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించామని ట్రస్టు కార్యదర్శి కందిమల్ల ప్రతాప్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆశయాలను విస్తృత పర్చడానికి వివిధ కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. రావి నారాయణరెడ్డి ఆడిటోరియం, తెలంగాణ ట్రస్ట్ భవన్‌లో మార్పులు, చేర్పులు చేసి సాయుధ పోరాట యోధుల ఫొటో ఎగ్జిబిషన్, గ్రంథాలయం ఇతర కార్యక్రమాలను నిర్వహించడానికి ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్ సలహాలను తీసుకుంటామని తెలిపారు.కొన్నాళ్లపాటు ఆ ఆడిటోరియంలో కార్యకలాపాలను మూసేస్తున్నట్టు పేర్కొన్నారు. ట్రస్టు భవనానికి జీహెచ్ఎంసీ నుంచి వస్తున్న ప్రాపర్టీ ట్యాక్స్‌ను గతంలో రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. కానీ జీహెచ్ఎంసీ ప్రాపర్టీ ట్యాక్స్‌ను కట్టాలంటూ నోటీసులు పంపించిందని పేర్కొన్నారు. వాటిని పూర్తిగా రద్దు చేయాలనీ, ట్రస్టు కార్యకలాపాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సహాయ, సహకారాలను అందించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ట్రస్ట్ గవర్నింగ్ బాడీ సభ్యులుగా కె నారాయణ, రావి ప్రతిభను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వివరించారు.

రాష్ట్ర అవసరాలకు సరిపడా ప్రణాళిక రూపొందించండి

- విద్యుత్ సంస్థలకు విద్యుత్ శాఖ మంత్రి భట్టి ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థల సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖపై గురువారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనాల ప్రకారం 2031-32 నాటికి పెరుగనున్న రాష్ట్ర విద్యుత్ అవసరాలను పరిగణలోకి తీసుకొని ఆయా వ్యవస్థలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తులో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు రామగుండం ఎన్టీపీసీ ఫేజ్-2 లో 2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం ఆ సంస్థతో సంప్రదింపులు జరపాలని సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో అదనంగా 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్ ప్లాంట్ నిర్మాణం పనులను చేపట్టాలని ఆదేశించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, తొలి విడతలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్లను ఎన్టీపీసీ నిర్మాణం చేస్తున్నదని అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. వచ్చే వేసవిలో రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా కు ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, ట్రాన్స్కో, జెన్ కో ఇంచార్జ్ సిఎండి సయ్యద్ ముర్తుజా రిజ్వీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



నీ ఆస్తులేంటో.. నా ఆస్తులేంటో

విచారణకు సిద్ధమా?

- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

"కాళేశ్వరం ప్రాజెక్టులో కిషన్‌రెడ్డికి కమీషన్లు తక్కువైనట్టున్నయ్" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పందిస్తూ..'నీ ఆస్తులేంటో? నా ఆస్తులేంటో విచారణకు సిద్ధమా?' అని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి ఎలా సంపాదించారో, ఆయన రాజకీయ ప్రస్థానం ఏంటో? తన రాజకీయ ప్రస్థానం ఏంటో తెలంగాణలోని ప్రతి బిడ్డకూ తెలుసన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి ఎందుకు విచారణ కోరడం లేదని నిలదీశారు. ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి 15 రోజులు కాకముందే ఎందుకు యూటర్న్ తీసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు అహంకారంతో తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ గజదొంగలకు యముడు మోడీ అనీ, అవినీతిపరులెవ్వరినీ ఆయన వదలబోరని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టేందుకే ఆరు గ్యారంటీల దరఖాస్తుల తంతుకు తెరలేపారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులివ్వలేదన్న సంగతి తెలిసి కూడా పథకాల కోసం దాని వివరాలు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. రైతు భరోసా, గ్యాస్‌సిలిండర్లు, మహిళా సంఘాల డేటా మొత్త రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉందనీ, మళ్లీ దరఖాస్తుల సేకరణ ఎందుకని నిలదీశారు. ఉద్యమకారులు జైలుకెళ్లడం, అరెస్టు కావడం, తదితర వివరాలున్న తర్వాత కూడా ఎఫ్ఐఆర్ కాపీలను అడగటమంటే వారిని అవమానించడమేనన్నారు. రాహుల్‌గాంధీ ఫెయిల్యూర్ పొలిటిషియన్, ఎక్స్‌పైర్ మెడిసిన్ అని విమర్శించారు. ఆయన జీవితంలో ప్రధాని కారన్నారు. బీఆర్ఎస్ అవుట్‌డేటెడ్ పార్టీ అనీ, అది ఫామ్‌హౌస్ పార్టీ అని విమర్శించారు. ఆ పార్టీ రాష్ట్రంలో బిచాణా ఎత్తేసినట్టేననీ, ఎంపీ ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్‌కు, తమకేనని చెప్పారు. అయోధ్యలో ఈ నెల 22న అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ క్యార్యక్రమం కోసం ప్రతి దేవాలయంలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తామన్నారు. సంక్రాంతి పండుగ ముందు నుంచి 22వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలుంటాయన్నారు.


డిప్యూటీ సీఎంను భట్టి విక్రమార్కను కలిసిన మెగాస్టార్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి దంపతులు గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.విక్రమార్కను కాశ్మీర్ నుంచి తెప్పించిన శాలువాతో చిరంజీవి సత్కరించారు.ఆ దంపతులకు శాలువా కప్పి భట్టి సత్కారం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్క, కుమారుడు సూర్య విక్రమాదిత్య ఉన్నారు.

కాళేశ్వరం సమస్యను సీబీఐకి అప్పగించొద్దు



- సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి
- పార్టీలు, నీటిపారుదల నిపుణులతో అఖిలపక్షం నిర్వహించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ సీబీఐకి అప్పగించొద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. 2023, అక్టోబర్ 21న కాళేశ్వరానికి చెందిన మేడిగడ్డ ప్రాజెక్టు ఏడో బ్లాక్‌లోని 19-21 పిల్లర్లు కుంగిపోయాయని తెలిపారు. అదే సమయంలో అన్నారం ప్రాజెక్టు ముందుభాగంలో కూడా బుంగపడి నీరు బయటకు వచ్చిందని పేర్కొన్నారు. ఈ రెండు ప్రమాద ఘటనలతో అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై రాష్ట్రంలో సర్వత్రా అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయని తెలిపారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అవకతవకలపై న్యాయ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. న్యాయ విచారణ కాకుండా సీబీఐ విచారణ చేపట్టాలంటూ బీజేపీ రాష్ట్ర నేతలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. స్వతంత్ర సంస్థలైన ఈడీ, సీబీఐ, ఐటీ తదితర శాఖలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పావులుగా వాడుకుంటున్నదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పజెప్పడమంటే బ్లాక్ మెయిలింగ్‌కు కేంద్ర ప్రభుత్వానికి అవకాశ మివ్వడమేనని తెలిపారు. నేటికీ ప్రాజెక్టు మొత్తం వ్యయ అంచనా రూ.1.27 లక్షల కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి వివిధ బ్యాంకుల ద్వారా అప్పు రూ.87,449.16 కోట్లు మంజూరు కాగా, అందులో రూ.71,565.69 కోట్లు విడుదలై ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన ఖర్చు, నాణ్యత, నిధుల దుర్వినియోగం తదితరాలన్నింటిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు, నీటిపారుదల నిపుణులతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు.

పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్, మహబూబ్ నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి సాగు నీరు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నుంచి ఆరు జిల్లాల పరిధిలోని 1,226 గ్రామాలతో పాటు హైదరాబాద్ మహా నగరానికి తాగు నీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే పలు అనుమతులు తీసుకున్నా ఇంకా హైడ్రాలజీ, ఇరిగేషన్ ప్లానింగ్, అంచనా వ్యయం, బీసీ రేషియో, అంతరాష్ట్ర అంశాలు కేంద్ర జల సంఘం పరిశీలనలో ఉన్నాయని, వాటికి వెంటనే ఆమోదం తెలపాలని కోరారు. ప్రాజెక్టు ప్రాధాన్యత దృష్ట్యా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని జలశక్తి మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కోరారు.

కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు : ఉత్తమ్ కుమార్‌రెడ్డి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అదనపు నిధుల కేటాయింపునకు జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. జలశక్తి మంత్రిని కలిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాము పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని జలశక్తి మంత్రిని కోరామని తెలిపారు. 2014 తర్వాత కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేదని, ఈ విధానం ప్రస్తుతం అమలులో లేదని జలశక్తి మంత్రి తెలిపారన్నారు. అయితే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యత దృష్ట్యా ఆ ప్రాజెక్టుకు తమ శాఖ పరిధిలోని మరో పథకం కింద 60 శాతం నిధులు కేటాయిస్తామని జల్‌శక్తి మంత్రి హామీ ఇచ్చారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీఎస్‌పీఎస్సీ పూర్తిగా విఫలమైందని, పేపర్ లీకులతో భ్రష్టు పట్టినందున దానిని సంస్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. టీఎస్‌పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో మార్చేందుకుగానూ శుక్రవారం యూపీఎస్సీ ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి, తానూ సమావేశం కానునున్నట్టు ఆయన చెప్పారు.

ఒక్కటిగా ముందుకెళ్ళాలి


- పార్టీ విజయానికి పగలూ రాత్రీ పనిచేయాలి: కాంగ్రెస్ సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే

భారత్ జోడో న్యాయ్ యాత్ర

మణిపూర్ టు ముంబయి

జనవరి 14 నుంచి షురూ

రూట్ మ్యాప్



రాష్ట్రం	దూరం (కి.మీ)	రోజులు (సుమారు)	జిల్లాలు
మణిపూర్	107	1	4
నాగాలాండ్	257	2	5
అసోం	833	8	17
అరుణాచల్‌ప్రదేశ్	55	1	1
మేఘాలయ	5	1	1
పశ్చిమ బెంగాల్	523	5	7
బీహార్	425	4	7
జార్ఖండ్	804	8	13
ఒడిశా	341	4	4
ఛత్తీస్‌గఢ్	536	5	7
ఉత్తర్‌ప్రదేశ్	1074	11	20
మధ్యప్రదేశ్	698	7	9
రాజస్థాన్	128	1	2
గుజరాత్	445	5	7
మహారాష్ట్ర	479	5	6
మొత్తం	6,713	66	110

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలంటే నాయకుల మధ్య విభేదాలు పక్కనపెట్టి, కలిసికట్టుగా ముందుకెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హితబోధ చేశారు. ఇందుకు రాహుల్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' వేదిక కావాలన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇంచార్జ్‌లు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలతో గురువారం సమావేశం జరిగింది. దాదాపు మూడున్నర గంటలు జరిగిన ఈ సమావేశంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఇండియా కూటమి పొత్తులు, భారత్ జోడో న్యాయ యాత్రపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ 'పగలు, రాత్రి పని చేయడంతోనే లోక్‌సభ ఎన్నికల తరువాత ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అందించగలుగుతాం' అన్నారు. నాయకులు తమ విభేదాలను పక్కనపెట్టి అంతర్గత సమస్యలను మీడియా ముందు వెల్లగక్కకుండా, పార్టీ విజయానికి టీమ్‌గా పని చేయాలని ఖర్గే కోరారు.

'గత పదేండ్లలో తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ భావోద్వేగ సమస్యలను తెరపైకి తెస్తున్నది. వారు ఉద్దేశపూర్వకంగానే ప్రతి విషయంలోకీ కాంగ్రెస్‌ను లాగుతున్నారు' అని విమర్శించారు. 'ఆధునిక భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్‌పాత్రను విస్మరించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం ప్రయత్నిస్తున్నది. మేం వారికి తగిన సమాధానం ఇస్తాం' అన్నారు.

గడిచిన పదేండ్లుగా యూపీఏ, కాంగ్రెస్ పథకాలను మార్చేందుకు మాత్రమే కేంద్రంలోని మోడీ సర్కార్ పని చేస్తున్నదని విమర్శించారు. పేద ప్రజల సమస్యలపై బీజేపీ చెబుతున్న అబద్ధాలు.. చేస్తోన్న మోసాలు, అక్రమాలను ఐక్యంగా ఎదుర్కోవాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. భూ సంస్కరణల నుంచి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్య, పారిశ్రామిక విప్లవం వరకు ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ చేసిందన్నారు. ఆధునిక భారతదేశ పునాదుల్లో కాంగ్రెస్ కృషి మరవలేనిదన్నారు.

చరిత్రను మరిచిన వారు చరిత్ర సృష్టించలేరని ఘాటుగా స్పందించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతులు, కార్మికుల దుస్థితి, పేద-ధనిక వర్గాల మధ్య వ్యత్యాసం వంటి అంశాలపై రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు.

ముఖ్యంగా యువత, మహిళలు, అణగారిన వర్గాలతో ఈ యాత్ర సంభాషిస్తుందని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు పార్టీని సమయాత్తం చేసేందుకు "డొనేట్ ఫర్ దేశ్" క్రౌడ్ ఫండింగ్ ప్రచారం ప్రారంభించినట్టు చెప్పారు.

28 రాష్ట్రాల నేతలతో వివరణాత్మక సమావేశాలు నిర్వహించినట్టు వెల్లడించారు. పార్టీ బలహీనంగా ఉన్న చోట... పార్టీ బలోపేతం, పార్టీలో చేరికలు, ఇతర అంశాలను గుర్తించాలని సూచించామన్నారు. ప్రధాన కార్యదర్శులు, ఇంచార్జ్‌ల బాధ్యతలు ఖరారయ్యాయని తెలిపారు. అలాగే మ్యానిఫెస్టో కమిటీని కూడా ఏర్పాటు చేసి ఎన్నికల వ్యూహాల్లో భాగస్వాములుగా చేశామన్నారు.

14 నుంచి భారత్ జోడో న్యాయ్ యాత్ర

రాహుల్ గాంధీ నేతృత్వంలో ఈ నెల 14 నుంచి భారత్ జోడో న్యాయ యాత్ర ప్రారంభంకానుందనీ, మణిపూర్ నుంచి ముంబాయి వరకు 6,713 కిలో మీటర్ల మేర సాగే ఈ యాత్ర మార్చి 20న ముగుస్తుందన్నారు. మొత్తం 15 రాష్ట్రాలు, 110 జిల్లాల మీదుగా 66 రోజుల పాటు 100 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాగనుంది. ఇందులో 337 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. గత ఏడాది కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4 వేల కిలోమీటర్ల మేర భారత్ జోడో యాత్రను రాహుల్ గాంధీ చేపట్టారు. 136 రోజుల పాటు ఆ యాత్ర కొనసాగింది. ఇప్పుడు భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపడుతున్నారు. యాత్ర పేరు ముందు భారత్ న్యాయ్ యాత్ర అని ఉండేది. తరువాత దానికి జోడో చేర్చారు. అలాగే ముందు 14 రాష్ట్రాల్లో యాత్రను షెడ్యూల్ చేశారు. ఇప్పుడు మరో రాష్ట్రాన్ని చేర్చారు. రాహుల్ గాంధీ చేపట్టే యాత్రలో పాల్గొనాలని ఇండియా కూటమి పార్టీలను కోరామని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. చిన్న పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొనాలని కోరామని తెలిపింది. భారత్ జోడో యాత్రలో ఆర్థిక అసమానతలు, నియంతృత్వం గురించి రాహుల్ గాంధీ ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పుడు చేపట్టే యాత్రలో సామాజిక, ఆర్థిక అంశాలు గురించి లేవనెత్తుతారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తెలిపారు.



పక్కాగా రూ.2 లక్షల రుణమాఫీ

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- మర్పల్లి ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మర్పల్లి

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు పరుస్తామని, త్వరలో రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటన చేస్తామని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులు ఆరో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుబాటులో లేని వారు తిరిగి నాలుగు నెలల తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మరికొన్ని రోజుల్లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.1,00,116తో పాటు తులం బంగారం లేదా రూ.1.60లక్షల చెక్కును అందజేస్తామన్నారు. వికారాబాద్ నియోజక వర్గంలోని రోడ్ల ఏర్పాటుకు రూ.300 కోట్లు కేటాయిస్తామన్నారు. అదనంగా రోడ్ల నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వానికి రూ.150 కోట్ల మంజూరుకై ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేముదాబీ, ఆర్డీవో విజయ కుమారి, మండల ప్రత్యేక అధికారి అనిత, ఎంపీపీ బట్టు లలిత రమేష్, జడ్పీటీసీ మధుకర్, ఎంపీటీసీ సంగీత వసంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా వంటావార్పు

- పోరాటానికి మద్దతు తెలిపిన సీపీఐ(ఎం)
- పనులు ఆపేదాక ఉద్యమం : నాయకులు

నవతెలంగాణ- దిలావర్‌పూర్



పచ్చని పంట పొలాల్లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలని రెండు నెలలుగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు. అందులో భాగంగా గురువారం గ్రామ స్వచ్ఛంద బంద్‌కు పిలుపునిచ్చారు. అన్ని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, కళాశాలలు మూసేసి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో చర్చి ఆవరణలో వంటావార్పు కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు మాట్లాడుతూ.. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా.. అక్రమంగా వ్యవసాయ భూముల్లో ఫ్యాక్టరీ పనులు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనను స్వాగతిస్తున్నాం.. కానీ పంట పొలాల్లో ఫ్యాక్టరీ స్థాపించడం సరికాదని అన్నారు. గోదావరి తీర ప్రాంతం లో నిర్మిస్తున్నం దున నదీ జలాలు కలుషితమై జలచర జీవులు అంతమవు తాయని, వన్య ప్రాణుల జీవనానికి ముప్పు వాటిల్లుతుం దని వాపోయారు. ప్రభుత్వం దిగొచ్చి ఫ్యాక్టరీ పనులు నిలిపేయాలని, లేదంటే ఉద్య మాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

భారీ బందోబస్తు

ఇథనాల్ ఫ్యాక్టరీ ప్రాంతంలో బుధవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు లాఠీచార్జి చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో గురువారం ఆందోళనకారులు వంటావార్పు, బంద్ చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామస్తులు ఎన్‌హెచ్ 61 రోడ్డు పక్కన భోజనాలు చేశారు.

పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు

ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, నాయకులు బరకుంట గంగారాం, చందుల సాయికిరణ్ మద్దతు తెలిపారు. వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడుతూ.. ఇథనాల్ పరిశ్రమతో ఈ ప్రాంత రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పార్టీలకతీతంగా రైతాంగం ఈ పోరాటంలో పాల్గొనడం మంచి పరిణామమని అన్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఈ పోరాటానికి మద్దతుగా నిలిచి పరిశ్రమను రద్దు చేయించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, రైతులు పోరాటాన్ని బలపరుస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలాలివ్వాలి



- జనవరి 11న మానుకోటలో భారీ ధర్నా..
- సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే ప్రభుత్వ భూమి దక్కింది
- ఆ స్థలంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

అర్హులైన పేదలకు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన మానుకోటలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన పట్టణస్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్‌లోని కురవి గేటు సమీపంలో సర్వే నెంబర్ 255/1లో గతేడాది తమ పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. కానీ ఆ భూమిని ఆక్రమించిన భూ కబ్జాదారులు అధికారులతో కుమ్మక్కై పేదల గుడిసెలపై 19సార్లు జేసీబీలతో దాడులు చేసి ఇండ్లను ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులపై అనేక అక్రమ కేసులు పెట్టడంతో పాటు మహిళలని కూడా చూడకుండా వారిపైనా అనేక కేసులు పెట్టి చిత్రహింసలకు గురిచేశారని, రాత్రి వేళల్లో జైలుకు పంపించారని తెలిపారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే భూకబ్జాదారులు ఆక్రమించిన భూమి బయటకు వచ్చిందని గుర్తు చేశారు. పేదల జోలికెళ్లిన ఏ ప్రభుత్వం మనుగడలో కొనసాగలేదన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆక్రమించిన ప్రభుత్వ భూములను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను మళ్ళీ అక్రమణదారులకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అక్రమించిన ప్రభుత్వ భూముల్లో తమ పార్టీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పాతి ఇండ్లు లేని పేదలకు పంచుతామన్నారు. సర్వే నెంబర్ 255/1లో గుడిసెలు వేసుకున్న పేదలకు జీఓ 58 ప్రకారం ఇండ్ల పట్టాలు ఇచ్చి అందరికీ ఇంది రమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ నెల 11న స్థానిక నర్సంపేట బైపాస్ రోడ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనతో పాటు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిపిరి యకయ్య, పట్టణ కమిటీ సభ్యులు బానోతు వెంకన్న, తోట శ్రీనివాస్, యమగని వెంకన్న, నాయకులు బూర్గుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఓడినా... బీఆర్ఎస్‌లో మార్పు రాలే

- ఇంకెవ్వరు రాష్ట్రాన్ని పాలించొద్దనే ధోరణి
- పార్లమెంట్ ఎన్నికల్లో కారు గల్లంతు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసుతోనే పుస్తకాలు విడుదల : ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా బీఆర్ఎస్‌లో ఎలాంటి మార్పు రాలేదని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. అధికారంలో కోల్పోయి ఫ్రస్టేషన్‌లో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ఇంకెవ్వరు పాలించొద్దనే ధోరణి వారి మాటల్లో కనిపిస్తోందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కారు అడ్రస్‌లేకుండా పోతుందని హెచ్చరించారు.

ఓట్లేసిన ప్రజలను కూడా అవమానించే మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు...ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాదబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి సీతక్క, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, పార్టీ నేతలు ధనంజయ్, డాక్టర్ లింగం యాదవ్, సామ రామ్మోహన్‌రెడ్డితో కలిసి మంత్రి విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాలేదనీ, విచక్షణ లేకుండా బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నదని విమర్శించారు. పదేండ్లుగా వైద్య రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టు వ్యవహరిస్తున్నదని చెప్పారు. తెలంగాణ భవన్ ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయదని హెచ్చరించారు. రాష్ట్రాన్ని 3500 రోజులు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు బీఆర్ఎస్ డబుల్.. త్రిబుల్ 420 అనాలో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. మిగతా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించాలని సూచించారు.

'బీఆర్ఎస్ కుర్చీని కాంగ్రెస్ గుంజుకున్నట్టు, రేవంత్ మిమ్ములను తోసినట్టు, కాంగ్రెస్‌కు తీర్పు ఇవ్వనట్టు' బీఆర్ఎస్ వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు. తలసరి ఆదాయం పెరిగితే, లక్షల కుటుంబాలు బీపీఎల్ కింద ఎందుకు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం అక్కరలేదా? దాన్ని వ్యతిరేకిస్తున్నారా? అని ప్రశ్నించారు.

మీది గడీల పాలన... మాది గల్లీ బిడ్డల పాలన : మంత్రి సీతక్క

' మీది గడీల పాలన. మాది గల్లీ బిడ్డల పాలన. మా ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి బీఆర్ఎస్ నేతలు భయపడి మాపై దుష్ప్రచారం చేస్తున్నారు' అని మంత్రి సీతక్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఫ్యూడల్ పార్టీ అనీ, అధికారం లేకుండా బీఆర్ఎస్ నేతలు బతకలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లుగా రాష్ట్రాన్ని దోపిడీ దొంగల్లా దోచుకున్నారని ఆరోపించారు.



బీఆర్ఎస్ పార్టీ 420 అనే రాష్ట్ర ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. ప్రజాస్వామికంగా తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 'కూల్చేస్తాం, పేలుస్తాం' అనడంఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ఆలోచన రాగానే ఆటో డ్రైవర్లతో మొదటగా మాట్లాడిన తర్వాతనే మ్యానిఫెస్టోలో పెట్టినట్టు చెప్పారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బడ్జెట్ బారెడు... ఖర్చు చారెడు అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ శ్వేదపత్రం ఎక్కడిదనీ, ఎవరు కష్టపడి సంపాధించారని నిలదీశారు. బంగారు తెలంగాణ అంటూ భ్రమల తెలంగాణ అని తేలిపోయిందని విమర్శించారు. బంగారు తెలంగాణ పేరు చెప్పి అప్పుల తెలంగాణగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు అప్పు చేస్తే తెలంగాణ ఎందుకు సిగ్గు పడాలని మంత్రి సీతక్క నిలదీశారు.

ఆస్తుల విభజనకు సహకరించండి..

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని, చట్టంలో ఎక్కడా పేర్కొనకుండా ఉన్న సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకోవడంపై దృష్టి సారించాలని కేంద్ర హోం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో బలోపేతానికి రూ.88 కోట్లు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బలోపేతానికి రూ.90 కోట్లు అదనంగా కేటాయించాలని కోరారు. రాష్ట్ర విభజన తరువాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్, హైకోర్టు భవనం, లోకాయుక్త, ఎస్‌హెచ్ఆర్సీ వంటి భవనాలను వినియోగించుకున్నందున ఆ రాష్ట్రం నుంచి వడ్డీతో కలిపి మొత్తం రూ.408 కోట్లు ఇప్పించాలని కేంద్ర హోం శాఖ మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశ సవరించిన ప్రతిపాదనలు ఆమోదించండి

హైదరాబాద్ మెట్రో రెండో దశ సవరించిన ప్రతిపాదనలు ఆమోదించాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ మెట్రో రెండో దశను (బీహెచ్ఈఎల్-లక్డీకాపూల్, నాగోల్-ఎల్బీ నగర్, 26 కిలో మీటర్ల మేర రూ.9,100 కోట్ల అంచనా వ్యయం, విమానాశ్రయం మెట్రో కారిడార్- రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు 32 కిలో మీటర్ల మేర, రూ.6,250 కోట్ల అంచనా వ్యయం) సవరించాల్సి ఉందని తెలిపారు. సవరించిన ప్రతిపాదనల ప్రకారం ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టే విషయాన్ని పరిగణించాలని కోరారు. హైదరాబాద్‌లోని మూసీ రివర్ ఫ్రంట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, అమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్స్ వాటర్ స్పోర్ట్స్, బిజినెస్ ఏరియా, దుకాణ సముదాయాలతో బహుళ విధాలా ఉపయోగపడేలా చేయాలనుకుంటున్నట్టు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు.

ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరమని, అవసరమైన మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి పురీని కోరారు. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వాటిని ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. తెలంగాణకు ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఇవ్వాల్సిన బ్యాలెన్సు నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆదర్శాలు, లక్ష్యాలు, నియమాలు మరచినపుడే అపజయం పొందుతారు - జవహర్‌లాల్ నెహ్రూ

సంపాదకీయం

ఇరాన్ పేలుళ్లు దేనికి సంకేతం!

పశ్చిమాసియాలో గత రెండు మూడు రోజుల్లో జరిగిన పరిణామాల పర్యవసానాల గురించి ఆందోళన కలుగుతోంది. గాజాలో ఇజ్రాయిల్ ప్రారంభించిన జాతి హననం మూడవ నెలలో ప్రవేశిస్తున్నది.హమాస్ సాయుధుల ఏరివేత అంటూ ప్రారంభించిన దాడుల్లో ఇరవై రెండు వేలకు పైగా సామాన్య పాలస్తీనియన్లు మరణించటం తప్ప జరిగిందేమీ లేదు. కొన్ని నెలల పాటు దాడులు కొనసాగిస్తామని చెప్పటం గాజాల్లో విఫలమైనట్లు అంగీకరించటమే. అందు వల్లనే ఉగ్రవాద చర్యల ద్వారా హత్యలకు తెరలేపి రెచ్చగొట్టేందుకు పూనుకున్నట్లు స్పష్టమైంది. బుధవారం నాడు ఇరాన్‌లో పేలుళ్లతో 95 మందిని చంపటం, 211మందిని గాయపర్చటం, అంతకు ముందు లెబనాన్ రాజధాని బీరూట్ శివార్లలో హమస్ సీనియర్ నేత సాలే అల్ అరౌరీని హతమార్చటం వాటిలో భాగమే. గాజా నుంచి మిలిటరీని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించి ప్రపంచ దృష్టిని మళ్లించి అక్కడ దాడుల తీవ్రతను పెంచటం, ఉగ్రవాదచర్యలకు పాల్పడటం అమెరికా, ఇజ్రాయిల్ వాటి మిత్రదేశాల పథకం తప్ప మరొకటి కాదు. దీనికి ప్రతీకార చర్యలు జరిగితే ఆ పేరుతో మంటను మరింత రాజేయటం, మధ్య ప్రాచ్యం, పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధాన్ని ప్రారంభించేందుకే ఇదంతా అన్నది స్పష్టం.వివిధ విశ్లేషణల పూర్వరంగంలో ఇవి ఎటు దారితీసేదీ అప్పుడే ఇప్పుడే చెప్పలేము.

> **హమాస్‌ను అణచివేయలేకపోవటం, వారి వద్ద బందీలుగా ఉన్న తమవారిని విడిపించుకోలేక పోయామన్న అసహనం, జనంలో పెరుగుతున్న అసంతృప్తి, దిగజారుతున్న ఆర్థిక స్థితి యూదు దురహంకారులకు మింగుడు పడటం లేదు. అమెరికా ఆశించినట్లు ప్రాంతీయ యుద్ధాన్ని తీసుకురావటంలో కూడా విఫలమైనట్లు పరిగణిస్తున్నారు. ఇవన్నీ జో బైడెన్ ఎన్నికల మీద ప్రతికూల ప్రభావం చూపవచ్చని అంచనా. అమెరికా రూపొందించిన పథకంలో భాగంగా మూడు నెలల కాలంలో ఒకటి, రెండవ దశలను అమలు జరిపిన ఇజ్రాయిల్ ఇప్పుడు మూడవ దశకు తీసుకుపోయేందుకు పూనుకుంది.**

2020 జనవరి మూడున బాగ్దాద్ పర్యటనలో ఉన్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ జనరల్ ఖాసిం సులేమానిని డ్రోన్ దాడితో అమెరికన్లు హత్యచేశారు. నాలుగవ వర్ధంతి సందర్భంగా బుధవారంనాడు కెర్మాన్ పట్టణంలోని సులేమాని సమాధి సమీపంలో రెండు బాంబు పేలుళ్లు జరిపి అనేక మందిని బలిగొన్నారు. ఎర్ర సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలకు పోటీగా ఇరాన్ నౌక లంగరు వేయటంతో ప్రతీకారంగానే ఈ దాడి జరిగిందన్నది స్పష్టం. శివుని ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదు అన్నట్టుగా బాధ్యత తమదే అని ఇంతవరకు ఏ సంస్థా ప్రకటించనప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ హంతక దళాలపనే అన్నది వేరే చెప్పనవసరం లేదు. తగిన ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రకటించింది. మంగళవారం నాడు లెబనాన్ రాజధాని బీరూట్ శివారు పట్టణమైన ధివేలో హమస్ అగ్రనేతలలో ఒకడైన




అరౌరీ కార్యాలయాన్ని పేల్చివేసి హత్య చేశారు. మరుసటి రోజు ఇజ్రాయిల్ మొసాద్(అమెరికా సిఐఏ వంటిది) అధిపతి డేవిడ్ బారెనె హమాస్ నేతలు ఎక్కడ ఉన్నా వారిని మట్టుపెడతామని బుధవారం నాడు ప్రకటించటానికి అర్ధం తామే అరౌరీని లేపేసినట్లు చెప్పటమే. అదే రోజు లెబనాన్లోని హిజబుల్లా కేంద్రాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో తొమ్మిది మరణించారు.

హమాస్‌ను అణచివేయలేకపోవటం, వారి వద్ద బందీలుగా ఉన్న తమవారిని విడిపించుకోలేకపోయామన్న అసహనం, జనంలో పెరుగుతున్న అసంతృప్తి, దిగజారుతున్న ఆర్థిక స్థితి యూదు దురహంకారులకు మింగుడు పడటం లేదు. అమెరికా ఆశించినట్లు ప్రాంతీయ యుద్ధాన్ని తీసుకురావటంలో కూడా విఫలమైనట్లు పరిగణిస్తున్నారు. ఇవన్నీ జో బైడెన్ ఎన్నికల మీద ప్రతికూల ప్రభావం చూపవచ్చని అంచనా. అమెరికా రూపొందించిన పథకంలో భాగంగా మూడు నెలల కాలంలో ఒకటి, రెండవ దశలను అమలు జరిపిన ఇజ్రాయిల్ ఇప్పుడు మూడవ దశకు తీసుకుపోయేందుకు పూనుకుంది. దానిలో భాగంగానే తమ మిలిటరీని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించటం అంటే అతిపెద్ద దాడికి పూనుకోనున్నట్లు లేదా లెబనాన్ మీద దాడులకు దిగుతామని సంకేతం పంపటంగాను, దాన్లో భాగంగానే అరౌరీ హత్య జరిగిందని కొందరి విశ్లేషణ. అయితే గాజా ఉత్తర ప్రాంతాన్ని ధ్వంసం చేసినప్పటికీ అక్కడ తమ మిలిటరీకి ముప్పు తొలగలేదని ఇజ్రాయిల్ భావిస్తున్నది. ప్రతి ఇంటిని, ప్రతి సొరంగాన్ని తనిఖీ చేయాలంటే సంవత్సరాలు పడుతుందని అందు వలన పరిమిత స్థాయిలో దీర్ఘకాలం పాటు దాడులను కొనసాగించేందుకు చూస్తున్నదని మరికొందరి భావన. దానిలో భాగంగా లెబనాన్ మీద దాడులను ప్రారంభించటం కూడా ఒకటని అంటున్నారు. లెబనాన్ హిజబుల్లా గతం కంటే మెరుగైన సమాచార వ్యవస్థ,ఆధునిక ఆయుధాలను, నైపుణ్యాలను సంపాదించుకొని ఇజ్రాయిల్ మీద దాడులకు సిద్ధం అవుతున్నదన్న వార్తలు కూడా వస్తున్నాయి.ఆ సంస్థ మీద ఒత్తిడి పెంచి వెనక్కు తగ్గేట్లు చేయాలన్న ఎత్తుగడలో భాగంగా కూడా హమాస్ నేత అరౌరీని హత్య జరిగిందని కూడ ఒక కథనం. భిన్న విశ్లేషణలు ఎలా ఉన్నప్పటికీ గాజా నుంచి పూర్తిగా సేనల ఉపసంహరణ, మారణకాండను నిలిపివేసే అవకాశం లేదు. అమెరికా తన ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుంది, అది రాజకీయ నేతల లబ్ధి, కార్పొరేట్లకు కాసులు కురిపించటం ఏదైనా కావచ్చు.

వీరులకు మరణం లేదు..
యోధుల చరిత ముగియదు...
కాలం గీతలు గీయొచ్చుగాక,
చైతన్యం శ్వాసై ఊపిరి పోస్తూనే వుంటుంది.
వారి జ్ఞాపకాలు... ఆశయాల దారుల్లో దివిటీలై
వెలుగుతూ దారి చూపుతూనే వుంటాయి!

ఏ జెండా పేరు వింటే విప్లవ కెరటాలు హృదయంలో ఎగసిపడతాయో, ఏ జెండా స్మరణకు రాగానే ఆధిపత్యంపై ఎక్కుపెట్టిన తూటా శబ్దం ప్రతిధ్వనిస్తుందో ఆ ఎర్రజెండాను భుజాన మోసిన పోరాటం యోధులు వారు. ఎవరి చరిత భవితను నిత్యనవోన్మేషం చేస్తుందో ఆ బతుకు అమరం! అంతకంటే ఏంకావాలి మనిషికి! అంతకంటే ఏం కోరుకుంటున్నారు ఎవరైనా? ఎంతకాలం బతికారు అన్నదాని కంటే ఎలా బతికారు.. సమాజానికి ఎలా ఉపయోగ పడ్డారు అన్నది చాలా ముఖ్యం. అదే పరిపూర్ణతనిస్తుంది. అలాంటి యువజనోద్యమంలో అమరులైన త్యాగధనుల జీవితాలను అక్షరాలుగా గుదిగుచ్చి భావితరాలకు అందిస్తున్నారు విజయ్, విప్లవ్‌లు.



వీరులకు మరణం లేదు

వీరులకు మరణం లేదు అన్న ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ పుస్తకానికి 'నెవర్ ఎండ్' అని పేరు పెట్టారు. అవును నిత్యం చైతన్యపరిచే జీవితాలకు, నిత్యం కర్తవ్య బోధ చేసే త్యాగాలకు ఆరంభమే కానీ, అంతం ఉండదు. "ధీరులకు మొగసాలరా! తెలంగాణ.. వీరులకు కాణాచిరా!" అని రావెళ్ల చెప్పిన ప్రతి అక్షరపు ఆనవాళ్ళు ఈ పుస్తకంలో కనబడుతున్నాయి. పద్నాలుగు మంది అమరుల జీవితాల్ని ఈ పుస్తకం అద్దంలో పట్టిచూపింది. వారి త్యాగమయ జీవితాలను చదువుతుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. కండ్లు చెమ్మగిల్లి.. గుండె బరువెక్కుతుంది. విప్లవించడం విముక్తి మార్గమని నమ్మి, సమస్త పీడనల శాశ్వత సమాధికి అదే పునాదియని, సమసమాజ నిర్మాణమే శ్రామిక జనులకు ఆవశ్యకమని విశ్వసించిన అరుణగీతికలు వారు. చిరుప్రాయంలోనే చిరుతలా దుముకుతూ భూస్వామిక పీడనపై పిడికిలెత్తి విరుచుకు పడిన విప్లవ జ్వాలా కెరటాల చరిత్ర ఇది. వెట్టి బతుకుల గోసను మనసు పెట్టి వినడమే కాదు... వారి హక్కులకై పోరాడారు. ఎక్కడపుట్టారు, ఎక్కడ పెరిగారు అన్న జీవితాలు కావు వారివి. ఈ దుష్టవర్గ కల్మషాలు ఎన్ని వెంటాడినా, అణగారిన దిగజారిన దీనుల కొరకు పోరాటం చేస్తూనే నేలకు ఒరిగిన వీరులువారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ధీరులు. అందుకే ఈ వీరులకు మరణం లేదు. కాబట్టే ఇది నెవెర్‌ఎండ్.

తెలంగాణ నేల మీద ఎత్తిన తలల పౌరుషం. వడిసెలు విసిరిన చేతుల చైతన్యం. ఇంకా ఎన్నో ఎన్నో... ఘటనలు... వ్యక్తులను స్ఫూర్తితో ఎర్ర బాటలో నడిచిన యోధుల చరిత్ర ఇది. 'వీరుల సన్నిధి... నేల శూరుల పెన్నిధి' అని కవి అన్నట్టు తెలంగాణ నేతలంతా ఇరగ పూసిన మోదుగుపూల వనమే. ప్రతి పల్లెకు, ప్రతి గడపకు ఒక్కొక్క చరిత ఉంటుంది. తెలంగాణ గడ్డపైన జమీందార్ల, జాగీరుదార్ల, దేశ్ ముఖ్‌ల, నవాబుల దోపిడి, దుర్మార్గాలపై తిరగ బడ్డ సాయుధ రైతాంగ పోరాటంలో ఎగసిన నిప్పు కణికల ఉక్కు క్రమశిక్షణలలో ఎదిగిన యువకులు పార్టీలోనూ తరతమ స్థాయిలో కీలకమైన బాధ్యతల నిర్వహిస్తూ తమని తాము నిరూపించుకున్నారు. ఆనాటి నాయకత్వం ఎంత ముందుచూపుతో యువకులకు బాధ్యతలు అప్పగించారు.

కమ్యూనిస్టు అంటే ఎలా వుండాలి. పార్టీ అప్పగించిన బాధ్యతలను ఆత్మస్థైర్యంతో ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే ప్రశ్నలకు నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తారు ఈ వీరయోధులు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా సామాన్యులతో సాగించిన జీవనం ఆగిపోలేదు. పదవులకు, ప్రాతినిధ్యానికే గౌరవాన్ని తెచ్చి నిజాయితీ, నిబద్ధతే జీవితపు ఔన్నత్యానికి గుర్తు అని చాటి చెప్పిన ఆశయ మూర్తులు వారు. బాల్యం నుంచి చివరి వరకు పిడికిలెత్తి చెప్పిన లాల్ సలామ్ కత్తులు కుత్తుకలు కోస్తున్న తొణకలేదు. తొలగలేదు. వారి స్వప్నాలను నిజం చేసుకోవటానికి ముందుకు మునుముందుకు కదలటమే వారికి నిజమైన నివాళి. చరిత్రకు వక్రీకరణలు పుట్టుకొస్తున్న ఈ తరుణంలో అరుణారుణ జీవితాల వాస్తవాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ముప్పై నలభై ఏండ్ల క్రితం జరిగిన వాస్తవ చరిత్రను 'నెవెర్ ఎండ్'గా తీసుకు వస్తున్న భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. విప్లవ్ కుమార్, ఎ.విజయ్ కుమార్‌లకు అభినందనలు.

- అనంతోజు మోహన్ కృష్ణ
9490099132

మూఢనమ్మకాల్ని పాటించే వారిని బహిష్కరించండి!

దేవుడు ఉంటే పాలస్తీనా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న రక్తపాతాన్ని, నరమేధాన్ని ఆపలేదు ఎందుకూ? తమ కుమారులు కొట్టుకుని చావడం దేవుడికి ఇష్టమా? యుద్ధం జరగడంలో గానీ శాంతి స్థాపనలో గానీ దేవుడి ప్రమేయం ఉండదని తెలుసుకోవాలి. దేవుడు లేడన్న సత్యాన్ని ప్రజలు తెలుసుకోలేనంత కాలం, తమ సమస్యలు తామే పరిష్కరించుకోవాలని తెలుసుకోలేనంత కాలం, 'మనుషుల్లో స్థాయీ భేదాలు లేవు, అందరిదీ ఒకే జాతి'- అని గ్రహించనంత కాలం- ప్రపంచంలో ఈ నరమేధం జరుగుతూనే ఉంటుంది.



డాక్టర్ దేవరాజు మహారాజు

అందువల్ల మూఢనమ్మకాలను పాటించే వారిని, ప్రచారం చేసే వారిని ఆయా మతాల సంబంధీకులు నిర్దాక్షిణ్యంగా తమ తమ మతాల నుండి బహిష్కరించాలి. అప్పుడు గానీ మతాల మీద ప్రజలకు నమ్మకం కలగదు.అప్పుడే అవి నిజమైన మతాలు అవుతాయి. లేదా చిల్లర మతాలుగా మిగిలిపోతాయి. ఈ పని చేయాల్సింది మన భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని నిలుపుకోవడానికే! మరి మతాలే అంధవిశ్వాసాల్ని వ్యాప్తి చేస్తుంటే ఏం చేయాలి? తప్పదు-మతాల్నే త్యజించాలి. ఇంతకీ మతాలెందుకు ఏర్పడ్డాయి? అవి ఎవరి కోసం పని చేస్తున్నాయో వాటి అంతరార్థం ఏమిటో చూడండి. పురుషుడు పురుషుడి కోసం ఏర్పాటు చేసుకున్నదే మతం. వేర్వేరు మతాల్లో స్త్రీ పురుషులకు ఉన్న విలువ ఏ పాటిదో చూడండి. క్రైస్తవం ప్రకారం పురుషుడికి ఉన్న విలువలో స్త్రీ విలువ అరవై శాతమే-అని లివిటికస్27-3-7 చెపుతోంది. ఇస్లాం ప్రకారం(4-24) అంతకు ముందే వివాహమైన స్త్రీలను పురుషులు పెళ్ళి చేసుకోరాదు. బానిసలైతేనో లేక యుద్ధంలో గెలుచుకున్న వారైతేనో చేసుకోవచ్చు. హిందూమతం ప్రకారం (తిన్న-9/93) పురుషులు 24-30 ఏళ్ళ వయసులో 8-12 ఏళ్లున్న బాలికల్ని పెండ్లి చేసుకోవాలని మనుస్మృతి చెపుతోంది. జుడాయిజం (తల్‌మడ్) స్త్రీ- అనుభవిస్తూ ఆనందించవల్సిన ఒక తిత్తి (వస్తువు). జైనమతంలోని దిగంబర శాఖ ప్రకారం స్త్రీలు తమ తదుపరి జన్మలో పురుషుడిగా పుడితే గాని, నిర్వాణ స్థాయికి చేరుకోరు! మార్పులు చెందుతూ వచ్చిన ఒక బుద్ధశాఖ ప్రకారం- పురుష భిక్షులకన్నా, స్త్రీ సన్యాసులకు నిబంధనలు ఎక్కువ!

> **"రాజకీయాల్లోకి మతాన్ని జొప్పించింది గాంధీజీయే. దానివల్లే ఈ దేశ రాజకీయాలు భ్రష్టుపట్టాయి. గాంధీజీ ఎప్పుడూ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడేవారు కానీ, వాస్తవంలో ఏమయ్యిందీ? గ్రామాలు అగ్రవర్ణాల, భూస్వాముల ఆధిపత్యంలోకి వెళ్ళిపోయాయి. పైగా, కుటీర పరిశ్రమలంటూ పారిశ్రామీకరణను అడ్డుకున్నారు. గాంధీజీ వలె దేశ ప్రజలందరూ చరఖా తిప్పి దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని అనుకోవడం ఒక పనికిరాని ఆలోచన!! ప్రెస్ కౌన్సిల్ చైర్మన్ అయిన జస్టిస్ మార్కండేయ ఖట్జూ ఆలోచనల్లో నిజం లేకపోలేదు. ఈ రోజు బహిరంగంగా, అధ్వాన్నంగా మతాన్ని ఆధారం చేసుకుని, ఒక పార్టీ అధికారంలో కొనసాగుతుందంటే-అందుకు కారణం గాంధీజీయే చివరకు ఆయన ప్రాణం బలి తీసుకున్నది కూడా ఒక మత విద్వేషకుడేనన్నది గుర్తుంచుకోవాలి!**

జీవితంలో విఫలమైన, పురుషులు-తర్వాతి జన్మలో స్త్రీలుగా పుడతారు.

తమకు పనికొచ్చేది ఏది ఉన్నా వెంటనే దాన్ని తమ మతంలో విలీనం చేసుకోవడం బ్రాహ్మణిజానికి అలవాటు. ఇది శతాబ్దాలుగా జరుగుతూ ఉన్న విషయమే. బుద్ధుడి విగ్రహాలు మార్చి, హిందూ దేవతా విగ్రహాలుగా మార్చుకోవడం లోగడ చూశాం. ఇప్పుడు మరిన్ని కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంబేద్కర్ రెండో భార్య సవిత బ్రాహ్మణ మహిళ కావడం వల్ల, అంబేద్కర్ బ్రాహ్మణులకు ఇంటి అల్లుడు అని, ఆయనను మేము తగురీతిలో గౌరవించుకుంటూనే ఉంటామని తిరుపతి బ్రాహ్మణ సంఘం నాయకులు రాఘవన్ అజయ్ కుమార్-ప్రమీలమ్మల ఆధ్వర్యంలో తిరుపతి పట్టణంలో తొలిసారి అంబేద్కర్ 127వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. స్వార్థపరులైన కొందరు రాజకీయ నాయకులు అంబేద్కర్‌కు బ్రాహ్మణ సంఘాలకు మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని-అన్నారు. అంబేద్కర్ పై చదువుల కోసం ఆనాడు ఓ బ్రాహ్మణుడు తన ఇంటిని అమ్మి ఆయన్ను విదేశాలకు పంపారనీ.. ఆ వ్యక్తిని అంబేద్కర్ గురువుగా భావించే వారనీ అన్నారు. నిజమే కావచ్చు- కానీ, వైదిక/హిందూ-మతవాదులు, మనువాదులు చేసిన దాష్టీకం గురించి అంబేద్కర్ ఎన్నో రచనలు చేశారు. ఎన్నో ప్రసంగాలు చేశారు. చివరకు ఆయన హిందూ మతాన్ని వదిలి, బౌద్ధం స్వీకరించారు. బుద్ధుణ్ణి హిందూ మతంలో కలుపుకున్నట్లు, దశావలి-తారాల్లో ఒకడిగా చేసుకున్నట్లు-ముస్లిం అయిన సాయిబాబాను హిందూ దేవుడిగా ఆరాధిస్తున్నట్టు - రేపు అంబేద్కర్‌ను కూడా దేవుణ్ణి చేసే ప్రమాదం ఉంది. మనిషిని మనిషిగా ఉండనివ్వండి రా బాబూ-మీ స్వార్థ ప్రయోజనాల కోసం, మీ పొట్టకూటి కోసం ఎందుకు మనుషుల్ని దేవుళ్లుగా చేస్తారూ?

ఇక్కడ బ్రాహ్మణులను గురించి డా.బి.ఆర్. అంబేద్కర్ ఏమన్నారో చూద్దాం- "బ్రాహ్మణుడికి మ తం వల్ల ఉపాధి లభిస్తుంది. కాబట్టి అతను మతం గురించే గొప్పగా మాట్లాడుతాడు. దళితులకు రాజ్యాంగం వల్ల ఉపాధి లభిస్తుంది కాబట్టి వాళ్లు రాజ్యాంగం గొప్పతనం గురించే మాట్లాడాలి. మతం గొప్పతనం గురించి కాదు-రాజ్యాంగాన్ని నమ్ముకుంటే నిన్ను చెప్రాసి నుంచి రాష్ట్రపతిని చేస్తుంది. ఒక వేళ దళితులు మతాన్ని నమ్ముకుంటే అది మళ్లీ వాళ్లను అంటరాని వాళ్లుగా-శూద్రులుగా, నిరక్షరాస్యులుగా, బానిసలుగా చేస్తుంది". మనువాదుల వల్ల, వారి కొమ్ముకాస్తున్న బహుజనుల వల్ల సమకాలీనంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. మనిషి కేంద్రంగా, రాజ్యాంగం కేంద్రంగా నిర్ణయాలు ఆచరణలూ ఉండి ఉంటే, దేశంలో పరిస్థితి మరో రకంగా ఉండి ఉండేది. స్వాతంత్ర్య సమరంలో ముందు నిలిచిన గాంధీజీయే, మతం విషయంలో మనువాదులను అనుసరించాడు. జస్టిస్ మార్కండేయ ఖట్జూ గాంధీజీ గురించి చెప్పిన మాటల్లో యదార్థమెంత ఉందో విశ్లేషించుకోవాలి. "రాజకీయాల్లోకి మతాన్ని జొప్పించింది గాంధీజీయే. దాని వల్లే ఈ దేశ రాజకీయాలు భ్రష్టుపట్టాయి. గాంధీజీ ఎప్పుడూ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడేవారు కానీ, వాస్తవంలో ఏమయ్యిందీ? గ్రామాలు అగ్రవర్ణాల, భూస్వాముల ఆధిపత్యంలోకి వెళ్ళిపోయాయి. పైగా, కుటీర పరిశ్రమలంటూ పారిశ్రామీకరణను అడ్డుకున్నారు. గాంధీజీ వలె దేశ ప్రజలందరూ చరఖా తిప్పి దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని అనుకోవడం ఒక పనికిరాని ఆలోచన!! ప్రెస్ కౌన్సిల్ చైర్మన్ అయిన జస్టిస్ మార్కండేయ ఖట్జూ ఆలోచనల్లో నిజం లేకపోలేదు. ఈ రోజు బహిరంగంగా, అధ్వాన్నంగా మతాన్ని ఆధారం చేసుకుని, ఒక పార్టీ అధికారంలో కొనసాగుతుందంటే-అందుకు కారణం గాంధీజీయే చివరకు ఆయన ప్రాణం బలి తీసుకున్నది కూడా ఒక మత విద్వేషకుడేనన్నది గుర్తుంచుకోవాలి! 'ఈశ్వర్ అల్లా తేరోనామ్'-అంటూ మత సామరస్యానికి పాటు పడ్డారే గానీ, మతాన్ని నిరసించలేదు. వైజ్ఞానిక అవగాహన గూర్చి మాట్లాడలేదు. ఆ పని, తర్వాత కాలంలో పండిట్ నెహ్రూ చేసుకుంటూ వచ్చారు.

మతం-ఆధ్యాత్మికత-సైన్సుల పరిధులేమిటో తెలుసుకోవడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను-ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగ్నంగా కూర్చుని భక్తులకు మతం-ఆధ్యాత్మికత-దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు. అయితే అతను కళ్ళజోడు పెట్టుకుని ఉన్నాడు. మరి అది ఎందుకూ? తన ఆత్మశక్తితో ఎదురుగా కూర్చుని ఉన్న భక్తజనాన్ని చూడొచ్చు కదా? ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే- మతపిచ్చి అతని గుడ్డలిప్పదీసి నగ్నంగా కూర్చోబెట్టింది. మతం అతణ్ణి అనాగరికుణ్ణి చేసింది. ఇక కళ్ళజోడు అంటే సైన్సు - అతనికి చూపునిచ్చింది. మత పిచ్చితో గుడ్డి వాడైన వాడు కూడా సైన్సుపై ఆధారపడక తప్పలేదు. ఎదురుగా ఉన్న మైకు, కళ్ళద్దా



లు తీసేసి జనానికి ఏమైనా బోధించగలడా? ఆలోచించుకోవాలి! మతం గొప్పదా? విజ్ఞాన శాస్త్రం గొప్పదా అనేది అర్థం చేసుకునే వాడికి, విషయం చెప్పకుండానే అర్థమవుతుంది!

మతం ఆధారంగా అధికారంలో కొనసాగుతున్న నేటి కేంద్ర ప్రభుత్వ హయాంలో దేశంలో జరుగుతున్న దురాగతాలు ఎన్నని చెప్పగలం? ఎటు చూస్తే అటులెక్కలేనన్ని ఉన్నాయి. రైల్వే-రక్షణ దళం (RPF)కి చెందిన ఒక కానిస్టేబుల్ కదులుతున్న రైల్లో ముగ్గురు ముస్లింలను కాల్చి చంపాడు. మరోచోట ఒక ముస్లిం విద్యార్థిని వరుసగా క్లాసులోని తోటి విద్యార్థులంతా చెంపపై కొట్టాలంటూ ముజఫర్‌నగర్‌లో ఒక స్కూలు టీచర్ తన విద్యార్థులను ఆదేశించింది. దేశ వ్యాప్తంగా కాషాయ మూకలు ముస్లిం వ్యతిరేక ప్రసంగాలు చేయడం, ముస్లింలపై దాడులకు దిగడం జరుగుతున్న నేపథ్యంలో బిదూరీ విద్వేష ప్రసంగాలను కూడా చూడాల్సి ఉంది. ముస్లింలను సమూలంగా నిర్మూలించాలంటూ 'ధర్మ సంసద్'లు పిలుపునివ్వడం, గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నారని లేదా గొడ్డుమాంసాన్ని తీసుకెళుతున్నారనే నెపంతో ముస్లింలను వేధించి కొట్టి చంపడమనేది హర్యానా, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిత్యం జరు గుతున్న

> **మతం-ఆధ్యాత్మికత-సైన్సుల పరిధులేమిటో తెలుసుకోవడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను-ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగ్నంగా కూర్చుని భక్తులకు మతం-ఆధ్యాత్మికత-దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు. అయితే అతను కళ్ళజోడు పెట్టుకుని ఉన్నాడు. మరి అది ఎందుకూ? తన ఆత్మశక్తితో ఎదురుగా కూర్చుని ఉన్న భక్తజనాన్ని చూడొచ్చు కదా? ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే- మతపిచ్చి అతని గుడ్డలిప్ప దీసి నగ్నంగా కూర్చోబెట్టింది. మతం అతణ్ణి అనాగరి కుణ్ణి చేసింది. ఇక కళ్ళజోడు అంటే సైన్సు - అతనికి చూపు నిచ్చింది. మత పిచ్చితో గుడ్డి వాడైన వాడు కూడా సైన్సుపై ఆధారపడక తప్పలేదు. ఎదురుగా ఉన్న మైకు, కళ్ళద్దాలు తీసేసి జనానికి ఏమైనా బోధించగలడా? ఆలోచించుకోవాలి! మతం గొప్పదా? విజ్ఞాన శాస్త్రం గొప్పదా అనేది అర్థం చేసుకునే వాడికి, విషయం చెప్పకుండానే అర్థమవుతుంది!**

విషయం-దేశ ప్రజలు గమనిస్తున్నారు. ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలు కాపాడమంటే ఇదేనా? అని ప్రశ్ని స్తున్నారు. ఉగ్రవాదాన్ని యూరోప్ దేశాల్లో 'టెర్రరిజం' అని అంటారు. ముస్లిం దేశాల్లో 'జీహాద్' అని అంటారు. దాన్నే సమకాలీన భారత దేశంలో 'సనాతనధర్మం' అంటారని ఈ దేశ ప్రజలు నిర్వచించుకుంటున్నారు.

అందుకే గాంధీజీ భావజాలాన్ని అంబేద్కర్ ఆనాడే వ్యతిరేకించారు. "గాంధీజీ దళిత హరిజనోద్ధరణ కేవలం శిథిలమైపోతున్న హిందూమతానికి జీవం పోయడానికి, దానినో కవచంగా స్వీకరించారే గాని, సర్వ మానవ సమానత్వం కోసం కాదు. గాంధీజీ సిద్ధాంతాలు సామాన్య ప్రజలకు శాపాల్లాంటివి. అవి ఆర్థిక సమానత్వాన్ని నిర్దేశించని సిద్ధాంతాలు. ముఖ్యంగా అవి, నిమ్న జాతులకు మరింత హానికరం"-అని అన్నారు అంబేద్కర్. గాంధీజీ స్వాతంత్ర్యోద్యమంలో ముందు నిలబడ్డారే గానీ, మత విశ్వాసాల విషయంలో అంబేద్కర్‌లా దేశానికి దిశా నిర్దేశం చేయలేక పోయారు.

ప్రపంచంలో మతాల ప్రాబల్యం తగ్గుముఖంలో ఉంటే, మన దేశంలో మాత్రం అధికారంలో ఉన్న ప్రభుత్వం-'మతమే దేశ భక్తి' అని చెపుతోంది. క్రిస్టియానిటీని ప్రపంచంపై బలవంతంగా రుద్దిన ఇంగ్లాండ్‌లో- ఇప్పుడు అదే క్రిస్టియానిటీ-తగ్గు ముఖం పడుతోంది! ఇంగ్లాండ్‌లో క్రిస్టియన్ల సంఖ్య అరవైశాతం నుండి నలభై ఆరు శాతానికి పడిపోయింది. అలాగే ఏ మతాన్నీ పాటించని వారి సంఖ్య 26 నుండి 38 శాతానికి పెరిగింది. మరో దశాబ్దం నాటికి ఆ మతం మైనార్టీ స్థాయికి వచ్చినా ఆశ్చర్యపోనక్కర లేదు. అయితే మత ప్రాతిపదికన సామాజిక శత్రుత్వాలు పెరిగిపోయిన దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో ఉంది. భారత దేశం 9.4, నైజీరి యా 8.5, ఆఫ్ఘనిస్తాన్ 8, ఇజ్రాయిల్ 8, మాలి 7.9, పాకిస్థాన్ 7.5, ఈజిప్టు, లిబియా, సిరియా7.4. ఇందులో తక్కువ స్కోరు ఉంటే అక్కడ సుహృద్భావ వాతావరణం బావుందని అర్థం! అందువల్ల మత ప్రచారాలు చేసే వారిని, మూఢ విశ్వాసాలు ప్రచారం చేసే వారిని తక్షణం బహిష్కరించాలి. ఇది దేశ ప్రజలందరూ చేపట్టాల్సిన కార్యక్రమం!

- సుప్రసిద్ధ సాహితీ వేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్
(మెల్బోర్న్ నుంచి)

2024 : ముందున్నది మహా సమరం

ఇజ్రాయిలీ వార్ మెషిన్ గాజాలో పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న కారు చీకట్లతో 2023 సంవత్సరం ముగుస్తోంది. దాదాపు మూడు నెలలుగా గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న క్రూరమైన దురాక్రమణపూరిత దాడులకు ఇంతవరకు (డిసెంబర్ 23 వరకు) 21,672 మంది మరణించారు, వీరిలో 8,000కి పైగా పిల్లలే ఉన్నారు.మరో 56,165 మంది గాయపడ్డారు బాంబు దాడుల్లో కుప్పకూలిన భవన శిథిలాల కింద సమాధి అయినవారు ఎంత మంది ఉంటారో చెప్పలేని స్థితి.

పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధానికి అమెరికా పూర్తిగా మద్దతు ఇస్తున్నది, అక్టోబర్ 7న ఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి ఇజ్రాయిల్‌కు పెద్దఎత్తున ప్రాణాంతకమైన ఆయుధాలు, సామగ్రిని పంపింది. ఇప్పటికీ పంపిస్తున్నది. తక్షణమే కాల్పుల విరమణను కోరే ఏ తీర్మానాన్నీ ఐరాస భద్రతా మండలిలో అమెరికా అనుమతించడం లేదు. తన వీటో పవర్‌ను ఉపయోగించి వాటిని అడ్డుకుంటున్నది. ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రభుత్వం గట్టి మద్దతుగా నిలవడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. కానీ, భారత్ తీసుకున్న వైఖరే విడ్డూరంగా ఉన్నది. ఇజ్రాయిల్ చర్యలకు పూర్తి మద్దతు ప్రకటించడం ద్వారా మోడీ ప్రభుత్వం ఆ దేశానికి అనుకూలంగా పూర్తిగా మొగ్గింది. ఆ మొగ్గు ఎంతవరకు వెళ్లిందంటే అక్టోబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో కాల్పుల విరమణకు పిలుపునిచ్చిన తీర్మానానికి భారత్ మద్దతు నిరాకరించేంతదాకా వెళ్లింది. కాల్పుల విరమణకు పిలుపునిచ్చే తీర్మానం డిసెంబర్‌లో రెండవ సారి జనరల్ అసెంబ్లీ ముందుకు వచ్చినప్పుడు మాత్రం భారతదేశం అయిష్టంగానే దానికి అనుకూలంగా ఓటు వేసింది. అలా చేయకపోతే ఆసియాలో భారత్ ఒంటరిపాటు అయి ఉండేది. ఎందుకంటే ఆసియాలోని అన్ని దేశాలూ కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి.

2023 మోడీ ప్రభుత్వ రెండవ పర్యాయంలో చివరి సంవత్సరం అన్న విషయం తెలిసిందే. భారత ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజానికి ఊపిరాడని స్థితిలో మరో ఏడాది గడిచిపోయింది. పార్లమెంటును కొత్త భవనంలోకి మార్చడం దాని కొత్త అవమానకరమైన స్థితికి ప్రతీక. ఈ ఏడాది చివరి పార్లమెంటు సమావేశంలో ప్రతిపక్షాలకు చెందిన 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం పార్లమెంటరీ ప్రజా స్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఎలా కుళ్లబొడుస్తున్నదో తెలియ జేస్తున్నది.

భారతదేశ లౌకిక రాజ్య స్వభావాన్ని నాశనం చేసే ప్రక్రియ ఎంత వేగంగా సాగిపోతున్నదీ ఇది తెలియజేస్తున్నది. న్యాయ వ్యవస్థ లోపాయికారీ సహకారంతో, కాశీ, మథురలోని అసలు మత ప్రదేశాలను సవాల్ చేసి, వాటిని తిరిగి తెరచి, పరిశీలించడం జరుగుతున్నది. అయోధ్యలోని రామ మందిర ప్రారంభ కార్యక్రమాన్ని కొత్త సంవత్సరంలో ప్రభుత్వ ప్రాయోజిత వేడుకగా నిర్వహించబోతున్నది.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో, మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరుల స్థాయికి దిగజార్చేందుకు, ఆవు లేదా గొడ్డు మాంసం రవాణా చేస్తున్నారనో మరొకటనో ఆరోపించి వారిపై మూక దాడులు చేసి కొట్టి చంపడం లాంటివి నిత్యకత్యంగా మారిపోయాయి.. ముస్లింలపై గో గూండాల దాడులకు బుల్డోజర్ ఓ సంకేతంగా మారింది.



> **2023 చివరి సగంలో ప్రతిపక్ష పార్టీలు కలిసి 28 పార్టీలు కలసి ఇండియా వేదికగా ఏర్పడ్డాయి. 2024 ఏప్రిల్-మే నెల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడటమే ప్రతిపక్షాల కలయిక లక్ష్యం. ఇది రాజ్యాంగ మౌలిక లక్షణాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం పరిరక్షణకు సాగించే పోరాటం. కొత్త సంవత్సరం 2024, భారతదేశ భవిష్య త్తును నిర్ణయించే ఓ మహా సమరానికి సాక్షిగా నిలవనుంది.**

మే నెల నుండి మణిపూర్ అత్యంత ఘోరమైన జాతి ఘర్షణలను చూసింది. ఏడు నెలల తర్వాత కూడా, లోయ, కొండ ప్రాంతాల మధ్య బఫర్ జోన్‌లో భద్రతా బలగాలతో మెయితీ, కుకీల మధ్య జాతి విభజన కొనసాగుతూనే ఉంది. ఈ ఆస్తుల విధ్వంసానికి బీజేపీ ముఖ్యమంత్రి పక్షపాత రాజకీయాలే కారణం గనుక ఆయనే దీనికి బాధ్యత వహించాలి. అన్ని సామాజిక తరగతులతో చర్చలు జరిపి దీనికి రాజకీయంగా పరిష్కారం చూపడంలో కేంద్రం విఫలమైంది. సున్నితమైన జాతుల ప్రాంతంలో మెజారిటీ రాజకీయాల వల్ల జరిగే విధ్వంసానికి మణిపూర్ నిలువెత్తు నిదర్శనం.

2023లో ఫెడరలిజం తీవ్ర దాడికి గురైంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాల్లో మరింత దూకుడుగా జోక్యం చేసుకోవడం, చట్టాలు చేసే రాష్ట్ర శాసనసభ హక్కులను నిరాకరించడం వంటివి చేస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు తీర్పు, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని కూల్చివేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలను ఏర్పాటు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 3ను ఉపయోగించడంపై తీర్పు ఇవ్వడానికి న్యాయమూర్తులు నిరాకరించడం వంటి చర్యలు ఫెడరల్ సూత్రాల దారుణ ఉల్లంఘనకు న్యాయపరమైన చట్టబద్ధత ముద్ర వేశాయి.

జీడీపీ వృద్ధి గణాంకాలను ఉటంకిస్తూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ అని మోడీ ప్రభుత్వం టామ్‌టామ్ వేసుకుంటోంది. కానీ, తలసరి జీడీపీ పరంగా చూస్తే భారత్ 2023లో 2600 డాలర్లతో జీ20 దేశాలలో అట్టడుగు స్థానంలో ఉంది. ఇంకా, ఏ వృద్ధి రేటు నమోదు అయినా అది పెరిగిన ఉపాధి కిందికి మారలేదు. తాజా సిఎంఐఇ డేటా ప్రకారం, ఈ ఏడాది అక్టోబర్‌లో నిరుద్యోగిత రేటు 10.05గా ఉంది, ఇది గడచిన 21 నెలల్లో అత్యధికం. అందులోనూ యువతలో నిరుద్యోగిత 23.22 శాతంగా ఉంది.

నిత్యావసర సరుకుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయి. వాస్తవ వేతనాలు క్షీణించడం, ఆకాశాన్నంటుతున్న ధరల, అంతులేని నిరుద్యోగంతో ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం ర్యాంకింగ్ 125 దేశాలలో 111కి పడిపోయింది.

కార్పొరేట్-కమ్యూనల్ అపవిత్ర పొత్తు 2023లో కొట్టొచ్చినట్టు కనిపించింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కంపెనీ అదానీ గ్రూప్ కార్పొరేట్ మోసాన్ని, స్టాక్ మానిప్యులేషన్‌ను బయటపెట్టడంతో అది అంతర్జాతీయ వార్తగా మారింది. కానీ మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా గౌతమ్ అదానీకి రక్షణగా నిలిచింది. తనకు అత్యంత సన్నిహితుడైన ఆశ్రిత పెట్టుబడిదారునిపై తీవ్రమైన దర్యాప్తు జరపడానికి మొండిగా నిరాకరించింది. అదానీపై దాడిని భారత దేశంపై దాడిగా హిందూత్వ ప్రభుత్వం భావిస్తున్నది. మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం పాటుపడుతున్నది. దీని ఫలితంగా ఆదాయ, సంపద అసమానతలు శిఖర స్థాయికి చేరాయి. జనవరి 2023లో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం, సంపన్నులైన ఒక శాతం మంది దేశ సంపదలో 40 శాతానికి పైగా కలిగి ఉన్నారు, అయితే జనాభాలో సగం దాకా ఉన్న అట్టడుగు ప్రజానీకం కేవలం 3 శాతం మాత్రమే పంచుకున్నారు.

2023లో అణచివేత సాధనాలకు మరింత పదును పెట్టడం ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలను పెద్ద ఎత్తున దుర్వినియోగపరచడం జరిగింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌ల దాడులు, అరెస్టులు అధికార పార్టీ చేతుల్లో అస్త్రాలుగా మారాయి. మొన్నటి పార్లమెంటు శీతాకాల సమావేశాల ముగింపులో ప్రతిపక్షం లేకుండానే, మూడు కొత్త క్రిమినల్ చట్ట బిల్లులను ఆమోదించారు. దీంతో వలసవాద వారసత్వ అవశేషాలను తొలగించేసినట్లు చెప్పారు. నిజానికి ఇది వలస రాజ్యాన్ని పున:ప్రతిష్టించే మరో రూపమే. కొత్త క్రిమినల్ చట్టాలలో పౌరుల ప్రాథమిక భద్రతలను తొలగించి, పోలీసు రాజ్యాన్ని రుద్దే అనేక నిబంధనలు ఉన్నాయి.

ఈ కార్పొరేట్- మతతత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు పోరాడుతున్నారు. కార్మిక, కర్షక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా కలసి సెప్టెంబర్‌లో నిర్వహించిన ఉమ్మడి సదస్సు నవంబర్‌లో మూడు రోజుల మహా పడావ్ పిలుపునిచ్చాయి. ఈ ఉమ్మడి నిరసన చర్యకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ వర్గాల కార్మికులు రైతుల అనేక పోరాటాలు నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వ నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా దేశంలో చాలా చోట్ల వివిధ సెక్షన్ల కార్మిక, రైతు పోరాటాలు అనేకం జరిగాయి.

2023 చివరి సగంలో ప్రతిపక్ష పార్టీలు కలిసి 28 పార్టీలు కలసి ఇండియా వేదికగా ఏర్పడ్డాయి. 2024 ఏప్రిల్-మే నెల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడటమే ప్రతిపక్షాల కలయిక లక్ష్యం. ఇది రాజ్యాంగ మౌలిక లక్షణాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం పరిరక్షణకు సాగించే పోరాటం. కొత్త సంవత్సరం 2024, భారతదేశ భవిష్య త్తును నిర్ణయించే ఓ మహా సమరానికి సాక్షిగా నిలవనుంది.

నర్సరీల్లోనే మొక్కలు

'ఆయిల్‌పామ్' సబ్సిడీ కోసం రైతుల ఎదురుచూపులు

పెట్టుబడికి ఐదొంతుల ఖర్చు

- ఆదుకోవాలని రైతుల వినతులు




వరంగల్ జిల్లాలో పామాయిల్ సాగు చేయడానికి ముందుకొచ్చిన రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఒకే నర్సరీ ఉండటం, అధికారుల లక్ష్యానికి తగ్గట్టుగా మొక్కలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నాసిరకం మొక్కలతోనూ రైతులకు అవస్థలు తప్పడం లేదు. అంతేకాదు, ఆయిల్‌పామ్ సాగుకు ఎకరానికి రూ.20వేల ఖర్చు వస్తుండగా, ప్రభుత్వం మాత్రం రూ.4500 ఇచ్చి చేతులు దులుపుకుంటుంది. అదీ ఒక ఏడాది మాత్రమే గత ప్రభుత్వం ఇచ్చింది. మిగతా రోజుల్లో పరిస్థితులేంటని రైతుల ప్రశ్న

నవతెలంగాణ-వరంగల్

జిల్లా వ్యాప్తంగా సంగెం మండలం రాంచంద్రాపురంలో ఒకే నర్సరీ ఉంది. ఆయిల్‌పామ్ దిగుబడులను సేకరించే కాంట్రాక్టును రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ దక్కించుకుంది. జిల్లా పరిధిలో 2022-23కుగాను 6వేల ఎకరాల సాగు లక్ష్యం కాగా 2,656 ఎకరాల్లో 761మంది రైతులు సాగు చేశారు. 2023-24కు గాను 10వేల ఎకరాల లక్ష్యం కాగా 600మంది రైతులు 1750 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. అదనంగా 600 ఎకరాల మొక్కలు నాటేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. కాగా నర్సరీలో 6000 ఎకరాలకు మాత్రమే మొక్కలు అందుబాటులో ఉన్నాయి. అయినా రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి చూపట్లేదు. ఎకరా ఆయిల్ పామ్ సాగులో.. నాట్లు, చదును చేసేందుకు, గుంతలు తీసేందుకు, ఎరువులు, పురుగు మందులు, కలుపు తీసేందుకు.. మొదటి ఏడాదిలోనే ఎకరానికి సుమారు రూ.20వేల పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు. ప్రభుత్వం మాత్రం ఎకరానికి సుమారు రూ.4500 ఇస్తామని ఒప్పందం చేసుకున్నా, మొదటి ఏడాది సబ్సిడీ ఇచ్చి, రెండవ ఏడాది ఇవ్వలేదు. దాంతో ఆయిల్ పామ్ సాగు రైతులు సందిగ్ధంలో పడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ కంటే ఐదొంతులు ఎక్కువ ఖర్చవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత కంపెనీ వారు అందజేసిన మొక్కల్లో పెరుగుదల ఉండటం లేదని, మరికొన్ని చనిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో ప్రతి ఎకరాకు 3 మొక్కలు మాత్రమే ఉచితంగా ఇస్తున్నారని, అంతకంటే ఎక్కువ మొక్కలు చనిపోతే ఒక్క మొక్కకు రూ. 193 పెట్టి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. పెద్ద మొత్తంలో నాసిరకం మొక్కలు ఇవ్వడంతో నష్టం వస్తోందని, పెట్టుబడి మరింత ఎక్కువవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంతోనే చాలా మంది రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ఆసక్తి చూపడం లేదు. లక్షల సంఖ్యలో ఆయిల్ పామ్ మొక్కలు నర్సరీలకే పరిమితమవుతున్న పరిస్థితి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదనే ఆరోపణలొస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్సిడీ సకాలంలో అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

సబ్సిడీ వెంటనే అందజేయాలి



ఐదు ఎకరాలు సాగు చేస్తే మొదటి ఏడాదిలో రూ. లక్ష పెట్టుబడి అయింది. రెండవ సంవత్సరంలో ఎకరానికి రూ.20 వేల ఖర్చు అయ్యింది. సంవత్సరానికి రూ.4,500లు చొప్పున నాలుగేండ్ల పాటు ప్రభుత్వం సబ్సిడీ కింద ఇస్తామని ఒప్పందం చేశారు. మొదటి ఏడాది సబ్సిడీ ఇచ్చి రెండో ఏడాది సబ్సిడీ ఇంతవరకు ఇవ్వలేదు.

యాటం కుమారస్వామి (అప్పల్‌రావుపేట)

పెట్టుబడికి డబ్బులు లేవు



నాలుగెకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన. కొన్ని నాసిరకం మొక్కలు ఇవ్వడంతో కొన్ని చనిపోయాయి. మరికొన్ని మొక్కల్లో పెరుగుదల లేదు. కంపెనీ ఎకరానికి మూడు మొక్కలు ఉచితంగా ఇచ్చి చేతులు దులుపుకుంది. ఆపైన ఒక్కటికి సుమారు రూ.193 లు ఖర్చు పెట్టి మొక్కను కొన్నా. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కంటే పెట్టుబడి ఐదోంతుల ఖర్చు ఎక్కువవుతుంది.

తిప్పని సుధాకర్(అప్పలరావుపేట)

ఆన్‌లైన్ చేయడం ద్వారా ఆలస్యం

మొదటి సంవత్సరం రైతులకు సబ్సిడీ సకాలంలో అందజేశాం. ఈ ఏడాది రైతుల వివరాలు ఆన్‌లైన్ చేయడంలో ఆలస్యమయింది. వారం రోజుల్లో సబ్సిడీ రైతులకు అందజేస్తాం. కొన్ని అనివార్య కారణాల వల్ల రైతులు కొత్త మొక్కలు నాటేందుకు ముందుకు రాలేదు. ఫిబ్రవరి వరకు సమయం ఉంది. కాబట్టి మొక్కలు నాటేందుకు రైతులకు అవగాహన కల్పిస్తాం.

శ్రీనివాసరావు, హార్టికల్చర్ జిల్లా అధికారి

నాన్నతో బయటకు వచ్చి....

- స్కూలు బస్సు చక్రాల కింద పడి చిన్నారి మృతి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హబ్సిగూడలో ఘటన
- విద్యార్థి సంఘాల ఆందోళన



నవతెలంగాణ- ఓయూ

అన్నను స్కూల్ బస్సు ఎక్కించేందుకు నాన్నతో పాటు బయటకు వచ్చిన చిన్నారి.. ప్రమాదవశాత్తు అదే బస్సు చక్రాల కింద పడి నలిగిపోయింది. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హబ్సిగూడలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించి ఓయూ ఇన్‌స్పెక్టర్ అంజనేయులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హబ్సిగూడలోని రవీంద్రనగర్ కాలనీలో మిథున్ భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. అతని కుమారుడు స్థానికంగా ఉండే జాన్సన్ స్కూల్‌లో చదువుతున్నాడు.

గురువారం ఉదయం మిథున్ కుమారుడిని స్కూలు బస్సు ఎక్కించి డ్రైవర్‌తో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో అమ్మమ్మతో కలిసి బయటే ఉన్న కుమార్తె జాన్విన(17 నెలలు) అకస్మాత్తుగా తండ్రి వద్దకు పరుగులు తీసింది. అది గమనించని బస్సు డ్రైవర్ వాహనాన్ని ముందుకు పోనివ్వడంతో టైర్ల కింద పడి చిన్నారి అక్కడికక్కడే ప్రాణం కోల్పోయింది. విషయం తెలుసుకున్న ఓయూ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చిన్నారి మృతదేహాన్ని గాంధీ అస్పత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే పాప చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కండ్ల ముందే కూతురు బస్సు టైర్ల కింద నలిగిపోవడంతో తండ్రి షాక్‌కు గురయ్యారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

విద్యార్థి సంఘాల ఆందోళన

ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు హబ్సిగూడ జాన్సన్ గ్రామర్ స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. చిన్నారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉచిత విద్య అందించాలని, జాన్సన్ గ్రామర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని కోరారు. విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

జేఎన్‌టీయూహెచ్‌లో పీజీ విద్యార్థుల ఆందోళన

- ఆహారంలో పురుగులొస్తున్నాయని ఆవేదన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలేజీ మెస్‌లో ఫుడ్ సరిగ్గా ఉండట్లేదని.. ఆహారంలో పురుగులు, రబ్బర్లు వస్తున్నాయని మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్‌లో పీజీ విద్యార్థుల గురువారం ఆందోళనకు దిగారు. జేఎన్‌టీయూహెచ్ ప్రధాన ద్వారం వద్ద విద్యార్థులంతా పెద్ద సంఖ్యలో నిరసన చేపట్టారు. ప్రిన్సిపాల్ విజయ్ కుమార్‌రెడ్డి వేధింపులు ఎక్కువవుతున్నాయని, విద్యార్థినులపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. మెస్ బిల్లుల పేరిట తమ ఫలితాలను ఆపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెస్‌లో పీజీ హాస్టల్ విద్యార్థులకు భోజనం నాణ్యత లేకుండా ఇస్తున్నారని, సాంబార్‌లో చికెన్ ముక్కలు, మిగతా కూరలో రబ్బర్ బ్యాండ్లు వస్తున్నాయని.. ఎలా తినాలని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదే విషయమై ప్రిన్సిపాల్‌ను అడిగితే తమ పట్ల దురుసుగా, అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు, రిజిస్ట్రార్ విద్యార్థులను సముదాయించారు. దీనికి సంబంధించిన విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రార్ చెప్పడంతో నిరసన విరమించారు.

ఐలు కేంద్ర కమిటీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా సీనియర్ న్యాయవాది జీ.విద్యాసాగర్

- ఉపాధ్యక్షులుగా కొల్లి సత్యనారాయణ, కే. పార్థ సారథి..



హైదరాబాద్: అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు) జాతీయ మహాసభలు కోల్‌కతాలోని హౌరాలో విజయవంతంగా జరిగాయి. జాతీయ మహాసభల సందర్భంగా ఎన్నికైన కొత్త కమిటీలోకి తెలంగాణ నుండి ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఐలు తెలంగాణ గౌరవాధ్యక్షులు జి. విద్యాసాగర్ , జాతీయ కార్యవర్గ సభ్యులుగా, బార్ కౌన్సిల్ మెంబర్, రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, ఐలు రాష్ట్ర కార్యదర్శి కె. పార్థ సారథి జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరితో పాటు కేంద్ర కమిటీలో తెలంగాణ నుంచి మరో ఏడుగురిని తీసుకున్నట్లు ఆ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

మేడారం జాతర ఏర్పాట్లపై సమావేశంలో తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్‌నాయక్



నవతెలంగాణ - ములుగు

మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ దేవతలను దర్శించుకునేందుకు వచ్చే సందర్శకులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్‌నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేడారం జాతర అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య అధికారుల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతర సమయంలో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. మేడారం జాతర ఎంతో ప్రత్యేకమైనదని, జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో సందర్శకులు వస్తుంటారని తెలిపారు. జాతర సమయంలో విధుల్లో ఉండే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నోడల్ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ.. మేడారం జాతరలో విధులు నిర్వహించడానికి అంతా సంసిద్ధం చేసుకుంటున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య అధికారులతో పాటు వివిధ జిల్లాల్లో పనిచేసే వైద్య అధికారులను జాతర సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. గతంలో జరిగిన జాతరలను దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు జరగబోయే జాతరలో 9 విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని అన్నారు. 2022లో జరిగిన జాతరలో రెండు లక్షల మందికి పైగా ఓపీ సేవలు అందించామని, 2024లో జరిగే జాతరకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య అధికారులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమణ, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ శిరీష, డాక్టర్ అంబరీష్, ములుగు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బలగాలను తొలగించండి

- అఫ్స్పాను తిరిగి విధించండి :

కేంద్రానికి కీలక కుకీ-జో గ్రూపు వినతి



న్యూఢిల్లీ : జాతి హింసతో అలజడిని ఎదుర్కొంటున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో బలమైన కుకీ-జో గ్రూపులు రాష్ట్ర పోలీసు బలగాల మోహరింపుపై ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. కొండల నుంచి రాష్ట్ర బలగాలను తొలగించాలని కేంద్రాన్ని కోరాయి. అలాగే, లోయ ప్రాంతాల్లో కఠినమైన సాయుధ దళాల (ప్రత్యేక అధికారాలు) చట్టం (అఫ్స్పా) తిరిగి విధించాలని తెలిపాయి. కుకీ తెగలు అధికంగా ఉండే ప్రాంతాల్లో కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ (సీఓటీయూ), ఇండీజినియస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటీఎల్ఎఫ్)లు బుధవారం అర్ధరాత్రి వరకు 24 గంటల బంద్‌కు పిలుపునిచ్చిన అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పై విధంగా కోరటం గమనార్హం. కుకీ జో తెగకు చెందిన ఈ రెండు సంఘాలు మోరే, దాని చుట్టు పక్కల గిరిజనులు అధికంగా ఉండే ప్రాంతాల నుంచి అన్ని రాష్ట్ర బలగాలు, ప్రత్యేకించి కమాండోలను పంపించేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర బలగాల వేధింపుల కారణంగానే 24 గంటల బంద్‌కు ఈ రెండు సంఘాలు ఇటీవల పిలుపునిచ్చినట్టు తెలిపాయి. రాష్ట్ర పోలీసు బలగాలు ఉన్నంత కాలం ఇక్కడ శాంతి ఉండదని వెల్లడించాయి.

పేదల జోలికొస్తే తాట తీస్తాం

- దానం నాగేందర్ అనుచరులను అరెస్టు చేయాలి :

సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



నవతెలంగాణ-బేగంపేట్

పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదని, తాట తీస్తామని, ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులను తక్షణం అరెస్టు చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట్, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో పేదల నివాసాలే లక్ష్యంగా ఇండ్లను కూల్చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులకు సీపీఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

హైదరాబాద్ బేగంపేట్, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో పేదల ఇండ్లను కూల్చిన ప్రాంతాన్ని గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, సనత్‌నగర్ నియోజకవర్గం కార్యదర్శి ఎండి.సలీంఖాన్‌తో కలిసి నారాయణ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు కన్నీరుమున్నీర య్యారు. ఆరు నెలలుగా ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులు తమ ఇండ్ల వద్ద తిష్టవేసి భయభ్రాంతులకు గురిచేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారని గోడు వెళ్లబోసుకున్నారు. తమ ఇండ్లను కూల్చేసి ఇక్కడి నుంచి తరిమేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఇక్కడే జాగలు కొని 40 ఏండ్ల నుంచి నివాసముంటున్నామని తెలిపారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ.. ఇండ్లు కూల్చేయబడిన సుమారు 50 మంది బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత పోలీస్ అధికారులపై ఉందన్నారు. పేదలపై భూకబ్జాదారులు దౌర్జన్యాలకు పాల్పడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో తిరిగి ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. బాధితులకు తగిన రక్షణ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు ఇంతియాజ్ ఖాన్, సైఫ్‌ఖాన్, జావీద్, వెంకటేష్, దశరథ్ తదితరులు ఉన్నారు.

రాముడు మాంసాహారి

- అలాంటపుడు మాంసంపై నిషేధం దేనికి ? :

ఎన్సీపీ నాయకుడు జితేంద్ర అవ్‌హద్

ముంబయి : రాముడు మాంసహారి అనీ, అలాంటపుడు మాంసంపై నిషేధం దేనికని ఎన్సీపీ శరద్ పవార్ వర్గం నాయకుడు జితేంద్ర అవ్‌హద్ అన్నారు. రాముడు 'బహుజనుల'కు చెందినవాడనీ, మాంసాహారి అని ఆయన అన్నారు. "రాముడు బహుజనులకు చెందినవాడు. వేటాడేవాడు, తినేవాడు. మనం బహుజనులం. మీరు మమ్మల్ని శాకాహారులుగా తయారు చేస్తే.. మేము రాముడి ఆదర్శాలను అనుసరిస్తాం. మేము మటన్ తింటాం. రాముడు శాకాహారి కాదు. ఆయన మాంసాహారి" అని మహారాష్ట్రలోని షిరిడీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 14 ఏండ్లు అడవిలో ఉన్న వ్యక్తికి శాకాహారం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. ఈనెల 22న యూపీలోని అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న నేపథ్యంలో ఆ ఒక్క రోజు మద్యం, మాంసంపై నిషేధం విధించాలని బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఇటీవల కోరాడు. దీనిపై స్పందిస్తూ జితేంద్ర అవ్‌హద్ పై వ్యాఖ్యలు చేశాడు. తన వ్యాఖ్యలు పరిశోధన ఆధారంగా చేసినవేనని అవ్‌హద్ చెప్పారు. ఒకవేళ తన వ్యాఖ్యలు ఎవరినైనా నొప్పించి ఉంటే వారికి తన క్షమాపణలు అని తెలిపారు.

20 వేల పోస్టులతో డీఎస్సీని ప్రకటించాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్‌ను విడుదల చేసి షెడ్యూల్‌ను ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం ప్రకటించిన 5,089 ఉపాధ్యాయ పోస్టులకు అదనంగా 15 వేల పోస్టులను కలిపి 20 వేల ఉపాధ్యాయ పోస్టులతో అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరీష్, శ్రీను నాయక్, కోటేష్, శశిధర్, శ్రీనివాస్, స్వప్న, మౌనిక గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం టెట్ ఆ తర్వాత బదిలీలు, కోర్టు కేసులంటూ కాలయాపన చేయడం వల్ల లక్షలాది మంది అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వరుసగా ఎన్నికల కోడ్ రాబోతుందనీ, దాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించి ఆర్నెల్లలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అందుకనుగుణంగా డీఎస్సీ అనుబంధ ప్రకటన జారీ చేయాలని సూచించారు. రాబోయే ఆర్నెల్లలో ఉద్యోగ విరమణ ద్వారా ఖాళీ అయ్యే ఐదు వేల పోస్టులు, మూతబడిన బడులు తెరవడం వల్ల మరో ఐదు వేలు, గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన మరో ఐదు వేల పోస్టులు అన్ని కలిపి 20 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు అవకాశముందని వివరించారు.

సబ్ పోస్టాఫీస్‌లో మాయగాడు

రూ. కోటి 50 లక్షలు గాయబ్

- బాధితుల ఆందోళన
- గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన
- సత్వరమే పరిష్కారం చూపాలని డిమాండ్



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో ఉన్న సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాదారుల ఖాతాలో నగదు మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోస్ట్ ఆఫీస్‌లో సబ్ పోస్టుమాస్టర్‌గా అప్పట్లో విధులు నిర్వహించిన రామకృష్ణ చేతివాటం ప్రదర్శించి రూ.కోటీ 50 లక్షలు మాయం చేశాడని ఆరోపిస్తూ గురువారం హిల్ కాలనీలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట బాధితులు ఆందోళనకు దిగారు. ఏడాదికి పైగా ఖాతాదారుల నగదు మాయం చేస్తున్నా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాతాలో నగదు మాయమైందనే విషయం తెలిసి 20 రోజులు గడుస్తున్నా పోస్టల్ అధికారులు పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణపై గతంలో ఫిర్యాదు చేసినా పోస్టు ఆఫీస్ ఉన్నతాధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. తమ నగదును మాయం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించి, నగదు తమకు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

ఇలా వెలుగులోకి వచ్చింది..

పైలాన్ కాలనీలోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో సబ్ పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసిన రామకృష్ణ రెండేండ్ల నుంచి ఖాతాదారులు దాచుకునే డబ్బులను పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. ఏదో ఒక సాకు చెప్పడంతోపాటు కంప్యూటర్ పనిచేయడం లేదని, తర్వాత రాసి ఇస్తానంటూ ఖాతాదారులను నమ్మించాడు. ఖాతాదారులు అతనిపై నమ్మకంతో డబ్బులు చెల్లించి వెళ్లేవారు. అయితే కొద్ది రోజులుగా సబ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ సెలవులో ఉండటంతో అతని స్థానంలో ఇన్‌చార్జిగా మరో సబ్ పోస్టుమాస్టర్ రంగయ్య బాధ్యతలు తీసుకున్నారు. ఈ క్రమంలో పోస్ట్ ఆఫీస్‌లో తాము జమ చేసిన నగదుకు.. ఖాతాలో ఉన్న నగదుకు తేడా ఉండటంతో ఖాతాదారులు రంగయ్యకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మదన్మోహన్ పోస్ట్ ఆఫీస్ రికార్డులను పరిశీలించిన తరువాత డబ్బు మాయమైనట్టు నిర్ధారణకు వచ్చారు.

పోస్ట్ ఆఫీస్‌లో దాచుకున్న



మా పిల్లలను కూడా నమ్మకుండా పోస్ట్ ఆఫీస్‌ను నమ్ముకుంటే ఇలా ద్రోహం చేశారు. లక్షా 36వేలు పోస్ట్ ఆఫీస్‌లో దాచుకున్న. ఆరోగ్యం బాగా లేనప్పుడు అవసరానికి వస్తుందని దాచిన డబ్బును ఇలా కాజేశారు. పై అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

బాధితురాలు రత్నమ్మ

సత్వరమే పరిష్కారం చూపాలి



నా ఖాతాలో రూ.2 లక్షలా70 వేలు జమ చేస్తే.. ఇప్పుడు ఖాతాలో రూ.12000 వేలు మాత్రమే ఉన్నట్టు చూపిస్తోంది. పోస్టల్ అధికారుల ను అడిగితే విచారణ జరుగుతుందని, హెడ్ ఆఫీస్‌కు వెళ్లాలని.. అక్కడ చూస్తారని చెబుతున్నారు. పోస్టల్ అధికారుల నుంచి ఎలాంటి సమాధానాలూ రావడం లేదు. దాచుకున్న డబ్బులు పోవడంతో కొంతమంది మానసికంగా కుంగిపోతున్నారు. వెంటనే పై అధికారులు స్పందించి పరిష్కారం చూపాలి.

బాధితుడు మధు

ఉద్యోగం ఇప్పిస్తానని మాయమాటలు ..

- బీఆర్ఎస్ నాయకుడికి చెప్పుతో మహిళ దేహశుద్ధి



నవతెలంగాణ-సదాశివపేట

ఉద్యోగం ఇప్పిస్తానని ఓ మహిళకు మాయ మాటలు చెప్పిన బీఆర్ఎస్ నాయకుడికి చెప్పుతో దేహశుద్ధి చేసింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో గురువారం వెలుగులోకి వచ్చింది. సదాశివపేట పట్టణానికి చెందిన ఓ యువతికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆత్మకూరు నాగేష్.. ఉద్యోగం ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించసాగాడు. దాంతో ఆమె ఆత్మకూరు నాగేష్‌ను తన ఇంటికి పిలిపించి చెప్పుతో దేహశుద్ధి చేసింది. గతంలోనూ ఉద్యోగాలు ఇప్పిస్తానని తన పుట్టినరోజున ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో జాబ్‌మేళా నిర్వహించినట్టు సమాచారం. అప్పటినుంచి అతను అమ్మాయిలకు ఎరవేసి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని పలువురు ఆరోపించారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,380	▼ 440
22 క్యారెట్లు	58,100	▼ 400
కిలో వెండి	78,000	▼ 2000



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	90
రిటైల్ (లైవ్)	రూ.	112
స్కిన్‌తో	రూ.	162
స్కిన్‌లెస్	రూ.	185

బిజినెస్

తగ్గిన విలీన, సంలీన వ్యాపారాలు



న్యూఢిల్లీ : భారత వ్యాపారాల్లో స్తబ్దత చోటు చేసుకుంది. కొత్త విలీన, సంలీనాల (ఎంఅండ్ఎ) ఒప్పందాలు భారీగా పడిపోయాయి. 2023లో విలీన సంలీన వ్యాపారాలు 51 శాతం పతనమై 83.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఎల్ఎస్ఇజి డీల్స్ ఇంటెలిజెన్సీ ఓ రిపోర్టులో వెల్లడించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ విలీన విలువ 60.4 బిలియన్ డాలర్లతో సింహ భాగం కలిగి ఉంది. భారత దేశ చరిత్రలోనే ఇదే అతిపెద్ద విలీనం కావడం విశేషం.

రెండేండ్లలో స్కోడా లక్ష కార్ల అమ్మకాలు



ముంబయి : గడిచిన రెండేండ్లలో లక్ష కార్లను విక్రయించినట్లు స్కోడా ఆటో ఇండియా వెల్లడించింది. కంపెనీ తన భారత కార్యకలాపాల్లో అతి తక్కువ సమయంలో ఈ మైలురాయిని చేరుకున్నట్లు పేర్కొంది. తమ కుషాక్, స్లావియాలకు కొనసాగుతున్న డిమాండ్ బలమైన అమ్మకాలను మద్దతునిచ్చిందన్నారు. 2023 చివరి నాటికి దేశవ్యాప్తంగా 260 కస్టమర్ టచ్‌పాయింట్‌లకు విస్తరించినట్లు వెల్లడించింది. 2024 నాటికి స్కోడా ఆటో వియత్నాంలోకి ప్రవేశించడంలో కంపెనీ పూణే ప్లాంట్‌లోని ఉత్పత్తులు, పార్టులు, కాంపోనెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని స్కోడా విశ్వాసం వ్యక్తం చేసింది.

మహిళలకు విద్యుత్ వాహనాలు చౌక..!

- కేంద్రం ప్రత్యేక రాయితీ యోచన



న్యూఢిల్లీ : మహిళల పేరుపై కొనుగోలు చేసే విద్యుత్ వాహనాలపై అదనంగా సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఫేమ్ 3) స్కీమ్ కింద మహిళలకు 10 శాతం అదనపు రాయితీ ఇవ్వాలని భావిస్తోంది. ఫేమ్3లో భాగంగానే ఈవీల సబ్సిడీ కోసం రూ.26,400 కోట్లు కేటాయించాలని భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ యోచిస్తోందని రిపోర్టులు వస్తున్నాయి. ఇందులోని మొత్తాన్ని ద్విచక్ర ఇవిల కోసం రూ.8158 కోట్లు, బస్సులు కోసం రూ. 9,600 కోట్లు, త్రీవీలర్ల కోసం రూ.4,100 కోట్లు కేటాయించనున్నట్లు సమాచారం. కొనుగోళ్లపై అందించే రాయితీ మాత్రమే కాకుండా టెక్నాలజీ డెవలప్‌మెంట్, ట్రయల్ రన్ వర్క్స్ కోసం అదనంగా నిధులు ఇవ్వడం ద్వారా మొత్తంగా రూ.33వేల కోట్లను మూడో దశకు కేటాయించే అవకాశం ఉందని సమాచారం.

ఐటెల్ నుంచి ఎ70 స్మార్ట్‌ఫోన్



న్యూఢిల్లీ : ఐటెల్ కొత్తగా ఎ70 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. మెమొరీ ఫ్యూషన్ టెక్నాలజీతో దేశీయంగా తొలి 256బిజి స్టోరేజీ, 12 జిబి ర్యామ్ ఫోన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ తెలిపింది. 6.6 అంగుళాల హెచ్‌డి డిస్ప్లే కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ ధరను రూ.7,299గా నిర్ణయించింది. 5,000 ఎంఎహెచ్ బ్యాటరీ, వెనుకవైపు 13 మెగాపిక్సెల్ హెచ్‌డి కెమెరా, సెల్ఫీల కోసం 8 మెగాపిక్సెల్ ఎఐ సెల్ఫీ కెమెరాను అమర్చింది.

ఆ బ్యాంక్ ఖాతాలపై కనీస నిల్వ చార్జీలు వద్దు : ఆర్బీఐ



ముంబయి : రెండేండ్లకు పైగా ఎలాంటి లావాదేవీలు లేకుండా ఇన్‌ఆపరేటివ్‌గా ఉన్న ఖాతాల్లో కనీస నిల్వలు లేవంటు జరిమానా చార్జీలు వేయవద్దని బ్యాంక్‌లకు ఆర్బీఐ ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా స్కాలర్‌షిప్ నగదును పొందడం కోసం లేదా ప్రత్యక్ష నగదు బదిలీల కోసం తీసుకున్న ఖాతాల్లో రెండేండ్లకుపైగా ఎలాంటి లావాదేవీలు జరగకుంటే వాటిని ఇన్‌ఆపరేటివ్ ఖాతాలుగా పేర్కొనరాదనీ స్పష్టం చేసింది. అన్‌క్లెయిమ్డ్ బ్యాంక్ డిపాజిట్లను తగ్గించే చర్యల్లో భాగంగా ఇన్‌ఆపరేటివ్ ఖాతాలపై విడుదల చేసిన తాజా సర్క్యులర్‌లో ఆర్బీఐ ఈ సూచనలు చేసింది. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి.


ఒక్క షేరుకు 4 షేర్లు ఉచితం..

- సలాసర్ టెక్నో వెల్లడి

న్యూఢిల్లీ : సలాసర్ టక్నాలజీస్ తమ ఇన్వెస్టర్లకు బంఫర్ ఆఫర్‌ను ప్రకటించింది. కంపెనీల్లో ఒక్కషేర్ ఉన్న వారికి 4 షేర్లు బోనస్‌గా ఇవ్వనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. డిసెంబర్ 20న జరిగిన బోర్డు సమావేశంలో 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల ఇష్యూకు కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారని పేర్కొంది. రెండు నెలల లోపు బోనస్ షేర్లను క్రెడిట్ చేయనున్నట్లు తెలిపింది.

రుణాల చెల్లింపుల్లో కాఫీ డే విఫలం

- రూ.434 కోట్లకు చేరిక..
- నోటీసులిచ్చిన రుణ దాతలు



న్యూఢిల్లీ : కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ రుణాల చెల్లింపుల్లో మరోమారు విఫలం అయ్యింది. 2023 డిసెంబర్ త్రైమాసికంలో పలు అప్పులు చెల్లించలేకపోవడంతో మొత్తంగా రూ.434 కోట్ల రుణాలు డీఫాల్ట్ అయ్యింది. నగదు లభ్యత సమస్యల వల్ల రుణాల చెల్లింపుల్లో జాప్యం జరిగిందని రెగ్యూలేటరీ సంస్థలకు కాఫీ డే సమాచారం ఇచ్చింది. బ్యాంక్‌లు, విత్త సంస్థల నుంచి పొందిన అప్పుల్లో గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో రూ.183.36 కోట్ల అసలు (ప్రిన్సిపల్ అమౌంట్) చెల్లించలేకపోయినట్లు వెల్లడించింది. మరోవైపు రూ.5.78 కోట్ల వడ్డీ చెల్లించడంలో కూడా విఫలం అయినట్లు తెలిపింది. 2023 డిసెంబర్ 31 నాటికి నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లు, నాన్ కన్వర్టేబుల్ రీడిమెబుల్ ప్రిఫరెన్స్ షేర్స్ (ఎన్‌సిఆర్‌పిఎస్)లకు సంబంధించిన డెట్ సెక్యూరిటీలకు సంబంధించి రూ.200 కోట్ల చెల్లింపులు చేయాల్సి ఉందని తెలిపింది. వీటికి సంబంధించిన రూ.44.77 కోట్ల వడ్డీలు చెల్లించడంలో విఫలం అయినట్లు తెలిపింది.

వడ్డీ, అసలు తిరిగి చెల్లించడంలో విఫలం కావడంతో రుణదాతలు కంపెనీకి నోటీసులు పంపడం ద్వారా చట్టపరమైన చర్యలకు దిగారని తెలుస్తోంది. 2019 జులైలో కాఫీ డే వ్యవస్థాపకుడు, ఛైర్మన్ విజి సిద్ధార్థ మరణించిన తర్వాత ఆస్తుల విక్రయాల ద్వారా అప్పులను తీర్చడానికి ఆయన సతీమణి ప్రయత్నించింది. మార్చి 2020లో తన టెక్నాలజీ బిజినెస్ పార్క్‌ను విక్రయించడానికి బ్లాక్‌స్టోన్ గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత 13 మంది రుణదాతలకు రూ.1,644 కోట్లను తిరిగి చెల్లించారు. అయినా ఇంకొన్ని అప్పులు అలాగే మిగిలి పోయి ఉన్నాయి.

పెద్దలసభ నుంచి 68 మంది ఎంపీల నిష్క్రమణ

- తొమ్మిదిమంది కేంద్రమంత్రుల కూడా..
- ఈ ఏడాదిలో ముగియనున్న పదవీకాలం



న్యూఢిల్లీ. ఈ ఏడాది రాజ్యసభ నుంచి 68 మంది ఎంపీలు నిష్క్రమించనున్నారు. వీరిలో తొమ్మిది మంది కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు. అయితే ఉత్తర్‌ప్రదేశ్ నుంచి గరిష్టంగా పది సీట్లు ఖాళీ కానున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, సిక్కిం, ఛత్తీస్‌గఢ్‌లలో కనీసం ఒక సీటు ఖాళీ కానున్నది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సహా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సుధాన్షు త్రివేది కలిపి 68 మంది నేతల పదవీకాలం ముగియనున్నది.

కేంద్రమంత్రులు వీరే..

పదవీకాలం ముగియనున్న 68 మంది ఎంపీల్లో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్, ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండ్యా ఉన్నారు. వీరి పదవీకాలం ఏప్రిల్‌లో పూర్తికానుంది.

యూపీలో గరిష్టస్థానాలకు ఎన్నికలు

ఉత్తరప్రదేశ్‌లో గరిష్టంగా 10 సీట్లు ఖాళీ అవుతాయి. దీని తర్వాత మహారాష్ట్ర, బీహార్‌లో ఆరు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, కర్నాటక, గుజరాత్‌లో నాలుగు, ఢిల్లీ, ఒడిశా, తెలంగాణ, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లో మూడు చొప్పున, జార్ఖండ్, రాజస్థాన్‌లో రెండేసి చొప్పున, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, సిక్కిం, ఛత్తీస్‌గఢ్‌లలో ఒక్కొక్కటి ఖాళీగా ఉంటాయి.

ముగియనున్న బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, సంజయ్ సింగ్ పదవీకాలం

ఢిల్లీలో మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ జైలు శిక్ష అనుభవిస్తున్న ఆప్ నేతలు సంజయ్ సింగ్, నారాయణ్ దాస్ గుప్తా, సుశీల్ కుమార్ గుప్తాల పదవీకాలం జనవరి 27తో ముగియనుంది. సిక్కింలోని ఏకైక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు జరగనున్నాయి. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎస్‌డీఎఫ్) ఎంపీ హిషే లచుంగ్పా ఫిబ్రవరి 23న పదవీ విరమణ చేయనున్నారు.

కేరళలో...

కేరళలో సీపీఐ(ఎం) ఎంపీ ఎలమారం కరీం, సీపీఐ ఎంపీ బినోయ్ విశ్వం, కేసీ(ఎం) ఎంపీ జోస్ కె మణి జులైలో పదవీ విరమణ చేయనున్నారు. నలుగురు నామినేటెడ్ ఎంపీలు కూడా జులైలో పదవీ విరమణ చేయనున్నారు.వీరిలో బీజేపీకి చెందిన మహేశ్ జెఠ్మలానీ, సోనాల్ మాన్‌సింగ్, రామ్ షకల్, రాకేష్ సిన్హా ఉన్నారు.

ప్రస్తుతం తన సొంత రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం కూడా ఈ ఏడాదితో ముగియనుంది. మళ్లీ ఎంపీ కావాలంటే, బీజేపీ అధ్యక్షుడు హిమాచల్ వెలుపల ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది, ఎందుకంటే అక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ సంఖ్యాపరంగా వెనుకబడింది. 2023 మే నెలలో జరిగిన కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగా, 2023 డిసెంబర్‌లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ విజయాలతో, రెండు రాష్ట్రాలు తమ అభ్యర్థులను పార్లమెంటు ఎగువ సభకు పంపుతాయని పార్టీ కూడా ఆశిస్తోంది. కర్నాటకలో నలుగురు, తెలంగాణలో ముగ్గురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు.

ముగియనున్న మన్మోహన్ సింగ్, అశ్విని వైష్ణవ్ పదవీకాలం

పదవీ విరమణ చేస్తున్న సభ్యుల్లో మన్మోహన్ సింగ్, భూపేంద్ర యాదవ్ (రాజస్థాన్), అశ్విని వైష్ణవ్, బీజేడీ ఎంపీలు ప్రశాంత్ నందా, అమర్ పట్నాయక్ (ఒడిశా), బీజేపీ అధికార ప్రతినిధి అనిల్ బలూని (ఉత్తరాఖండ్), మన్సుఖ్ మాండవ్య, మత్స్యశాఖ మంత్రి పురోత్తం రూపాలా, గుజరాత్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ అమీ యాగ్నిక్‌తో పాటు నారన్‌భాయ్ రాత్వా కూడా ఉన్నారు.



మహారాష్ట్రలో...

మహారాష్ట్ర నుంచి పదవీ విరమణ చేస్తున్న సభ్యులలో విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి మురళీధరన్, సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమ శాఖ మంత్రి నారాయణ్ రాణే, కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్, కాంగ్రెస్ సభ్యుడు కుమార్ కేత్కర్, ఎన్సీపీ సభ్యుడు వందనా చవాన్ , శివసేన (యూబీటీ) సభ్యుడు అనిల్ దేశాయ్ ఉన్నారు. ఎన్సీపీ, శివసేన మధ్య రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల తర్వాత రాజ్యసభ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

మధ్యప్రదేశ్‌లో...

మధ్యప్రదేశ్ నుంచి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్, బీజేపీ సభ్యులు అజయ్ ప్రతాప్ సింగ్, కైలాష్ సోనీ, కాంగ్రెస్ ఎంపీ రాజమణి పటేల్ పార్లమెంటు ఎగువ సభ నుంచి పదవీ విరమణ చేయనున్నారు.

కర్నాటకలో...

కర్నాటకలో పదవీ విరమణ చేయనున్న సభ్యులలో బీజేపీకి చెందిన రాజీవ్ చంద్రశేఖర్ , కాంగ్రెస్ నుంచి ఎల్ హనుమంతయ్య, జిసి చంద్రశేఖర్ , సయ్యద్ నాసిర్ హుస్సేన్ ఉన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో...

పశ్చిమ బెంగాల్ నుంచి తణమూల్ కాంగ్రెస్ సభ్యులు అబిర్ రంజన్ బిస్వాస్, సుభాశిష్ చక్రవర్తి, మహ్మద్ నడిముల్ హక్ , శంతనుసేన్ ,కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వి పార్లమెంటు ఎగువ సభ నుంచి పదవీ విరమణ చేస్తున్నారు.

బీహార్‌లో...

బీహార్‌లో ఆర్జేడీ సభ్యులు మనోజ్ కుమార్ ఝా, అహ్మద్ అష్ఫాక్ కరీం, జేడీయూ సభ్యులు అనిల్ ప్రసాద్ హెగ్డే, బశిష్ఠ నారాయణ్ సింగ్, బీజేపీ సభ్యుడు సుశీల్ కుమార్ మోడీ, కాంగ్రెస్ సభ్యుడు అఖిలేశ్ ప్రసాద్ సింగ్ రాజ్యసభ పదవీకాలం పూర్తికానున్నది. అలాగే బీజేపీ సభ్యులు అనిల్ అగర్వాల్, అశోక్ బాజ్‌పాయ్, అనిల్ జైన్, కాంత కర్దమ్, సకల్‌దీప్ రాజ్‌భర్, జీవీఎల్ నరసింహారావు, విజయ్ పాల్ సింగ్ తోమర్, సుధాంశు త్రివేది , హరనాథ్ సింగ్ యాదవ్ , ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్ వాదీ పార్టీ సభ్యుడు జయా బచ్చన్ పదవీ కాలం ముగియనున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో...

ఆంధ్రప్రదేశ్ నుంచి టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్, బీజేపీ ఎంపీ సీఎం రమేష్, వైఎస్సార్సీపీ ఎంపీ ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి రాజ్యసభ నుంచి రిటైర్ అవుతున్నారు.

ఛత్తీస్‌గఢ్, హర్యానా నుంచి బీజేపీ ఎంపీలు సరోజ్ పాండే, డీపీ వాట్స్ పదవీ విరమణ చేస్తున్నారు. జార్ఖండ్‌లో బీజేపీ ఎంపీ సమీర్ ఓరాన్, కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు మేలో పార్లమెంట్ ఎగువ సభ నుంచి పదవీ విరమణ చేస్తున్నారు.

తెలంగాణలో...

ఇక తెలంగాణ నుంచి బీఆర్ఎస్ ఎంపీలు జోగినిపల్లి సంతోష్ కుమార్, రవిచంద్ర వద్దిరాజు, బి లింగయ్య యాదవ్ పదవీ విరమణ చేయనున్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తమ అభ్యర్థుల్లో కనీసం ఇద్దరినీ రాజ్యసభకు పంపాలని భావిస్తోంది.

అంధుల సంక్షేమం కోసం కృషి చేయాలి



- బ్రెయిలి 215వ జయంతి సభలో అడివయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంధుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయటమేగాక, ప్రత్యేక లిపిని కనిపెట్టి,అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రేయిలీ అని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేష్ తెలిపారు. అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలి 215వ జయంతి సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన జయంతి సభను ఆర్ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.లూయిస్ బ్రెయిలి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయిస్ బ్రేయిలీ 1809 జనవరి 4 న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీ దంపతులకు జన్మించారాని తెలిపారు. బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కండ్లు కోల్పోయి, అంధుడిగా మారినరనీ, పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బ్రెయిల్ చదువుకున్నారని చెప్పారు. ప్రతి ఏటా ఏప్రిల్ 1-7 వరకు దేశవ్యాప్తంగా అందత్వ నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రూ.1125.70 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించి రూ.283.87కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు. గొప్పగా నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చడంలో మన పాలకులకు అందత్వ నిర్మూలన పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థం అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సామూహిక ప్రాంతాల్లో బ్రెయిలీ లీపి అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని రకాల అందత్వం కలిగిన వారికి వైకల్య ధృవీకరణ పత్రాలు జారి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సమాచారం, జీవోలు, చట్టాలు బ్రేయిలీ లీపిలో ముద్రించి అందుబాటులోకి తేవాలని కోరారు. అందత్వం కలిగిన వారికి పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, నాయకులు వరప్రసాద్, రాజు, నర్సింగ్, ఉష, విజయ తదితరులు పాల్గొన్నారు

ఎస్‌సీఈఆర్టీలో సంస్కరణలు తేవాలి

- ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా శిక్షణా ప్రమాణాలుండాలి
- టీచర్లు, విద్యార్థులకు అనుసంధానం చేసేలా కార్యక్రమాల రూపకల్పన : సమీక్షలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యా, పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్‌సీఈఆర్టీ)లో సంస్కరణలు తేవాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా శిక్షణా ప్రమాణాలను పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎస్‌సీఈఆర్టీపై గురువారం హైదరాబాద్‌లో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ విద్యారంగంపై ఉపాధ్యాయులకు శిక్షణ, పరిశోధన సంస్థలో ప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని మరింత పెంచేలా మంచి శిక్షణ, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలను రూపకల్పన చేయాలని కోరారు.

ఎస్‌సీఈఆర్టీని విద్యావసరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ పివి శ్రీహరి, టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ, ఆర్జేడీ, గ్రంథాలయ సంస్థ అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ కార్యాలయాన్ని, వివిధ అనుబంధ విభాగాలను క్షేత్ర స్థాయిలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తగు సూచనలు చేశారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దస్త్రాలను భద్రపర్చాలని కోరారు.

పెండ్లికి నిరాకరించిందని యువతిపై కత్తితో దాడి

- కరీంనగర్ జిల్లాలో దారుణం..



నవతెలంగాణ - కొత్తపల్లి

పెండ్లికి నిరాకరించిందని ఓ యువతిపై కత్తితో దాడి చేసిన ఘటన కరీంనగర్ జిల్లాలో కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన ఆడెపు కావ్యశ్రీ అనే యువతిని.. పక్కింట్లో ఉండే సాయి అనే యువకుడు ప్రేమిస్తున్నానంటూ కొన్నేండ్లుగా వేధింపులకు గురి చేస్తున్నాడు. అతని ప్రేమను యువతి నిరాకరించింది. ఈ క్రమంలో యువకుడు గురువారం రాత్రి ఆమెపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో బాధితురాలి తలకు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొత్తపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ తాండ్ర కరుణాకర్‌రావు బాధితురాలికి చికిత్స అందిస్తున్న ఆస్పత్రికి చేరుకుని ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. నిందితుడు సాయి పరారీలో ఉన్నాడని, అతన్ని పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారని తెలిపారు. గతంలో కూడా బాధితురాలిని వివాహం చేసుకుంటానని సాయి ఇబ్బందులు పెట్టడంతో పెద్దల సమక్షంలో కూడా పంచాయితీలు జరిగాయి. వారం రోజులుగా అమ్మాయి తండ్రికి కూడా మెసేజ్ చేస్తూ తానే పెండ్లి చేసుకుంటానని, మరొకరితో పెండ్లి చేయొద్దంటూ కోరుతున్నాడని వివరించారు. అందుకు ఒప్పుకోకపోవడంతో గురువారం సాయంత్రం బాధితురాలు ఇంట్లో ఒక్కతే ఉన్న విషయాన్ని గమనించి ఆమెపై దాడికి పాల్పడినట్టు ఏసీపీ తెలిపారు. ఈ దాడిలో గొంతుపై రెండు చోట్ల గాయాలు కాగా దాడి నుండి తప్పించుకుంటున్న క్రమంలో బాధితురాలు చేయిని అడ్డం పెట్టడంతో చేయికి కూడా గాయమైందని వివరించారు. నిందితుని కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలిస్తున్నట్టు ఏసీపీ తెలిపారు.

'మొహల్లా క్లినిక్'లపై సీబీఐ విచారణకు ఎల్జీ ఆదేశం

న్యూఢిల్లీ : ఆప్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొహల్లా క్లీనిక్‌ల్లో దర్యాప్తు చేపట్టాల్సిందిగా సీబీఐను లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆదేశించినట్టు సమాచారం. ఈ ఆస్పత్రుల్లోని పరీక్షా కేంద్రాల్లో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలపై విచారణ చేయాలని సీబీఐను ఆదేశించినట్టు తెలుస్తోంది. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు ఆప్ ప్రభుత్వం మొహల్లా క్లీనిక్‌లను ఏర్పాటు చేసింది. అయితే రోగులు లేకపోయినప్పటికీ రేడియాలజీ, పాథాలజీ పరీక్షలు నిర్వహించినట్టు నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారని ఎల్‌జి వీకే సక్సేనా దృష్టికి వచ్చింది. అలాగే, కొందరు డాక్టర్లు ఆలస్యంగా విధులకు వెళుతూ వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని. మరికొందరు అసలు క్లీనిక్‌కు రాకుండానే వచ్చినట్టు ఫేక్ రిపోర్టులు తయారు చేస్తున్నారని సక్సేనా దృష్టికి వచ్చింది.

కాగా, గతంలో ఢిల్లీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాసిరకం మందులు సరఫరా అవుతున్నాయనే ఆరోపణలపైనా సీబీఐ దర్యాప్తునకు ఎల్జీ సక్సేనా ఆదేశించారు.

సర్వాయి పాపన్న జీవన చిత్రాలు స్ఫూర్తిదాయకం

- బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రావెంకటేశం



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

సర్వాయి పాపన్న జీవన చిత్రాలు గీత వృత్తిని ప్రతిబింబించే విధంగా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని బీసీ సంక్షేమ కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. ఆయా చిత్రాలలో కల్లుగీత కార్మిక సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం సచివాలయంలో ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారించే చర్యలు చేపట్టాలనీ, ప్రమాదం జరిగిన వారికి కార్పొరేషన్ నుంచి ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే బాధితులకు అందేలా చూడాలని సంఘం నేతలు కోరారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పల్లె కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నెతన్యాహు వైదొలగాలి

- ఇజ్రాయిల్‌వ్యాప్తంగా పలు నగరాల్లో వేలాదిమంది ప్రదర్శనలు



టెల్ అవీవ్ : గాజాపై గత మూడు మాసాలుగా దాడులను కొనసాగిస్తున్న ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును తక్షణమే పదవి నుండి వైదొలగాలంటూ వేలాదిమంది ఆందోళనకారులు డిమాండ్ చేశారు. కొత్తగా ఎన్నికలను నిర్వహించాలని కోరారు. ఇజ్రాయిల్ మితవాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా టెల్‌అవీవ్‌లోని హబీమా స్క్వేర్ వద్దకు వేలాదిమంది ప్రదర్శకులు గుమిగూడారు. తక్షణమే ఎన్నికలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేవలం టెల్ అవీవ్‌లోనే కాకుండా జెరూసలేం, హైఫా, కార్కుర్, కైఫర్ సావా, తదితర నగరాల్లో ఇదే తరహాలో ప్రదర్శనలు, ఆందోళనలు ఈ నెల 2న జరిగాయి. రాడికల్ బ్లాక్ కార్యకర్తలు, హదష్ (డెమోక్రటిక్ ఫ్రంట్ ఫర్ పీస్ అండ్ సాలిడారిటీ) సభ్యులు, ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు వేల సంఖ్యలో యుద్ధాన్ని నిరసిస్తూ ప్రదర్శన చేశారు. నెతన్యాహు, ఆయన ఫాసిస్ట్ కూటమిని లక్ష్యంగా చేసుకుని అనేకమంది బ్యానర్లు ప్రదర్శించారు. నెతన్యాహు పాలనలో పరిస్థితులు ఈ విధంగా వున్నాయని, ఒక విపత్తు తర్వాత మరొకటి తలెత్తుతునే వుందని ప్రదర్శకులు నినాదాలు చేశారు. మరింత మెరుగైన భవితవ్యం కోసం మనం ఈ సందర్భంగా తీర్మానించాలని కోరారు. గాజాలో శాశ్వత కాల్పుల విరమణ జరగాలన్నదే కొత్త సంవత్సరం తీర్మానమని వారు స్పష్టం చేశారు. అమెరికాలో కూడా న్యూయార్క్, బోస్టన్, వాషింగ్టన్ సహా పలు నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. కాల్పుల విరమణ జరగాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతమున్న దయనీయ పరిస్థితులను పరిష్కరించాలంటే ముందుగా శాశ్వత కాల్పుల విరమణ జరగాలని, అది అనివార్యమని వారు పేర్కొన్నారు.



కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్‌ను ఆయన చాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రవి శంకర్, ఎల్‌టీ రాజేందర్, రవి, కె గౌరీ దేవి, స్వర్ణలత, ప్రశాంతి, నిర్మల, శ్రీనివాస్, తదితరులు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్



సింగరేణి డైరెక్టర్‌గా కొత్తగా నియమితులైన బలరాం నాయక్‌ను సింగరాయణి ఎంప్లాయ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు సి.మల్లేష్ మర్యాదపూర్వ కంగా కలిసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు.
నవతెలంగాణ -మెహిదీపట్నం

అబిడ్స్ పోలీసులకు సత్కారం.. అభినందనలు..

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

అబిడ్స్‌లోని గ్రాండ్ హెూ టల్లో కస్టమర్లపై దాడి కేసులో నిందితులను రెండ్రోజుల వ్యవ ధిలో అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించిన అబిడ్స్ పోలీసులను స్థానిక నాయకులు ఘనంగా సత్కరించి, అభినందించారు. గురువారం గన్‌ఫౌండ్రి, గోషా మహల్ ప్రాంతాలకు చెందిన స్థానిక నాయకులు దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీష్మ ఓం ప్రకాష్ నేతృత్వంలో అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు, సెక్టార్ ఎస్ఐ మహేందర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియ జేశారు. గ్రాండ్ హెూటల్ యాజమాన్యం, సిబ్బంది. కస్టమర్లపై దాడులు చేసి, దౌర్జన్యాలకు దిగిన 10 మంది నిందితులను గుర్తించి, ఆధారాలను సేకరించడంతో పాటు నిందితులను అరెస్ట్ చేసి,



కోర్టులో హాజరు పర్చి, నిందితుల కు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణలో అబిడ్స్ పోలీసులకు అన్ని వేళలా తమవంతు సంపూర్ణ సహకారం అందించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని భీష్మ ఓం ప్రకాష్ తెలిపారు.

డ్రయినేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠాగోపాల్
- ముషీరాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శాస్త్రి నగర్, అడిక్ మెట్ డివిజన్ నమిత గ్రాండ్ అపార్ట్మెంట్ లైన్ లో రూ. 24 లక్షల వ్యయంతో డ్రయినేజీ పైప్ లైన్ పనులను ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అభివఅద్ధి పనులు జరుగుతున్నాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ముషీరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి సురేందర్, అరుణ్, ఎయిర్టెల్ రాజు, శివ ముదిరాజ్, ముచ్చ కుర్తి ప్రభాకర్, రవి యాదవ్, ప్రవీణ్ ముదిరాజ్, భాస్కర్, శ్యాంసుందర్, మాధవ్, అబ్బు బాయ్, ఖలీల్, టైగర్ శీను, సుబ్బారావు, అనురాధ, డాక్టర్ విజయలక్ష్మి, ప్రేమలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్ మాధవరావు లైన్‌లో వివిగిరి నగర్‌లో రూ. 67 లక్ష లతో నిర్మిస్తున్న నూతన వీడీసీసీ రోడ్డు పనులను గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా నాణ్య తతో నిర్మించాలని, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, బండారి



భారత్,లక్ష్మణ్ యాదవ్, సాయి కుమార్, సాయి కఅష్ణ యాదవ్, వీవీ గిరి నగర్ బస్తీ నాయకులు పాల్గొన్నారు.

'తొమ్మిదేండ్లుగా అక్రమ కేసులతో వేధించారు'



- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు తెలంగాణ ఉద్యోగ సంఘాల నేతల మొర

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిదేళ్లుగా తీవ్ర అణచివేత, అక్రమ కేసులతో వేధింపులకు గురయ్యామని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, మున్సిపల్ ఉద్యోగుల సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు తెలంగాణ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను సచివాలయంలో కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.తాజ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు గత తొమ్మిదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలు, అణచివేత, అక్రమ కేసుల బనాయింపు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అవలంభించిన వైఖరి పలు అంశాల పట్ల ఉప ముఖ్యమంత్రికి మొర పెట్టుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ అసోసియేషన్ కు చెందిన వివిధ గ్రేడ్ లోని గెజిటెడ్ ఉద్యోగులందరూ ఉద్యమంలో పాల్గొన్న విషయాన్ని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పలు సెక్షన్ల కింద తమపై క్రిమినల్ కేసులు పెట్టారని, గత ప్రభుత్వ హయాంలో ఒక ఫోన్ కాల్ చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వెంటనే జరిపించాలని కోరారు.అప్పటి వరకు ఆఫీస్ బేరర్లుగా ఉన్న వారి ఆదేశాలు అమలు పరచొద్దని, నూతన ప్రభుత్వానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని వారు పేర్కొన్నారు.ఇక నుంచి ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, జేఏసీలు ఎలా ఉండేవో అలాంటి వాటినే మళ్ళీ తయారు చేస్తామన్నారు.

లూయిస్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

- టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పీ.సాయిబాబా
- ఘనంగా లూలుస్ పుట్టినరోజు వేడుక

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంధులకు అక్షర ప్రదాత లూయిస్ 217వ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. అఖిల భారత వికలాంగుల సంక్షేమ సంస్థ జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వర్ అధ్యర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పీ.సాయిబాబా పాల్గన్నారు. లూయిస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. లూయిస్ బ్రెయిలీ అంధులుగా జన్మించిన వారికి మరో జన్మ ప్రసాదించారని కొనియాడారు. ఆయన జయంతిని ప్రభుత్వమే అధికారికంగా ఘనంగా నిర్వహించాలని సాయి బాబా డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు అంధులకు రూ. 3 వేలు, రూ. 4 వేల పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నా అది తాత్కాలిక ప్రయోజనాలేనని తెలిపారు. అంధులకు వృత్తిపరమైన విద్య అందించాలన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఆకాశానంటుతున్న ఈ రోజుల్లో కూడా ఇంకా



పాతకాల విధానాలతో ప్రభుత్వాలు నెట్టుకోస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా నూతన టెక్నాలజీని, నూతన విధానాలను ప్రవేశపెట్టి అంధులకు సరైన ఉపాధి కల్పించి, సమాజంలో గౌరవంగా జీవించే విధంగా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ కనీస భాధ్యత అన్నారు. అంధులకు ఆర్థికంగా, సామాజికంగా చేయూతనిచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, వీ.బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, నగు నగేష్, అఖిల భారత వికలాంగుల సంఘం అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రజక వృత్తిదాల సంఘం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదిప్ దూరి శెట్టి గురువారం ఆవి ష్కరించారు. అనంతరం బీసీ అధికారి (ఈడీ) జి. ఆశన్న క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్, ఆల్ ఇండియా ధోబి సంగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి.శంకర్ , హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చారగొండ వెంకటస్వామీ, మలియాల గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు అల్వాల బాబు పాల్గొన్నారు.
-నవతెలంగాణ-సిటీబ్యూరో



క్రీడలతోనే మానసికోల్లాసం..

- టీఎన్జీవోస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు
- ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) సారధ్యంలో జింఖానా గ్రౌండ్‌లో 'యెట్టం' సదానంద్ నాకౌట్ టోర్నమెంట్‌ను నిర్వహించింది. ఈ టోర్నమెంట్‌ను గురువారం తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. గౌరవ అతిథులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఫహీమ్ ఖురేషీ, డీపీఆర్వో భానుప్రసాద్, స్పోర్ట్స్ అధికారి ఎస్.సుధాకర్ రావు, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, సీమా ముజీబ్, జానకి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్‌కు 77 ఏండ్లు నిండాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిందని గుర్తుచేశారు. డాక్టర్ ముజీబ్, అతని బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు. టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా గత ఎనిమిదేండ్లుగా క్రీడలు నిర్వహిస్తున్నందుకు



ముజీబ్‌ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ దీనిని కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ ముఖ్య అతిథులందరికీ కృతజ్ఞతలు చెబుతూ.. క్రికెట్ పోటీల్లో పాల్గనేందుకు ఉద్యోగులకు అనుమతి ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొత్తం (26) టీమ్స్‌తో నాకౌట్ పద్దతిలో ఈ క్రికెట్ మ్యాచ్‌లు ఈనెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరగనున్నాయి. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు 10,11 తేదీల్లో ఎల్బీస్టేడియంలో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్, కోశాధికారి జె.బాల్‌రాజ్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఒమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, ఎం.ఎ.ముజీబ్, ఈ.నరేశ కుమార్, సుజాత, హాలిద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, బోలిగిద్ద శంకర్, ఖాలీద్ అహ్మద్, శ్రీధర్, మఖిమ్ ఖురేషి, అసదుద్దీన్ హుస్సేని, మహమ్మద్ వహీద్ ముస్తఫా, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గన్నారు.

టీఎస్‌సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు, కార్యదర్శి సత్య నారాయణ ఆధ్వర్యంలో హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎస్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా టేబుల్ క్యాలెండర్ - 2024 ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నరేం దర్ రావు, కార్యదర్శి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు. శ్యాంసుందర్, అశోక్ రెడ్డి, అసోసి యేట్ అధ్యక్షులు మహేందర్ అర్గనై సింగ్ సెక్రటరీ - శ్రీనివాస్, ఈసీ సభ్యులు ఆనంద్, సురేష్, బాలరాజ్, సుదర్శన్, ప్రసాద్, యేసుపాదం, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న మాజీ మంత్రి సి కృష్ణయాదవ్, నల్లకుంట కార్పొరేటర్ వై అమృత, నాయకులు బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా బాధ్యతలు చేపట్టిన రమేష్ రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనె ప్రదీప్ రావు తదితర నాయకులు.
నవతెలంగాణ-అంబర్‌పేట



నాణ్యత ప్రమాణాలు పాటించాలి



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- రూ.29.50 లక్షలతో డ్రయినేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సదరు కాంట్రాక్టర్లకు సూచించారు. గురువారం గోల్నాక డివిజన్ గోవింద్ నగర్ లో రూ.29.50 లక్షల వ్యయంతో నూతన డ్రయినేజీ పైప్ లైన్ పనులకు కార్పొరేటర్ దూసరి లావ ణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థాని క బస్తీ కమిటీ సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింగ్ యాదవ్,జగ్గు యాదవ్, సురేష్ గౌడ్,అర్కే బాబు, నర్సింగ్ యాదవ్,రాము, జనార్ధన్,లక్ష్మణ్ గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో ప్రాణాలు పోగొట్టుకుంటున్న యువత

- మైనర్ డ్రైవింగ్ వద్దు.. ఏసీపీ శంకర్ రాజు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో యువకులు ప్రాణాలు పోగొట్టుకుం టున్నారని ఏసీపీ జీ.శంకర్‌రాజు తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని ఎన్‌సీసీ మహిళా కళాశాలలో ట్రాఫిక్ నిబంధలపై ఏర్పా టు చేసిన అవగాహన సదస్సులో శంకర్ రాజు మాట్లాడారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ట్రాఫిక్ నిబంధనలపై అవ గాహన పెంచుకోవాలన్నారు. పెద్దఅయిన తర్వాత వాటిని పాటించాలన్నారు. విద్యార్థులు రహదారులపై క్రమ శిక్షణగా వ్యవహరించాలన్నారు. రోడ్డుదాటే సమ యంలో ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలో అవగా హన కల్పించారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లి



క్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదన్నారు. మైనర్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిస్తే రూ. 5000 వరకు చలాన్‌తోపాటు మూడు నెలల జైలు శిక్ష పడుతుందన్నారు. సమాజంలో జరిగే నేరాలపట్ల పౌరులు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులను, గురువులను పూజిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మొహమ్మద్ ఆదిల్, కానిస్టేబుల్ సిద్దూతోపాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, కాళాశాల యాజమాన్యలు, దాదాపు 350 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లోని బిల్లులను విడుదల చేయాలి

- సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ
- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలోని సోషల్, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత అయిదు నెలలుగా పెండింగ్‌లో వున్న రూ.5,485 కోట్ల మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. అదే విధంగా విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. చలి తీవ్రత రోజురోజుకు పెరు గుతున్నందున విద్యార్థులు చాలా ఇబ్బందులు పడు తున్నారని, తక్షణమే ప్రభుత్వం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు. సంక్షేమ హాస్టళ్లు చాలా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని గుర్తుచేశారు. గత ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేసిందేమి లేదని, ఈ ప్రభుత్వమైన విద్యార్థులకు, సంక్షేమ హాస్టల్ విద్యా ర్థులకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం వాగ్దానాలతో సర్దిపెట్టకుండా హామీల అమలుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు లెనిన్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, సహన, అనిల పాల్గొన్నారు.

ఉద్యోగులు విధి నిర్వహణలో శ్రద్ధతో పనిచేయాలి

- బాధ్యతలు విస్మరిస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు
- ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్
- హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ స్పోర్ట్ మీట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అందరూ ఉద్యోగులు అందరూ విధి నిర్వహణలో చాలా శ్రద్ధగా పనిచేయాలని, పనిలో చాలా బాధ్యతగా, కఠినంగా ఉండాలని.. బాధ్యతలు విస్మరిస్తే ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకుం టుం దని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ అన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) సారధ్యం లో జింఖానా గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 'యెట్టం' సదా నంద్ నాకౌట్ టోర్నమెంట్‌ను గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ.. క్రీడాకారులుగా ఉన్న మీరంతా సహచర ఉద్యోగి యెట్టెం సదానందం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ జరుపుకోవడం చాలా సంతోషక రమైన విషయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా సామాన్య ప్రజలకు చెందిన అంశాలలో ఎక్కడ ఇబ్బంది పెట్టకుండా ఉండాలన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ 75 ఏండ్లు పూర్తి చేసుకుందని, దాని గౌరవం పెంచాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావా లన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దాదాపు 20 స్పోర్ట్స్ విభాగాల్లో 40 శాఖల అధికారులు పాల్గొనడం.. గత తొమ్మిదేండ్లుగా ఇది నిర్వహించడం చాలా సంతోషకరమని, దీనిని ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. స్పోర్ట్స్ ద్వారా మానసికొల్లాసం.. ఆరోగ్యమూ బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోలు అందరూ పాలుపంచుకోవడం చాలా సంతోషకరమని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను సాధిస్తూ.. ఒక రోల్ మోడల్‌గా జిల్లాను ఆదర్శంగా నిలవాలని భావిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి సుధాకర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, వారి కార్యవర్గం, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్, సూరారం రాజీవ్ గృహకల్ప అధ్యక్షులు శివాగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ డివిజన్ యువ నేత, కార్పొరేటర్ తనయుడు సోమ శేఖర్ రెడ్డి పాల్గొని స్థానిక నాయకులు, మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్సీ శంభీపూర్ తన సొంత నిధులతో తయారు చేయించిన చేతి సంచులను డివిజన్ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి... డివిజన్ ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని.. ముఖ్యంగా ప్లాస్టిక్ సంచులకు బదులు వస్త్రాలతో తయారుచేసిన సంచులను వినియోగించాలని ప్రతిజ్ఞ చేయాలని పిలుపు నిచ్చారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా అధ్యక్షురాలు మంగ, మహిళలు, పార్టీ బస్తీ నాయకులు, కమిటీ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు



మహిళా సాధికారిక సంస్థ అభయ అసోసియేషన్ 15 రోజుల పాటు నిర్వహించిన పారిశ్రామిక వ్యక్తుల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ గురువారం ముగిసిందని అధ్యక్షులు ధేరం ఉష కతగనాథులు తెలిపారు. ఎస్బీఐ డీజీఎం ప్రభావతి, సిడ్బీ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్ శివకుమార్ పాల్గొన్నారు. 15 రోజులపాటు జరిగిన ఈ ప్రదర్శనలో పాల్గొన్నవారు తయారు చెసినా ఉత్పత్తులను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అభయ కార్యదర్శి సుచిత్రారెడ్డి, జాయింట్ సెక్రెటరీ తులసి, పీఆర్ డైరెక్టర్ భాను, ట్రైనర్లు షకీలా, శిరిదినాథ్ పాల్గొన్నారు. వ్యవస్థాపకతను ప్రోత్సహించదానికి చిన్న వ్యాపారాలకు మద్దతు ఇవ్వదానికి కట్టుబడి ఉందని... ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భాగస్వాములు సిడ్బీ, శిక్షకులు, వాలంటీర్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నవతెలంగాణ-కాప్రా



ఆర్‌బీఎస్‌కే టీమ్‌ల పని తీరుపై సమీక్ష

నవతెలంగాణ-సీటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి జోన్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారితో పాటు డాక్టర్ టి. రఘునాథ్ స్వామి, డాక్టర్ ఎస్ డి రామ్ కుమార్ గురువారం కలెక్టరేట్‌లో డీఎం అండ్ హెచ్ఓ ఆఫీసులో జరిగిన సమావేశంలో డాక్టర్ సరస్వతి, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్ టీమ్‌ల పనితీరుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్య పరీక్షలకు అంకితమైన బృందాలను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు సాధారణ ఆరోగ్య తనిఖీలు, అవసరమైన జోక్యాలను నిర్వహించడానికి అధికారులు ముందస్తు జోక్య సేవల ఆదేశాలు అందించారు. ఇద్దరు అధికారులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం సాధించిన పురోగతి గురించి నివేదికలను ధ్రువీకరించారు క్రమబద్ధమైన, యువ జనాభా శ్రేయస్సు కోసం పిల్లలకు అందించే ఆరోగ్య సంరక్షణ సేవల మొత్తం ప్రభావాన్ని మెరుగుపరచడానికి శుద్ధి చేసే వ్యూహాలపై కింది అంశాలపై ఆదేశాలు ఇచ్చారు.

ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించడం : లోపాలు, వైకల్యాలు, వ్యాధులు, అభివృద్ధిలో జాప్యాలతో సహా వివిధ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడానికి పిల్లలకు రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు.

లోపం గుర్తింపు : రక్తహీనత, విటమిన్ లోపాలు, ఇతర సూక్ష్మపోషక లోపాల వంటి పోషకాహార లోపాల కోసం స్క్రీనింగ్, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, జీర్ణశయాంతర సమస్యలు, చర్మ పరిస్థితులు, ఇతర సాంక్రమిక వ్యాధులు వంటి సాధారణ బాల్య వ్యాధులను గుర్తించడం, నిర్వహించడం, మేధో వైకల్యాలు, ఆటిజం స్పెక్ట్రమ్ రుగ్మతలు, అభ్యాస ఇబ్బందులతో సహా అభివృద్ధి ఆలస్యం, వైకల్యాలు, రుగ్మతలను అంచనా వేయడం నిర్వహించడం. ప్రారంభ జోక్యం, తగిన చికిత్సను సులభతరం చేయడానికి పిల్లలలో దృష్టి, వినికిడి లోపాల కోసం స్క్రీనింగ్, మానసిక ఆరోగ్య స్క్రీనింగ్‌లను ప్రారంభించడం, భావోద్వేగ, ప్రవర్తనా సమస్య లకు మద్దతును అందించడం, టీకా-నివారించగల వ్యాధులను నివారిం చడానికి పిల్లలలో సకాలంలో టీకాలు, ఇమ్యునైజేషన్ కవరేజీని నిర్ధారించడం.

వైద్య జోక్యాలు : గుర్తించిన ఆరోగ్య సమస్యలకు అవసరమైన వైద్య జోక్యాలు, చికిత్సలు లేదా రిఫరల్‌లను అందించడం.

ఫాలో-అప్‌లు : కొనసాగుతున్న వైద్య సంరక్షణ అవసరమయ్యే పిల్లల ఆరోగ్య పురోగతిని పర్యవేక్షించడం, తదుపరి సంరక్షణను నిర్ధారించడం.

ఆరోగ్య విద్య : నివారణ ఆరోగ్య చర్యలు, సరైన పోషకాహారం, పరిశుభ్రత పద్ధతులు, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు, సంఘాలకు అవగాహన కల్పించండి.

కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి
- ఐద్వా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ-కాప్రా

కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఈసీఐఎల్ కమలానగర్ సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం ఐద్వా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశానికి మొదటి పంతులమ్మ అనే విషయాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు చదువు నేర్పించిన మొదటి ఉపాధ్యాయురాలు అన్నారు. మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కార దిశగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఐద్వా ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ సెంటర్లు నడుపుతున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు ప్రతీ మహిళకి అందేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని, ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలు కావాలని, పొదుపు గ్రూపుల సమస్యలు పరిష్కరించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం చేయాలని, రేషన్ సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని కోరారు. మహిళలు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యపై పోరాటాలు చేస్తామని తెలియజేశారు. ప్రతీ మహిళ ఐక్యతతో మహిళా సంఘంలో సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సృజన, ఎం వినోద, కోశాధికారి సఫియా, ఉపాధ్యక్షులు పి.మంగ, నాయకురాళ్లు శార ద, ఆర్ స్వాతి, ఎం.విజయలక్ష్మి, నసీమా, విజయ, భాను, నాగమణి, సునంద, మనీ తదితరులు పాల్గొన్నారు.





చిలుకానగర్ వార్డు కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-ఉప్పల్

వార్డు కార్యాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి కార్పొరేటర్‌లు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయ మొదటి అంతస్తును మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ గీతతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మేయర్, గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ డివిజన్‌లలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ దృష్టికి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు శాంతి సాయిజన్ శేఖర్, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు తడురి శ్రీనివాస్, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గోలురి అంజన్న, గంధం జోష్ణ నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, కొండల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ , సీనియర్ నాయకులు పితల్ నరేష్ , నరసింహ, డివిజన్ ముఖ్య నాయకులు ,మహిళా నాయకురాళ్లు , పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకార అందించి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఆశావర్కర్ల ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాథమిక కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలు, సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారికి హామీ నిచ్చారు. వైద్యాధికారి డాక్టర్ సౌందర్య లత, సూపర్వైజర్స్ భోగ ప్రకాష్, గొంగడయ్య, కరుణాదేవి, యాదమ్మ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

కాప్రా : మైనార్టీల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ ఇన్‌చార్జ్ బద్రుద్దీన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన గెలుపునకు కృషిచేసిన మైనార్టీలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివద్ధి కోసమే తాను ముందుకు సాగుతున్నట్టు ఆయన తెలిపారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన మైనార్టీ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



ప్రజల కోసమే ప్రజా పాలన



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజల కోసమే ప్రజా పాలనలో దరఖాస్తు స్వీకరిస్తున్నట్టు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా నాగారం మున్సిపాలిటీలోని 14 వ వార్డులోని రామకృష్ణ నగర్ పార్కు ,15 వ వార్డులోని ఈస్ట్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్ , 20 వ వార్డ్ లోని గోపికృష్ణ కాలనీ మేదరి సంక్షేమ సంఘం నందు ప్రజా పాలన సభ నిర్వహించారు. ఈ సభలో చైర్మెన్ మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులు అందజేసేందుకు ఈ నెల 6వ తేదీ వరకు ప్రతీ ఒక్క వార్డు కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ఇప్పటి వరకు నాగారం మున్సిపాలిటీలో ఐదు గ్యారంటీల కోసం 7926 దరఖాస్తులను ,ఇతర దరఖాస్తులు 2482 చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారు మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ , రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నమరాజు సుమిత్ర , మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



'ఆర్టీసీ బస్సు సమయాల్లో మార్పు చేయాలి'

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కోసం ఆర్టీసీ బస్సు సమయాల్లో మార్పు చేయాలని కోరుతూ యువ నాయకుడు దేశం నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ డిపో నుంచి సాయంత్రం 4.20గంటలకు బస్సు స్టార్ట్ అయ్యి 4.40 గంటలకు రాజబొల్లారం మేడిసిటీ చౌరస్తాకు చేరుకుంటుందని అన్నారు .దీనివల్ల విద్యార్థులు సమయానికి బస్సు అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సాయంత్రం 5గంటలకు బస్సు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్ ముదిరాజ్ నర్సింగరావు పాల్గొన్నారు.



సాయిబాబా మందిరం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఉప్పల్

చిలుకానగర్ డివిజన్‌లోని ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో నూతన క్యాలెండర్‌ను ముఖ్య అతిథులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌లు ఆవిష్కరించారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం శాంతి సాయిజన్ శేఖర్, ప్రభుదాస్, పొన్నాల దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తాడూరి శ్రీనివాస్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజన్న, గంధం జోష్ణ నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పాలే నర్సింగ్ రావు కొండలరెడ్డి, కోరుకొండ జగన్, పిట్టల నరేష్, సాయిబాబా టెంపుల్ అసోసియేషన్ సభ్యులు మధుకర్ రెడ్డి, వేణుగోపాల్ మాణిక్ ప్రభు, భాస్కర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తూ ఆటో డ్రైవర్ల నిరసన



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఆటో డ్రైవర్లు భిక్షటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. భారతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆటో విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపుమేరకు గురువారం ఆ సంఘానికి చెందిన ఆటో డ్రైవర్లు ఆర్టీసీ బస్సుల్లో,దుకాణాల్లో బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. బీఆర్టీయూ ఆటో యూనియన్ మున్సిపల్ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్ల బతుకుతెరువు కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోల్లో ఎక్కేవారు లేక ఈఎంఐలు కట్టుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని అన్నారు. కుటుంబాన్ని నడపడం కూడా కష్టంగా మారిందని అవేదన వెళ్లిబుచ్చారు.తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆటో డ్రైవర్లు శ్రీనివాస్, ఆంజనేయులు, నర్సింహ, కుమార్, సత్య నారాయణ,గాయస శ్రీనివాస్, నాగరాజు, తిరుమల్లేష్, శ్యామ్, దశరథ, పరశురాం పాల్గొన్నారు.



పౌరసరఫరాల గోదాములో అదనపు కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ-కీసర

మేడ్చల్ జిల్లా పరిధిలోని కీసర లోని ఏఎంసీ నిర్వహిస్తున్న పౌరసరఫరాల సంస్థ గోదాంలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ డి . విజయేందర్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. గోదాంలోని బియ్యం ,ఇతర సామగ్రి నిల్వలను దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాం ఇన్‌చార్జ్ లకు 100% శాతం తూకం వేస్తూ నిర్ణిత సమయానికి సరుకులను చౌకధరల దుకాణాలకు సరఫరా చేయాల్సిందిగా సూచించారు. ఆ సమయానికి ఆ గోదాంలో ఉన్న చౌకధరల దుకాణాల డీలర్లను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా లబ్దిదారులకు సరుకులు నిర్ణిత సమయంలో అందేలా చూడాలని చౌకధరల దుకాణాల డీలర్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్‌తో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. రాజేందర్ ,కీసర మండల తహసీల్దారు యు. అశోక్ కుమార్ ఉన్నారు.

సుపరిపాలన కోసం ప్రజాపాలన దోహదం



- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

రాష్ట్రంలో సుపరిపాలన, సంక్షేమం కోసం ప్రజాపాలన దోహదపడుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దేమర్రి, మూడుచింతలపల్లి గ్రామాల్లో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క పేదవాడి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. సంపన్న రాష్ట్రం కేసీఆర్ పాలనలో అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, సంక్షోభంలో ఉన్న తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో తిరిగి అభివృద్ధి చేసి సంక్షేమం వైపుగా నడిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వత్సలా దేవి, తహసీల్దార్ వాణి రెడ్డి, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు జాము రవి, యాంజల అనురాధ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రాజిగాళ్ల నవీన్ కుమార్, వేణుగోపాల్ రావు, రాంజేంద్ర ప్రసాద్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, నాయకులు దోసకాయల వెంకటేష్, బస్వారెడ్డి, విష్ణు గౌడ్, బండి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాటం చేసే పత్రిక నవతెలంగాణ



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి
- నాగారం మున్సిపల్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కీసర

ప్రజల పక్షాన పోరాటం చేసే పత్రిక నవతెలంగాణ అని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను చైర్మెన్ ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేసేందుకు నవతెలంగాణ పత్రిక నిరంతరం పని చేస్తున్న దన్నారు. ప్రజల కోసం.. వారి కష్టాల కోసం ప్రభుత్వం దృష్టికి పోతున్న నవతెలంగాణ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నవతెలంగాణ విలేకరి బి.యా దగిరి , కాప్రా జోన్ ఇన్‌చార్జి రవి , నాగారం మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.మల్లేష్ యాదవ్ , బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ గండి అంజయ్య గౌడ్ ,కోఆప్షన్ సభ్యులు క్యాసారం అశోక్ గౌడ్ ,షఫీ ,బీఆర్ఎస్ యువ నాయకులు కౌకుంట్ల రాహుల్ రెడ్డి , వమాన్ , బందెలా పరమేష్ ,మీసాల భాస్కర్ ,మంచాల నర్సింగ్ రావు ,తదితరులు పాల్గొన్నారు.





మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి క్షేత్ర తీర్థ ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతల శోభయాత్రను గురువారం డప్పు చప్పుళ్లతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగించి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు నీళ్లతో చాకలి పెట్టి, కొబ్బరి కాయలు కొట్టి హారతులు ఇచ్చి స్వాగతం చెబుతూ అక్షింతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబు యాదవ్, వార్డు సభ్యుడు శ్రీకాంత్,మాజీ రైతు సొసైటీ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి,కృష్ణప్రియ మల్లారెడ్డి,యువ నాయకుడు సామిత్ రెడ్డి,ట్రస్ట్ సభ్యులు బి.మల్లారెడ్డి, గౌతమ్, నాగార్జున్ రెడ్డి, శ్రీమాన్,భాగిరెడ్డి,భాను,పంబాల రమేష్,పరమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ- మేడ్చల్

'మేడ్చల్‌లోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి గురువారం మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో హెచ్ఎండీఏ, స్థానిక మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన 9 అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలోని మర్రి రాజీరెడ్డి కాలనీలోని సర్వే నంబర్ 96,లోటస్ ఎంక్లేవ్ లోని సర్వే నంబర్ 292లో కొందరు ప్రయివేటు వ్యక్తులు పార్కు స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. హెచ్ఎండీఎ,మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకొని పార్కు స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కానుకంటి వంశీ వంజరి పాల్గొన్నారు.

నిమ్స్‌ను సందర్శించిన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి



నవతెలంగాణ-సీటీబ్యూరో
పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిని త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి టి.అమర్నాథ్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ విభాగం సీనియర్ వైద్యులు సాయిసతీశ్, జనరల్ మెడిసిన్ సీనియర్ వైద్యులు నాగేశ్వర రావు, శెట్టి, పల్మనాలాజీ సీనియర్ వైద్యులు పరంజ్యోతి ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య బృందం సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తి నిమ్స్ డైరెక్టర్ బీరప్పని కలిసి నిమ్స్‌లో అందుతున్న సేవలను ఆరా తీశారు. నిమ్స్‌లో పేద రోగులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
అల్వాల్‌లో ప్రజల వద్దకు పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ నెల 6 వ తేది వరకు మాత్రమే గడువు ఉండటంతో ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దరఖాస్తుదారులు క్యూలో నిలబడి అభయహస్తం దరఖాస్తులను అధికారులకు సమ ర్పించారు. మిగిలిన రెండు రోజులు గడువును ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులకు తోడుగా గ్రూపు సంఘాల సభ్యులు తమ వంతు సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి యువత స్వయం ఉపాధితో ఎదగాలి



- **కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్**

నవతెలంగాణ-బాలానగర్
నేటి యువత స్వయం ఉపాధితో ఎదగాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లో గురువారం చంద్రకాంత్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మెన్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, టీపీసీసీ మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొండకింది పుష్పారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మెన్ మదన్ మోహన్, మాజీ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షులు శేరిసతీష్ రెడ్డి, జెట్టి సునిల్ కుమార్, గుడెపు నాగరాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, డివిజన్ జీఎస్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సంక్షేమ సంఘం నాయకులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ ఉమాదేవి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.సమ్మయ్య యాదవ్, కూరపాటి కరుణాకర్ రాజుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను ఆయన కార్యాలయంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు పొడిచేటి రాములు గౌడ్, చందర్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు నవాబ్ పాషా, మురళీకృష్ణ, పాల్గొన్న వారిలో ఉన్నారు.

మల్కాజిగిరి జిల్లా కోర్టుకు శంకుస్థాపన



నవతెలంగాణ-సిటీబ్యూరో
మల్కాజిగిరి జిల్లా కోర్టు శంకుస్థాపన కార్యక్రమం గురువారం మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూధన్ రావు చేతుల మీదుగా నిర్వహించారు. ఐదు ఎకరాల స్థలంలో రూ. 90 కోట్ల వ్యయంతో 2 లక్షల 62 చదరపు అడుగులలో కోర్టు కాంప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టినట్టు బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రామచంద్రా రెడ్డి తెలియజేశారు. 18 నెలల సమయంలో ఈ బిల్డింగ్ పనులు పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రఘునాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజ, ఫస్ట్ జూనియర్ జడ్జి అరుణ్ తేజ్, థర్డ్ జూనియర్ సీనియర్ జడ్జి చిరాగ్ మెహతా, డైట్ కాలేజ్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామచంద్రా రెడ్డి, జనరల్ సెక్రటరీ రాజు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కిరిట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



- **కార్పొరేటర్ కొలుకుల జగన్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
విద్యార్థులు చిన్ననాటి నుంచే కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తుతో రాణిస్తారని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జగద్గిరిగుట్ట డివిజన్ భగత్ సింగ్ మార్గ్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమ నాయకులు శంభీపూర్ రాజు పాత్ర కీలకమని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నిర్వహించిన ఉద్యమాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఓరుగంటి కృష్ణ గౌడ్, వేణు యాదవ్, దూడల పాపయ్య గౌడ్, గూడ సంతోష్, విట్టల్ ముదిరాజ్, హాజీ, గూడ సత్యరాజు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ కళాశాలలో బ్రిందావన్ నాట్యోత్సవం



నవతెలంగాణ-దుండిగల్
మైసమ్మ గూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం టాప్స్ సొల్యూషన్ ఆధ్వర్యంలో బ్రిందావన్ నాట్యోత్సవం 2024 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు కళల యొక్క విశిష్టతను తెలుపుతూ నాట్యం చేశారు. అనంతరం ఆకాంక్ష కళాక్షేత్ర ఫౌండేషన్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ చెన్నై, ఎం.శోభన సదా గోపాల్, జవహర్ నవోదయ విశ్వవిద్యాలయం మాజీ సంగీత విభాగ టీచర్, మీరా శేషాద్రి సాధన డాన్స్ డైరెక్టర్ వీరేంద్ర స్కూల్ ఆఫ్ లర్నింగ్, కుమారి అపర్ణ సుందరం ఫౌండర్ డైరెక్టర్ ఆఫ్ ఉపాసన కళా అంబాల ,క్రిష్ణగిరి, బి అవిన్, ఫౌండర్ డైరెక్టర్ ఆఫ్ టాప్స్ సొల్యూషన్స్ కళాకారులు నాట్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టి వి రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పిఆర్వో రవి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాన-దుండిగల్
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడు, యువ నాయకుడు అయిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద రానున్న రోజుల్లో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీర్వాదం, మీలాంటి గొప్ప వ్యక్తుల మద్దతు ఉంటే నియోజవర్గ అభివృద్ధి మరింత వేగవం తంగా జరుగుతుందన్నారు. అనంతరం హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సభ్యులు కశ్మీర్ - కన్యాకుమారి వరకు దాదాపు 3,800 కిలోమీటర్ల రైడ్ ను పూర్తి చేసుకున్న సందర్భంగా కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ఫౌండర్ రవీందర్ నందనూరి, కశ్మీర్ - కన్యాకుమారి టీమ్ మెంబెర్స్ వై.రవీందర్ రెడ్డి, సురేష్ బాబు, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ కోర్ మెంబర్ భీమ్ సింగ్, సభ్యులు భాస్కర్, బాల్ రాజ్ యాదవ్, కౌన్సిలర్ సాయి యాదవ్, గ్రూప్ సభ్యులు రవీందర్, భీమ్ సింగ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాస్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల డివిజన్ కు చెందిన పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌నుం కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడంతో పాటు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సీ కో-ఆప్షన్ సభ్యులు వాణి, 132 డివిజన్ పాస్టర్ సంఘం అధ్యక్షులు స్మిత్ బాబు, పాస్టర్లు జాషువా, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతీ ఒక్కరికి న్యాయం



- **కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బేగంపేట అల్లాపూర్ డివిజన్‌లో ఆయన పాల్గొని ప్రజల ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు సహకరిస్తున్నారా లేదా అని పలువురు మహిళలను అడిగి ఆరా తీశారు. బేగంపేటలోని కొంతమంది భూదందాలు చేస్తున్నారని అదేవిధంగా కూల్చివేయిస్తున్నారని బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన ఎంతటి వారు అయినా సరే పేదల ఇండ్లు కూల్చివేస్తే సహించేది లేదని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. బెదిరింపులకు పాల్పడితే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. అల్లాపూర్ డివిజన్‌లో ప్రజా పాలనలో ఇప్పటి వరకి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నా రు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు వచ్చే విధంగా చూడాలని కిందిస్థాయి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగంపేట్ రమేష్, కొప్పి శెట్టి దినేష్ కుమార్, సతీష్ రెడ్డి, విఠల్ రెడ్డి, నరసింహ యాదవ్, సాంబశివరావు, తోచర్, నేతలు తదితరులు పాల్గొన్నారు.

సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిని కలిసిన కొలన్



నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన అభ్యర్థి కొలన్ హన్మంత రెడ్డి గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిని కలిశాడు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి కైవసం చేసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

గాంధీనగర్‌లో పార్క్ స్థలాన్ని కాపాడండి



- **సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ పారిశ్రామిక వాడలోని పారిశ్రామిక కార్యాలయం పక్కన గల వాటర్ ట్యాంక్, పార్క్ స్థలాన్ని కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ అధికారులను కోరారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, మేనేజర్ సుధాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు గిరి నగర్ మాజీ కౌన్సిలర్ పి.నర్సయ్యలు మాట్లాడుతూ గాంధీ నగర్ పారిశ్రామిక వాడగా ఏర్పాటు చేసినప్పుడు అప్పటి ప్రభుత్వం కార్మికుల,యాజమాన్యాల సౌకర్యార్థం కోసం పార్క్, వాటర్ ట్యాంక్, పోస్ట్ ఆఫీస్, బ్యాంక్‌ల కొరకు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. కానీ అధికారుల అలసత్వం, ముందు చూపులేక పోవడం వల్ల నేడు ఆ స్థలాలు ఇతరుల పాపాల పాలయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా ఉన్న స్థలాలను ఇతరులకు అమ్మకుండా కార్మికుల సౌకర్యార్థం కాపాడాలని కోరారు. అలాగే పరిశ్రమల కోసం నాడు ప్రభుత్వాలు రాయితితో స్థలాలను ఇస్తే నేడు ఆ భూములను కమర్షియల్ కోసం వాడుకోవడం, అక్కడ పనిచేసిన కార్మికులను రోడ్డు పై వెయ్యడం అన్యాయమని అందులో కార్మికులకు కూడా వాటా ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు సంతోష్, సీపీఐ శాఖ కార్యదర్శి యాకుబ్, స్థానిక సీపీఐ నాయకులు చందు, ఇమామ్, బాల్ రెడ్డి, తిరుపతి, అంజి రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
అల్వాల్ రాంనగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు మున్సిపల్ మాజీ అధి కారులు రామకృష్ణారావు, ఆయన తనయుడు శశిధర్, ఉష దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మమ్మ, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జన్మదినం సందర్భంగా బ్లాంకెట్లు పంపిణీ



నవతెలంగాణ-దుండిగల్
రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప కుకు చెందిన అనివేణి రమేష్(మెడికల్ రమేష్ ఆధ్వర్యంలో గురువారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండి మైసమ్మ సమీపంలో గల పల్లవి ఆశ్రమంలో మానసిక వృద్ధులు, బాలికలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినం పురస్కరించుకొని అనాథాశ్రమంలో వారికి బ్లాంకెట్లు పంపిణీ చేశారు. వారి సమక్షంలో అలివేణి రమేష్ భారీ కేక్ కట్ చేసి అనాథలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల పట్ల ఎంతో ఔదార్యంతో సహాయ సహకారాలు అందించే ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి సంవత్సరం ఆయన జన్మదిన సందర్భంగా పేద ప్రజలకు తన వంతు సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీదేవి పాటు చిన్నయ్య శ్రీనివాస్, వెంకటేష్, మల్లేష్, స్వామి, సాగర్, వినయ్, నరేష్, వసంత్ శేఖర్ , రాధాకృష్ణ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్, షాపూర్ నగర్ లోని హనుమాన్ మందిరంలో గురువారం అయ్యప్ప స్వాముల ఏర్పాటు చేసిన ఇరుముడి పూజలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రావుల పృధ్వీ, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్, మురళీకృష్ణ, వినీత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
నవతెలంగాణ - 2024 క్యాలెండర్‌ను మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేట్ కార్యాలయంలోని తన నివాసంలో గురువారం డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ వాస్తవాన్ని ఉన్నది ఉన్నట్టుగా నిక్కచ్చితంగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని అన్నారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముం దుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగా ణ పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. గత ఏడాది మంచి చెడులను మరచి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, స్థానిక రిపోర్టర్ వినోద్, స్థానికులు పాల్గొన్నారు.

ఓయూలో లూయిస్ బ్రెయిలీ జయంతి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ వికలాంగుల హక్కుల సమితి ఆధ్వర్యంలో గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట అందుల జీవితాల్లో అక్షర వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవాలు కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీవీహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాణాల వెంకటయ్య, టీవీహెచ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం వెంకన్న పాల్గొని దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని మనందరం కలిసికట్టుగా పోరాటం చేసి హక్కులు సాధించుకుంటామన్నారు.

పరమేశ్వర్‌రెడ్డికి ధర్మా శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జీ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డిని గురువారం హబ్సిగూడ డివిజన్ నాయకులు అధ్యక్షులు విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా) కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వాసు నాయక్, చింతల బాబు, రాజన్న, రాఘవేంద్ర ప్రసాద్, వెంకటేష్, హబ్సిగూడ సెక్ర టరీ షబ్బీర్, ధర్మరాజు గణేష్ పాల్గొన్నారు.

జ్వాల్లానా మృతికి కారణమైన హబ్సిగూడ జాన్సన్ గ్రామర్

స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

ఆందోళన.. అరెస్ట్ చేసిన పోలీసులు





నవ తెలంగాణ-ఓయూ:

గురువారం 8 గంటల సమయంలో హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8లో జాన్సన్ గ్రామర్ స్కూల్ బస్సు జ్వాల్లానా పైకి దూసుకుపోవడంతో మరణించింది. డ్రైవర్ నిర్లక్ష్యం వలన జ్వాల్లానా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలుసు కున్న ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు హబ్సిగూడ జాన్సన్ గ్రామర్ స్కూల్ ఎదుట వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడితే పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థి సంఘ నాయకులను పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించి ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టయినా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్, పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు, ఏ.ఐ.ఎస్.ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కార్యదర్శి ఎం.డి అన్వర్ మాట్లాడుతూ జాన్సన్ గ్రామర్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో మరణించిన జ్వాల్లానా కుటుంబానికి రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉచిత విద్యను అందించాలని, జాన్సన్ గ్రామర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. స్కూలు బస్సులన్ని టికీ ఫిట్నెస్‌లు ఉన్నాయా లేవా చూసుకొని ఫిట్నెస్ లేని బస్సులను రద్దు చేయాలని, లైసెన్స్ కలిగిన డ్రైవర్లను మాత్రమే స్కూల్ బస్సులకు డ్రైవర్లుగా నియమించాలని, బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ యాజ మాన్యం మొండి వైఖరి నశించాలని, ప్రాణాలతో చెలగాట మాడుతున్న జాన్సన్ గ్రామర్ స్కూల్‌ను రద్దు చేయాల న్నారు. ఆర్టీవో అధికారులు తక్షణమే బస్సుల పర్యవేక్షణను చేపట్టి ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు జాన్సన్ గ్రామర్ స్కూల్ గుర్తింపు రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి, అరుణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామావు, మనీష్, నిఖిల్.. పీడీఎస్‌యు నాయకులు తీగల శ్యామ్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

జ్వాల్లానా కుటుంబానికి నాయం చేయాలని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఎదుట వివిధ ఓయూ విద్యార్థి సంఘాల, ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో ఏబీవీపీ ధర్నా నిర్వహించారు. వారిని పోలీసులు అరెస్ట్ చేసి ఓయూ పీఎస్ కు తరలించారు. విద్యార్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్న సందర్భంగా స్కూల్ ఎదుట ఓయూ ఏసీపీ సైదయ్య ఆధ్వర్యంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓయూలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో గురువారం మాజీమంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.9 సంవత్సరాలు నుండి అబద్ధాలు మాట్లాడి మూసీ నదిలాగా మారిపోయిన కేటీఆర్ నోటికి ఓయూలో చెప్పుల దండ వేసి బొమ్మ దగ్ధం చేశారు. ఏదైతే తొమ్మిది సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిరుద్యోగులను మోసం చేసి పదవులు అనుభవించి అక్రమంగా అవినీతితో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న కెసిఆర్ కుటుంబం అని తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. కేటీఆర్ నిన్న కాంగ్రెస్ మేనిఫెస్టోను 420 అని సంబోధించడం చాలా సిగ్గుచేటు దౌర్భాగ్యం, ఇదే ధోరణి కొనసాగిస్తే రాబోయే రోజుల్లో భౌతిక దాడులకు కూడా వెనకాడమని హెచ్చరించారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ఓయూకు వచ్చి ఇదే మాట చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి గడిల పాలనను కొనసాగించిన కెసిఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించిన వారి వైఖరిలో మార్పు రాకపోవడం సిగ్గుచేటన్నారు. కేటీఆర్ నీకు దమ్ము ధైర్యం ఉంటే మీ కుటుంబ ఆస్తుల పైన శ్వేత పత్రం విడుదల చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మానిఫెస్టో అంటే తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల భగవద్గీత, బైబిల్, కురాన్, లాంటి మేనిఫెస్టోను 420 అని చెప్పడం మీ కుటుంబానికే సిగ్గుచేటు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి వెంటనే క్షమాపణ చెప్పి సోనియా గాంధీ పాదాలను ముట్టుకొని క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ వర్త్య భీంరావ్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాము నాయక్, కొర్ర రవి, మెదక్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ నాయక్, బాల సుబ్రహ్మణ్యం, నరేష్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చినా అహం తగ్గడం లేదు

టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చనగాని దయాకర్



నవతెలంగాణ-ఓయూ

పదిఏళ్లలో రాష్ట్రాన్ని మీ చేతిలో పెడితే గాడిద పళ్ళు తోమారా అని టీపీసీసీ రాష్ట్ర అధి కార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. గురు వారం ఓయూలో దయాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ వ్యాఖ్యలు నిరసన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కళ్ళల్లో మట్టి కొట్టారని కేటీఆర్ తీరుమారకపోతే నిన్ను ఉరికించి కొడతారని హెచ్చరించారు. 25 రోజుల పాలనా మీద మీరు విషం కక్కి ఓర్వలేక పోతున్నారన్నారని, కేటీఆర్ 420 రాజకీయాలు మానుకోవాలని లేకపోతే కేటీఆర్ 420గా మారడం ఖాయమన్నారు. దమ్ముంటే కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఓయూలో చర్చకు వస్తావా ? దమ్ము ఉందా అంటూ సవాల్ విసి రారు. మేడిగడ్డ బ్యారేజీకి బాధ్యత వహిస్తారా? మీరు చేసిన అభివృద్ధి పనులపై విచారణకు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ కుటుంబం వారి కుటుంబ ఆస్తులు మాత్రం ఊహించని రీతిలో సంపాదిం చిన చరిత్ర మీదే అన్నారు. ఈకార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు మెడ. శ్రీను, బీసీ సంఘం నేత మహేశ్ గౌడ్, విజయ్, సుమన్, వీరేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే చెప్పండి..

- అభయ హస్తం పథకాలపై అవగాహన అవసరం
- కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్



నవతెలంగాణ-బంజారా హిల్స్

గురువారం సోమాజీగూడ డివిజన్ పంజాగుట్ట ఐ అగర్వాల్ వార్డు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల అభయ హస్తం పథకాలపై స్థానిక కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

6 నుంచి '66వ ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ ప్రసూతి, గైనకాలజీ సదస్సు'



నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రసూతి, గైనకాలజీ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తేదీ వరకు ప్రతిష్టాత్మకమైన '66వ ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ ప్రసూతి, గైనకాలజీ 2024'ను మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించను న్నట్లు ఎఫ్ఐజీవో ట్రెజరర్, ప్రసూతి, గైనకాల జికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్, ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి తెలిపారు. గురువారం సోమాజీగూడ మెర్క్యురీ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 6న జరిగే ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి 7న సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభించనున్నారని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ (సీతక్క) హాజరవుతారని తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ (ఏఐసీవోజీ),ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజీ సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ వో జీఎస్ఐ)లో ప్రధానమైనదన్నారు. ఇది 270 సొసైటీలను కలిగి ఉందన్నారు. ఎఫ్‌వోజీఎస్ఐ హోస్ట్ చేసే అన్ని కాంగ్రెస్‌లకు తల్లిలాంటిదన్నారు. అఖిల భారత కాంగ్రెస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వించదగ్గ విషయమ న్నారు. దేశ, విదేశాల నుంచి చాలా మంది గైనకాలజిస్టులు ఈ కాంగ్రెస్‌కు హాజరుకానున్నారని చెప్పారు. దాదాపు పదకొండు వేల మంది సభ్యులు జనవరి 6 నుంచి 10వ తేదీ మధ్య జరగనున్న ఈ సమావేశానికి హాజరుకానున్నారని తెలిపారు. ఎఫ్‌వోజీఎస్ఐ 70 ఏళ్ల చరిత్రలో హైదరాబాద్ ఈ సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడం ఇది నాలుగోసారని చెప్పారు. మాతాశిశు మరణాలను తగ్గించడానికి ప్రభుత్వంతో పాటు కృషి చేస్తున్నామని తెలంగాణ అతి తక్కువ మాతాశిశు మరణాల రేటును కలిగి ఉన్న సింగిల్ డిజిట్ మాతృ మరణాల లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎక్కువ కాలం పట్టదు.. చాలా అదృష్టవంతులమని చెప్పొచ్చన్నారు. మేము ఫోకస్ చేయబోయే ముఖ్యమైన విషయం 'ధీర - మహిళలపై హింసకునో చెప్పండన్నారు. 2016లో దీనిని ప్రారంభించామనీ మేము దీనిని సమర్థిస్తున్నామన్నారు..9 నుంచి 11 ఏళ్ల పిల్లలను మహిళలపై జరుగుతున్న హింసపై చైతన్యం కలిగించడానికి రెండు గంటల ఆన్‌లైన్ కోర్సు కూడా ప్రారంభించామని చెప్పారు. ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థ ఎఫ్ ఐ జీ వో (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ అండ్ ప్రసూతి శాస్త్రం) కోశాధికారిగా దీరను ప్రపంచ వ్యాప్తంగా నేను సందర్శించే దేశాలకు తీసుకువెళుతున్నానని తెలిపారు. ప్రసూతి శాస్త్రం, గైనకాలజీ రంగంలో ఇటీవల పోకడలు, పురోగమనాలను తెలియజేయడం ఈ కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఈ కాంగ్రెస్ లో ముఖ్యాంశాలు.. 25 ప్రీ కాంగ్రెస్ వర్క్‌షాప్‌లు, సీఎంఈ, 60 మంది ప్రఖ్యాత అంతర్జాతీయ ఫ్యాకల్టీలు, వెయ్యి మంది నేషనల్ ఫ్యాకల్టీలు, పన్నెండు వందల మంది మౌఖిక, పోస్టర్ ప్రెజెంటేషన్ లు ఉండనున్నాయన్నారు. దాదాపు పన్నెండు వేల మంది ప్రతినిధులు పాల్గొననున్నారని చెప్పారు. మాతృ మరణాలను తగ్గించడం, ఎస్‌డీజీ 2030 లక్ష్యాలను సాధించడం, మహిళల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంపై ఈ సదస్సు దృష్టి సారించనుందన్నారు. ఈ కాంగ్రెస్‌కు సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా హాజరుకానున్నారని తెలిపారు. రానా దగ్గుబాటి, నాగ్ అశ్విన్, శోబితా ధూళిపాళ, శ్రీలీల, ప్రియాంక దత్, స్వప్నా దత్, పాలక్ గులియా రానున్నారన్నారు.

లేడీస్ హాస్టల్‌లో భద్రత పెంచి రక్షణ కల్పించాలి



విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-ఓయూ

లేడీస్ హాస్టల్ పీహెచ్‌డీ భవనంలోకి బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి దాదాపు 12 గంటలు హాస్టల్ భవనంలోనే ఉండి మహిళా విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేశారని లేడీస్ హాస్టల్ డైరెక్టర్‌కి చెప్పినా పట్టించుకోలేదని దీనితో గురువారం మధ్యాహ్నం లేడీస్ హాస్టల్ ముందు రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వ హించారు. మహిళలు చేస్తున్న రాస్తారోకోకి మద్దతుగా ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా విద్యార్థులు మాట్లాడుతూ గతంలో ఇదే విధంగా పలుమార్లు సార్లు జరిగిన అధికారులు ఏమాత్రం స్పందించలేదని, సుమారు 6 గంటలుగా రాస్తారోకో నిర్వహిస్తున్న వీసీ, రిజిస్ట్రార్ గానీ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. గోడనిర్మాణం పెంచి, ముళ్ళ కంచెలను ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని, హాస్టల్ భద్రత పట్ల నిర్లక్ష్యంగా వహించిన హాస్టల్ డైరెక్టర్ ను తొలగించాలని కోరారు. రాస్తారోకోలో పెద్ద ఎత్తున పీహెచ్‌డీ స్కాలర్స్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలి

కార్పొరేటర్ హేమ



నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండీలోని గొల్ల పుల్లయ్య గల్లీలో జరిగిన సీవరేజీ లైన్ పనులను పరిశీలించి నూతన సీసీ రోడ్డు కావాల్సిన చర్యలు తీసుకోవాలని సీతాఫలమండీ కార్పొరేటర్ హేమ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ముందు మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ సహాయ కార్యదర్శి గ్యారా నరేష్, ఓయూ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పాత్ర మరువలేనిదని కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించకుండా ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా నూతన హాస్టల్లో నిర్మించకుండా విశ్వవిద్యాలయాల నిర్వీర్యం చేసి వారి పార్టీకి చెందిన నేతలకు ప్రైవేటు యూనివర్సిటీలను అనుమతులు ఇచ్చిందన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియంతృత్వ విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్‌ని గెలిపించడంలో తెలంగాణ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించారు. కావున నూతన ప్రభుత్వం గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలు చేయకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయవలసిందిగా వారు కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు లెనిన్, నాయకులు ఉదయ్, భగత్, అశ్వన్,రమేష్,మధు సాయి, ప్రదీప్, పాల్గొన్నారు.

ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గురవారెడ్డికి పితృవియోగం



నవతెలంగాణ-బేగంపేట్

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ గురవారెడ్డి తండ్రి అన్నపరెడ్డి సత్య నారాయణరెడ్డి (90) సంవత్సరాలు బుధవారం సాయంత్రం వృద్ధాప్యంతో మృతిచెందారు. కీటకాల శాస్త్రవేత్తగా పేరుగాంచారు. ఆయనకు ముగ్గురు కుమారులు గురవారెడ్డి, హరి ప్రసాదరెడ్డి, నర్సింహారెడ్డి. చదువుకి అంకితంగా తన మరణా నంతరం తన దేహాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగపడాలన్న తండ్రి కోరిక మేరకు ఉస్మానియా ఆస్పత్రికి మా తండ్రి దేహాన్ని ఇస్తున్నట్లు డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. మా నాన్న మా అందరికి ఆదర్శం. అందర్ని తారతమ్యం లేకుండా సమానంగా గౌరవించే మానవత్వాన్ని ఆయన దగ్గరనుంచే నేర్చుకున్నాం.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, గురువారం తిరుమలలో కుటుంబ సభ్యులు తో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బ్రేక్ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఇన్‌చార్జీ నవీన్ యాదవ్‌తో కలిసి నవ తెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అమీర్‌పేట జోన్ ఇన్‌చార్జీ రమేష్, జూబ్లీహిల్స్ రిపోర్టర్ ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు వై.కిషోర్ యాదవ్, శశి యాదవ్, అనిల్ ముదిరాజ్, సిహెచ్ రవి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌వి.శేఖర్‌తో కలిసి, నవ తెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అమీర్‌పేట జోన్ ఇన్‌చార్జి రమేష్, జూబ్లీహిల్స్ రిపోర్టర్ ప్రసాదరావు పాల్గొని విడుదల చేశారు.

సుష్మ ధర్మకు ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

ఓయు తెలుగు శాఖలో డాక్టర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో "సిద్ధిపేట జిల్లా సాహిత్యం - ఒక పరిశీలన" అనే అంశం మీద చేసిన పరిశోధనకు సుష్మ ధర్మకు ఓయూ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. సుష్మ ధర్మ ప్రస్తుతం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తెలుగు శాఖధిపతిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్‌ను అందుకోబోతున్న సుష్మ ధర్మను తెలుగు శాఖ అధిపతి కాసిం, బిఓఎస్ ప్రో. సాగి కమలాకర శర్మ ప్రో. సూర్యా ధనంజయ, డా. రఘు ఆమెను అభినందించారు. సిద్ధిపేట జిల్లా కి చెందిన ప్రముఖ సాహితీ వేత్తలు డా. నందిని సిధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఐత చంద్రయ్య, అమ్మన చంద్రా రెడ్డి,కొండి మల్లా రెడ్డి , సిద్దేంకి యాదగిరి అభినందించారు. పరిశోధనలో తనకు వెన్నుదన్నుగా నిలబడిన తన భర్త డాక్టర్. ఎ. వెంకట్రామ్‌రెడ్డి ప్రోత్సాహంతోనే ఈ స్థాయిలో ఉన్ననని చెప్పారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
శుక్రవారం | జనవరి 05, 2024 | www.navatelangana.com



భాగ్య రెడ్డి వర్మ దళిత జన బాంధవుడు

- సీపీఐ(ఎం) నాయకులు, మాజీ శాసన సభ్యులు

నంద్యాల నరసింహా రెడ్డి

నవతెలంగాణ-కల్చరల్

అంబేద్కర్ కన్నా ముందుగానే తెలంగాణ నేలపై ఆవిర్భవించిన భాగ్య రెడ్డి వర్మ దీనుల ఉద్ధరణ కోసం పోరాడిన దళిత జన బాంధవుడు అని సీపీఐ(ఎం) నాయకులు, మాజీ శాసన సభ్యులు నంద్యాల నరసింహా రెడ్డి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహిస్తున్న శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో కార్యక్రమాలలో భాగంగా భాగ్య రెడ్డి వర్మ సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా నరసింహా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల ప్రజలకు విద్య అందుబాటు లోకి తేవాలన్న లక్ష్యంతో అది హింద్ విద్యాలయాన్ని హైదరాబాద్ లోని చాదర్ ఘాట్ వద్ద నిర్మించి ఉచిత విద్య అందించిన భాగ్య రెడ్డి వర్మ సదా స్మరణీయులు అన్నారు. ఆయన నైజాం పాలిత ప్రాంతాల లో వివక్షత కు వ్యతిరేకంగా నిరంతర పోరాటం చేసిన త్యాగ శీలి అని.. కానీ చరిత్రలో ఆయనకు తగిన గుర్తింపు రాలేదని అన్నారుగాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాయకుడు రామ సుబ్రహ్మణ్యం, సినీ నిర్మాత రామ సత్యనారాయణ, సమాజ సేవకుడు మూర్తి తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తెలిపారు. ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రయాణ గుట్ట వైపు నుంచి షాహీన్ నగర్ వైపు ద్విచక్ర వాహనం నెంబర్. ఏపీ 29 ఏ.ఆర్. 5053 పై శ్రీశైలం ప్రధాన రహదారి పై వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తిని జల్ పల్లి మున్సిపల్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎర్ర కుంట క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న లారీ (నెంబర్ ఏపిటి 5487) ఢీకొట్టింది. దాంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తి ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. ఇట్టి సంఘటనపై మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

హైదరాబాద్ టెలికాం అ ఎడ్వైజర్ కమిటీ మెంబర్ గా పారంద మహేష్ ఎన్నికయ్యారు. హాయత్ నగర్ కు చెందిన పారంద మహేష్ బీజేపీలో సీనియర్ కార్యకర్త. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-హయత్‌నగర్

LOST OF DOCUMENTS

I,Chilukuri Venkata Naga Vijaya Bharathi Devi (CVNV Bharathi Devi), W/o. KVK Rao, Plot No.102, HighCourt Colony, Vanasthalipuram, Hyderabad-500070. Ph: 9954128677, lost my Original Link Document No.843 of 1980, dated 24.01.1980, registered at Sub Registration Office-Hyderabad East with an extent of Land: 300 Sq. yards. If anybody found, please inform at about address.
sd/-
CVNV Bharathi Devi

CHANGE OF NAME

I, Chandravathi Jain, W/o. Jain Vimal Kumar, 1-10-68/A/2, Chikoti Garden, Prakash Nagar, Begumpet, Hyderabad, Telangana - 500 016 have changed my name from Chandravathi to Chandravathi Jain (as per Aadhaar Card). Hence after all my documents and correspondence will continue with my new name Chandravathi Jain.

PUBLIC NOTICE

It is informed to the general public that my Client Smt. Raghavapuram Manjula W/o. Raghavapuram Ashok informed that she had misplaced Original Regd. Gift Settlement Deed (Link) Doc. No.1613/1996, dated: 25-11-1996 at SRO, Maredpally, pertaining to the below mentioned Schedule of Property. If anybody found the above Documents same may be intimated / hand over the same to the below mentioned office. My Client further states that she wants to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my client will proceed with the same.

SCHEDULE OF PROPERTY

All that the House bearing Municipal No.11-2-482/3, admg 114.0 Sq.Yds., situated at Upperbasthi, Namalagundu, Secunderabad, T.S., and bounded by:
North : Neighbours House
South : 15' Wide Lane
East : House No.48 (11-2-482/2)
West : H.No.11-2-482/4

Sd/- **P. Santosh Kumar**, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers, Prakashnagar, Begumpet, Secunderabad,-16. Ph:09440067560

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, కొత్తగూడెం వారి కోర్టులో
H.M.O.P. No. 53/2021

పిటీషన్:
వల్లపు సుమ్మ .....పిటీషనర్
మరియు
వల్లపు బాలరాజు ..... రెస్పాండెంట్

టు,
వల్లపు బాలరాజు, తండ్రి: సత్తయ్య, వయస్సు: 43 సంలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి.నెం. 10-4-346, మల్కాజిగిరి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పైన తెలిపిన కేసులో పిటీషనరు మీ నుంచి విడాకులు కోరుతూ హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం మీపై పైన తెలిపిన గౌరవ న్యాయస్థానం నందు విడాకుల కేసు దాఖలు చేసినారు. సదరు కేసులో మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించియున్నను మీరు తీసుకోనకుండా తప్పించుకు తిరుగుతున్నారు. సదరు కేసులో మీ హాజరు నిమిత్తం గౌరవ న్యాయస్థానం వారు **తేది: 22-01-2024 ఉదయం 10-30 గంలకు వాయిదా వేసియున్నారు.** కావున మీరు స్వయముగా గాని మీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీ సమాధానం తెలుపుకొనగలరు. అట్లు మీరు హాజరుకాని పక్షంలో కోర్టు వారు మీ పరోక్షమున తీర్పు ఇవ్వగలరు.

వాయిదా తేది: 22-01-2024

//కోర్టు వారి ఆదేశాల మేరకు //
కాంతయ్య గడిదేశి
పిటీషనర్ తరపు న్యాయవాది
కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సెల్: 9441745825

కొత్తగూడెం
తేది: 04-01-2024

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV A.M.M.R.R.DIST.
AT: HAYATHNAGAR
O.S.NO. 2 / 2024

BETWEEN:
Namburi. Anantha Kumar and others .....Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar, R.R.Dist.
All Concerned .....Defendants

To,
All Concerned .....Defendants

NOTICE

That the above named plaintiffs have filed the above said suit for Declaration of Legal Heirs of deceased Namburi Swarajya Rajyalakshmi W/o.N.Surya Rao who died **on 21-02-2013** and the said matter is posted **on 06-02-2024.** If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on the said date **at 10.30 a.m.** either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
P.Srikanth
Advocate
Cell: 9848032308

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE IBRAHIMPATNAM. R.R.DIST
O.S.NO.122/2023

Between..
1)D.Ram Reddy S/o Late Narayan Reddy
2)G.Shyamalamma W/o.Late Bhasker Reddy
3)S.Narsamma W/o.S.Bhaskar Reddy
4)B.vijaya W/o.Late Satyanarayana Reddy
5)D.Srinivas Reddy S/o.Late Narayana Reddy
6)D.Thirumal Reddy S/o.Late Narayana Reddy
7)D.Prabhakar Reddy S/o.Late Narayana Reddy
.....వాది

AND

1)PALLE PADMAMMA W/o.late Janga Reddy
2) palle venkat Reddy S/o.Late Janga Reddy
3)palle Ram Reddy S/o.Late Janga Reddy
4)Jilkapally yadamma W/o.Mohan Reddy Age 65 years Occupation: Agriculchor R/o.No: 2-10-155 Srirama colony, Kummara Basti, uppal village& Mandal, Medchel-Malkajgiri Dist.
5)Palle Srinivas Reddy S/o.Late Janga Reddy
6)Erlapally Anasuya W/o.SaiReddy
.....ప్రతివాది

ఇందు మూలుముగా యావత్ ప్రజానీకానికి తెలియజేయునది.ఏమనగా పై తెలిపిన నా క్లైయింట్లుయగు (వాది) గార్లు పై తెలిపిన (ప్రతివాది) ల పై తెలిపిన కోర్టులో దిగువ తెలిపిన శేడ్యూల్ ఆఫ్ ప్రాపర్టీలపై పార్టిషన్ దావా వేసి యున్నారు. ఇందుకు గాను పై తెలిపిన ప్రతివాది అయిన సీరియల్-4, అనగా జిల్కపల్లి యాదమ్మ W/o.మోహన్ రెడ్డి గారికి కోర్టు సమన్/ నోటిస్ ముట్ట నందుకు పై తెలిపిన కోర్టులో తేది:10/01/2024 నాడు ఉదయం 10: 30 నిిలకు స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని తగిన డాక్యుమెంటరీ ఆధారాలతో హాజరు కాగలరు. ఒకవేల హాజరు కానియెడల Ex party(ఏక తర్ఫీ)చేయబడుతుందని తెలియపరచనైనది.

SCHEDULE OF PROPERTY

వ్యవసాయ భూమి సర్వేనెం.136/(136/E 136/EE)లోఎ.0-12.5 గుంటలు, సర్వేనెం: 139 (139/E, 139/EE, 139/VU),లోఎ. 0-30.గుంటలు, సర్వేనెం:140 (140/E, 140/EE)లో ఎ.0-26 గుంటలు, సర్వేనెం:141(141/E, 141/EE)లో ఎ.0-12 గుంటలు, సర్వేనెం: 142 (142/E,142/EE),లో, ఎ.0-07. గుంటలు, సర్వేనెం:143 .(143/E.143/E1) లోఎ.0-07.గుంటలు, సర్వేనెం: 144 (144/E .144/EE)లో,ఎ.0-10.గుంటలు .సర్వేనెం: 146(146/E,146/EE)లో, ఎ.0-30 గుంటలు, మొత్తం, ఎ.3-20 గుంటలు, బొంగ్లూరు.గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.హద్దులు:ఉత్తరం: ఔటర్ రింగ్ రోడ్, దక్షిణం:కుంట, తూర్పు:బొంగ్లూరు.గ్రామం, పడమర:పక్కనవారి భూమి.

ఇట్లు
జి.నర్సిరెడ్డి
అడ్వకేట
ఇబ్రహీంపట్నం
9849157555

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.No: 524 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & others ...Plaintiffs
And
Smt.Yerramsetty Rama Devi & Others ...Defendants

To,
Defendant No:3.Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business, R/o.H.No.16-1-28/36, Opp.S.B.H. Colony, Saidabad, Hyd
4.Smt.V.Kausalya Devi, W/o. Raghuma Reddy, Aged about 58 years, Occ: Household, R/o.Plot No.138, Sripuram Colony, Hyd

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant Nos:3 & 4, S.Bharathi and V.Kausalya Devi in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 30-01-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1, Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.No: 548 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & others ...Plaintiffs
And
P.Laxmaiah & Others ...Defendants

To,
Defendant No: 1.P.Laxmaiah, S/o.P.Ramaiah. Aged about 72 yrs, Occ:Retd. Employee, R/o.H.No.17-1-175/53, Rain Bazar, Hyderabad.
3.Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business. R/o.H.No.16-1-28/36, Opp.S.B.H.Colony, Saidabad. Hyderabad.

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant Nos:1 & 3, P.Laxmaiah and S.Bharathi in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 30-01-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1, Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.No: 523 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & others ...Plaintiffs
And
P.Surender Reddy & Others

To,
Defendant No:3.AkunuriMallikarjun Rao, S/o.Late A.Mallaiah. Age: 63 years, Occ: Rtd. Employee. R/o.H.No.7-1-29/A, Flat No.504, United Anex Apartments, Ameerpet, Hyderabad-500 016.
5.S.Pandu, S/o.S.Venkaiah, Aged about 71 years, Occ: Rtd Employee, R/o.H.No.11-8, New Gaddi annaram,Dilsukhnagar,Hyderabad.
6.Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business, R/o.H.No.16-1-28/36, Opp.S.B.H.Colony, Saidabad, Hyderabad.

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant Nos:3, 5 & 6, Akunuri Mallikarjun Rao, S.Pandu and S.Bharathi and V.Kausalya Devi in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 30-01-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly Instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1,Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT:
AT: KUKATPALLY
I.A.No. 404 OF 2022
IN
O.S.NO. 255 OF 2021

Between:
Sri.Goshetty Someshwar ...Petitioner/Plaintiff.
AND
Sri.K.Raghupathi Reddy died per L.Rs., Sri.K.Gopal Reddy& Others ...Respondents/Proposed Defendants

To,
Sri.K.Gopal Reddy, S/o.not known, aged about 65 years, R/o.Lakshmi Sagar, Village, Kunchavaram Post, Bidar District, Karnataka.
Smt.K.Sattemma, W/o.K.Gopal Reddy, aged about 62 years, R/o.Lakshmi Sagar, Village, Kunchavaram Post, Bidar District, Karnataka.

Please take notice that the Petitioner in the case filed the above I.A.No.404 of 2022 under order-22, rule-4 read with section 151 of C.P.C. and prayed to add both of you as defendants 1 and 2 in O.S.No.255 of 2021 and the above said case stands posted to **29.01.2024** for your appearance. Hence both of you please make it convenient to be present on the said date by **10.30A.M.,** before the above said Hon'ble Court, failing which the Case will be heard and decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
P.SUBBA REDDY
Advocate.
Flat No.301, III Floor, Plot Nos.8,9&10, Road No.1, Sri Chakra Residency, Maruthi Hills Colony, Ameenpur Mandal &Municipality, Sanga Reddy District-502032.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.No: 521 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & others ...Plaintiffs
And
Vangaru Raghuma Reddy & Others ....Defendants

To,
Defendant No: 2.Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business, R/o.H.No.16-1-28/36, Opp.S.B.H. Colony. Saidabad, Hyd
3.Smt.V.Kausalya Devi, W/o. Raghuma Reddy. Aged about 58 years, Occ: Household, R/o.Plot. No.138, Sripuram Colony, Hyd

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant Nos: 2 & 3, S.Bharathi and V.Kausalya Devi in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 30-01-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No.1. Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.No: 520 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & others ...Plaintiffs
And
K.V.U.Ayyappa & Others ....Defendants

To,
Defendant No:1.K.V.U.Ayyappa, S/o.T.Venkata Narayana, Aged about 59 years, Occ: Worker in a Private Company. R/o.Old Konda puram Post. Kondapuram Mandal, Cuddapah District, Presently at H.No.5-5-428/4, Malakunta. M.J. Market, Hyd
3.Smt S.Bharathi, W/o S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business, R/o.H.No.16-1-28/36, Opp.S.B.H.Colony, Saidabad, Hyd
4.Smt.V.Kausalya Devi, W/o. Raghuma Reddy, Aged about 58 years. Occ: Household, R/o.Plot No.138, Sripuram Colony, Hyd

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant Nos:1, 3 & 4,K.V.U.Ayyappa, S.Bharathi and V.Kausalya Devi in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 30-01-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1, Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Smt. Masrathunnisa @ Masrath Begum W/o.Mohammed Shareefuddin Siddiqui @ Late Mohd. Sharee fuddin, R/o. Rajendranagar,Ranga Reddy District, has Lost her link documents i.e., **Original Reg.Sale deed bearing doc.No.5118/2005, dated:27/12/2005,** in respect of all that land in Sy.No.44/A admeasuring Ac.1-19gts, **Original Reg. Sale deed bearing doc. No.3715/2006, dated:04/072006,** in respect of all that land in Sy.No.49/E2 admeasuring Ac.1-20gts, **Original Reg.Sale deed bearing doc.No.2657/2006, dated:06/05/2006,** in respect of all that agriculture land bearing Sy.No. 47/AA admeasuring Ac.1-03gts and **Original Reg. Sale deed bearing doc.No.3716/2006, dated: 04/07/2006,** in respect of all that agriculture land bearing Sy.No.49/A admeasuring Ac.1-00gts, all are registered before SRO Vikarabad, all documents situated at Narsapur Village, Marpally Mandal, Ranga Reddy District. My client also lodged police complaint in this regard before concerned P.S. Narsingi. So, if, any person(s) found the said original documents may contact the undersigned and he will be rewarded suitably.

L.SANTOSH KUMAR
ADVOCATE
Flat No.G-1, 1st Floor,Sri Balaji Residency,New Green City, Budvel ,Rajendranagar, R.R.District, TS-500 030,Cell : 9490559795

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR RANGA REDDY DISTRICT.
AT: HAYATHNAGAR
O.S.No 995 of 2023

Between:
Chennuri Satish Ram & another .....Plaintiffs
And
1.The Tahsildar, Hayathnagar Mandal, Ranga Reddy District, at Hayathnagar
2.All Concerned .....Defendants

To,
ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs herein are the the Legal Heirs and Successors of Late Chennuri Nageshwara Rao, S/o.Chennuri Subba Rao, who died **on 16-01-2021** in respect of **SUIT SCHEDULE PROPERTY.** If any person or persons having any Objections or Claims they may appear before the above Court **on 07/02/2024 at 10.30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record,

SCHEDULE OF PROPERTY

All that the Residential House bearing No.5-69/5, constructed on Plot No.154. admeasuring 150 Sq.yards or its equivalent to 125.41 Sq.mtrs, in Sy.No.225, situated at **SRI RAM NAGAR COLONY, KUNTLOOR** Village.Abdullapurmet Mandal, under Pedda Amberpet Munici pality, Ranga Reddy District and bounded by:
NORTH: Plot No.155,
SOUTH: Plot No.153
EAST: Plot No.177
WEST:20 feet wide Road
WEST:6'6" Corridor

(BY ORDER OF COURT)
M/s.DEEKONDA RAVINDER.
M.HANUMANTHU,
Advocates,
Hyd. Counsel for the Plaintiffs

IN THE COURT OF HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT
AT: KUKATPALLY
I.A.No.405 OF 2022
IN
I.A.No. 1126 OF 2021
IN
O.S.NO. 255 OF 2021

Between:
Sri.Goshetty Someshwar ....Petitioner/Plaintiff.
AND
Sri.K.Raghupathi Reddy died per L.Rs.. Sri.K.Gopal Reddy& Others ....Respondents/Proposed Defendants

To,
Sri.K.Gopal Reddy, S/o.not known, aged about 65 years, R/o.Lakshmi Sagar, Village, Kunchavaram Post, Bidar District, Karnataka.
Smt.K.Sattemma, W/o.K.Gopal Reddy, aged about 62 years, R/o.Lakshmi Sagar, Village, Kunchavaram Post, Bidar District, Karnataka.

Please take notice that the Petitioner in the case filed the aboveI.A.No.405 of 2022 under order-22, rule-4 read with section 151 of C.P.C. and prayed to add both of you as respondents 1 and 2 in I.A.No.1126 of 2021 and the above said case stands posted to **29.01.2024** for your appearance. Hence both of you please make it convenient to be present on the said date by **10.30A.M.**, before the above said Hon'ble Court, failing which the Case will be heard and decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
P.SUBBA REDDY
Advocate.
Flat No.301, III Floor, Plot Nos.8,9&10, Road No.1, Sri Chakra Residency, Maruthi Hills Colony, Ameenpur Mandal &Municipality, Sanga Reddy District-502032.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.No: 604 OF 2020

BETWEEN
V.Narsimha Reddy & others ...Plaintiffs
AND
G.Krishna, & Others ....Defendants

To,
Defendant No: 1.G.Krishna, S/o.G.Eshwaraiah, A/a 72 yrs, Occ: Retd. Employee, R/o.H.No.2-2-185/24/126, Mallikarjuna Nagar, Bhagamberpet, Hyd-500013.
4.Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, A/a.63 yrs, Occ: Business, R/o.H.No.16-1-28/36, Opp.S.B.H. Colony, Saidabad, Hyderabad.
5.Smt.V.Kausalya Devi, W/o.Raghuma Reddy, A/a.58 yrs, Occ: Household, R/o.Plot No.138, Sripuram Colony, Hyderabad.

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court, I am issuing this Publication in news paper to the Defendant Nos: 1, 4 & 5, G.Krishna, S.Bharathi & V.Kausalya Devi, in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court **on 30-01-2024 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1, Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

SHOW CAUSE NOTICE
IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
I.A.No.839 OF 2023
IN
O.S.No. 242 OF 2019

BETWEEN:
Arun.P.Gaikwad died per L.R's
PETITIONERS /LEGAL HEIRS OF DECEASED PLAINTIFF
AND
THE MANDAL REVENUE OFFICER, MALKAJGIRI MANDAL R.R.DIST, MALKAJGIRI &

To,
ALL CONCERNED
RESPONDENTS/DEFENDANTS.

Whereas above named Petitioners being the legal –Heirs of deceased Plaintiff ARUN.P.GAIKWAD who died **on 31-03-2021,** filed the above Petition Under Order VI Rule 17 R/W SEC.151 of C.P.C. against you, to bring them as legal heirs of deceased Plaintiff, as Plaintiffs No. 2 to 5 in the above suit

It is hereby informed that if anybody having objection with regard to the above prayer they put forth their objections before the above said Hon'ble Court **on 31-01-2024 at 10.30am,** to show cause of against the Application, failing which the said Application will be heard and determined exparte.

// BY THE ORDER OF THE COURT//
M.SRINIVASULU
ADVOCATE
16-2-738/F/1,Behind Malakpet P.s.Heyderabad

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: HAYATHNAGAR, RANGA REDDY DIST::
AT: HAYATHNAGAR
O.S.No. 954 OF 2023

Between:
1.Smt Tayi Sri Naga Malleshwari,
2.Tayi Sri Iravati Poojitha .....PLAINTIFFS
AND
1.The Tahsildar, Abdulllapurmet Mandal, Ranga Reddy District - 501 505.
2. All Concerned. ...DEFENDANTS

To:
ALL CONCERNED [Defendant No.2]

Please take notice that the Plaintiffs herein have filed the present Suit for Declaration of legal heirs of Late Sri Tayi Vinayaka Subba Rao to act against the Defendants, thereby the Hon'ble Court was pleased to order summons of notices to the Defendant No.2 by way of this publication.

Therefore, the Defendant No.2 i.e. All Concerned [in-rem] or any other person(s) effected and have any objection must have to appear either in person or through Counsel before the Hon'ble Additional Junior Civil Judge, Hayathnagar, Ranga Reddy District at Hayathnagar on the next date of hearing i.e.**on 23.01.2024 at 10.30 a.m.** with all relevant grievances, failing which matter will be decided as per the record available.

(As per the orders of the Hon'ble Additional Junior Civil Judge, at Hayathnagar, R.R. District)
Sd/-
SINGAM BHAGAIAH
G.Naveen Kumar, B.HARIBABU.
Mohd Samadullah, G.Karthik
ADVOCATES
#1-7-139, Plot No. E-22/a, Kamala Nagar, ECIL Post, Kapra, Hyderabad-500062.
Cell: 9948326474

నూతన కమిటీ సభ్యులను సన్మానించిన శ్రీనివాస గుప్తా



నవతెలంగాణ-నాగోల్

ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ నూతన కమిటీని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా ఘనంగా సన్మానించారు. గురువారం సికింద్రాబాద్ కార్ఖానా వాసవి క్లబ్ ఆఫీస్‌లో సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై ఏకగ్రీవంగా ఎన్నికైన ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు రవిచంద్రను, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణను, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సూర్య ప్రకాష్‌ను ఘనంగా సన్మానించారు.

IN THE COURT OF THE III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT
AT: HYDERABAD
E.P.NO.1496 OF 2019
IN
ARB.NO.87 OF 2017

Between:
M/s.SHRIRAM CITY UNION FINANCE LTD. (Ameerpet) Branch ...**DECREE HOLDER**
AND
T.Sai Kumar & OTHERS ...**JUDGMENT DEBTORS**

To,
2.A.Sunil Manohar, S/o Manohar, aged 37 Years, Occ: Senior Assistant, State Agriculture Management Extension and Training Institution, Old Malakpet, Hyd.R/o.H.No.1-9-342/4, Plot No. 4.Phase-2, V.N. Reddy Colony, Kushaiguda, Hyd. Emp Code: 1400148, ...**JDR. NO. 2**

Please take notice that the above E.P.is filed for you for recovery of **Rs.8,06,988/-**(Rupees Eight. Lakhs Six Thousand Nine Hundred Eighty Eight Only) and the same posted to **12-02-2024** for your appearance in the Court **at 10.30 A.M.** if you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
C. AMBA SHANKAR
Advocate
H.No:18/4, Plot No.202,Shri Sai Prathima Nivas, Road No.3, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad.

SPECIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS,RANGA REDDY CUM V ADDL. JUNIOR CIVIL JUDGE,RANGA REDDY DIST
AT: L.B.NAGAR
O.S.NO. 965 OF 2022

BETWEEN:
B.Anitha .....Petitioner/Plaintiff
And
D.V.Raghu Ram Sandeep & Others ....Respondent/Defendant

To D-1.
D.V Raghu Ram Sandeep S/o D.Subbaiah Age:35, Occ: Private Employee, R/o.11-13-983 Road NO-1 Green Hills Colony, Saroornagar,Hyderabad-500120

Please take notice that the plantiff herein has filed the above O.S No. 965 of 2022 for recovery of money suit against you and others. The said case is posted **on 25-01-2024** for your appearance either in person or through an advocate. If failed to appear before the Hon'ble Court the said date **at 10:30 AM** the matter will be heard and decide exparte.

(BY ORDER OF THE COURT)
D.SESHASAYANA REDDY
P.SATYAM
Advocates
3 rd floor, Lingala Complex, Dilsukhnagar,hyderabad

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR, RANGA REDDY DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.NO.970 of 2023

Between:
Buddiraju Phanindra Chakravarthy And another ...Plaintiffs
And
1.The Tahsildar. Hayathnagar Mandal Ranga Reddy District, at Hayathnagar
2.All Concerned ......Defendants

To
All Concerned

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs herein are the Legal Heirs and Succesors of Late Smt.Buddiraju Vijaya Laxmi, W/o.Late B.Ramachandra Murthy, who died **on 22-01-2020** in respect of HALF OF her share in **SUIT SCHEDULE PROPERTY.** If any person or persons having any Objections or Claims they may appear before the above Court **on 28/01/2024 at 10.30 am.** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that Residential House bearing Municipal D.No.5-3-917/1.263/401 (PTIN.No.1030511293), Flat.No. 104, In Fourth Floor, having bullt-up area 1250 Sq.feets including common areas and 100 Sq.feet Car Parking with an undivided share of land admeasuring 45.5 Sq.yards or its equivalent to 38.04 Sq.mtrs (out of 863 Sq.yards), in the building complex named as "ICONS FORT" constructed on Plot.No.1, admeasuring 288.Sq.yards, Plot.No.2, admeasuring 264.Sq.yards, Plot No.3 admeasuring 311.Sq yards, in all 863 Sq yards or its equivalent to 721.468 Sq.mitrs, in Sy, Nos.208, 213, 214, 215 and 222, situated at SATYA SAGAR NAGAR NAGAR COLONY of SAHEBNAGAR KALAN Village. Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under Greater Hyderabad Municipal Corporation, L.B.Nagar Circle and bounded by:
NORTH: Open to Sky ,
SOUTH: Open to Sky
EAST: Open to Sky
WEST: 6'6" Corridor

(BY ORDER OF COURT)
M/s.DEEKONDA RAVINDER.
M.HANUMANTHU.
Advocates,
Hyd. Counsel for the Plaintiffs

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE :: MEDCHAL- MALAKIGIRI DISTRICT
AT: MEDCHAL
O.S.NO. 456 OF 2023

Between:
Mekala Vijaya Vara Prasadini & others .....Plaintiffs
And
1.All concerned
2.TheTahsildar, Quthbullapur Mandal Medchal-Malkajgiri District .....Defendants

To,
The Tahsildar, Quthbullapur Mandal Medchal-Malkajgiri District

Please take notice that the above suit is filed by the Plaintiffs seeking to declare them as the legal heirs and successors of late M.Zacharaiah. The above matter stands posted **to 18-01-2024** for your appearance and objections if any. Please make it convenient to appear either in person or through duly instructed agent on the said date **at 10.30 A.M.** before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter further and it is deemed to have no objection.

// BY ORDER OF THE COURT //
K. NIKHILESH REDDY
ADVOCATE
Flat No.20/A, 3-4-757/7 Barkatpura, Hyderabad.
Cell: 9948296989

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT,
AT: MALKAJGIRI
O.S.NO. 172 OF 2021

Between:
Smt.Manju Kaur Vohra ...Plaintiff
AND
Sri.Gilkar Anil Kumar And three others ...Defendants

To,
Smt.Gilkar Vijaya alias Vijaya lakshmi W/o.Late.Gilkar Surya Aged about: 69 years, Occ: House wife, R/o.H.No.30-647/6/151, Shiva Gouri Enclave, Chandragiri Colony, Anandbagh, Safiiguda, Malkajgiri Hyderabad-500 047

Take notice the plaintiff filed the above suit against you for Cancellation of Release Deed dated **12.02.2007** bearing document No. 1119/2007 registered in the office of Sub Registrar, Malkajgiri and Permanent Injunction and the same is now posted **to 08.01.2024** for your appearance. Please note that if you fail to appear in the above court on **08.01.2024 at 10.30 am** either in person or through an advocate, you will be set exparte and the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
P.VENKATESWARA RAO
Advocate
G-3, Sasirekha Apartments, Trimulgherry "X" Roads, Secunderabad-500015
Ph.Nos.(O) 040-27744486
040-27754486
Cell: 9391015458

IN THE COURT OF THE HON'BLE JUDGE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V ADDL.METROPOLITAN MAGISTRATE, MEDCHAL - MALKAJGIRI DISTRICT
AT: L.B.NAGAR
O.S.NO. 688 OF 2023

BETWEEN:
Mr.Navin Thumakunta .....Plaintiff
And
Thummakunta Vasantha and others ...Defendants

To,
1.Thumakunta Vasantha W/o.Late T.H.Sree Rama A/a.76 yrs, Occ: Housewife R/o.18-33-6,Zahid Nagar, Opp Survey of India,Uppal, Ranga Reddy-500039
2.Y.Harini W/o.Y.Sridhar D/o Late T.H.Sree Rama,A/a.52 yrs Occ: House-wife, R/o.2-19-57/A, Street No.10,1 st Floor, Seetha Rama Colony, Kalyanpuri, Uppal, Medchal-Malkajgiri, Telangana - 500039
3. All Concerned .....Defendents

To,All Concerned

NOTICE

Please take notice that the above plaintiff filed above case for declare the plaintiff and the defendant no.1 to 2 as legal heirs of Late T.H.Sree Rama and the said case is posted **to 08.02.2024** for your appearance before Hon'ble I Addl. Junior Civil Judge cum V Addl. Metropolitan Magistrate, Medchal - Malkajgiri District at L.B.Nagar **on 08.02.2024 at 10:30.A.M.** either in person or through counsel before the above Hon'ble Court, or else the matter may be decided on its own merits.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of land an undivided and unspecified share of 1/40th in all the property comprising in premises bearing part of the plot no.100 admeasuring 692 Sq. yards i.e., 578.81 Sq. mts in Sy.No. 789/3 Village Uppal, Hyderabad which is more fully described in the attached plan and bounded by:
NORTH : Land & belong to Smt. Amina Khatoon
SOUTH : Neighbour's Land
EAST : 25' wide Colony Road
WEST : Neighbour's Land

//BY ORDER OF THE COURT//
SMT.AVS LAXMI,
ADVOCATE
#1095/9, St.No.14 Vidyanagar, Hyderabad-500044

ఈ టెక్నో స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్ చంపాపేట్ బ్రాంచ్ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హెమెంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రోహిణి, అకాడమిక్ డిన్ మల్లేష్, వైస్ ప్రిన్సిపాల్ బిందు, ఏఓ గీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తగా షేక్ అంజాద్ బీన్ హుస్సేన్



నవతెలంగాణ - సంతోష్ నగర్

అంతర్జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయం సంస్థ హైదరాబాద్ జిల్లా సామాజిక కార్యకర్తగా షేక్ అంజాద్ బీన్ హుస్సేన్ ఎన్నికయ్యారు. యాకుత్‌పురా నియోజకవర్గం మొగల్‌పురా డివిజన్ పరిధిలోని అంతర్జాతీయ ఫౌండర్ అధ్యక్షులు నిరాజ్ సింగ్ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ బషారత్ అల్లాహ్ ఐడీ కార్డ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షేక్ అంజాద్ బీన్ హుస్సేన్ మాట్లాడుతూ సమాజ సేవలో ముందు ఉంటానని అన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. అనంతరం అధ్యక్షులు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

లూయిస్ బ్రెయిలీ జయంతిలో సీతక్క



నవతెలంగాణ- సంతోష్ నగర్

వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 215వ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం మలక్ పేట్ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ మలక్ పేట్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ పార్క్ నందు లూయిస్ బ్రాయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వికలాంగుల సమస్యలు, వారి సంక్షేమం పథకాలపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన అంధ అభ్యర్థులకు ల్యాప్ టాప్‌లు, బధిర అభ్యర్థులకు 4జి స్మార్ట్ ఫోన్స్ పంపిణీ చేశారు. తర్వాత వివధ రంగాలలో ప్రతిభ పొందిన అంధ వికలాంగులకు మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకటి కరుణ, ప్రత్యేక కార్యదర్శి, మహిళా శిశు సంక్షేమ శాఖ, లక్ష్మీ దేవి, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, రాష్ట్ర స్థాయి అధికారులు, వికలాంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ పథకాలను కొనసాగించాలి

• ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశ మందిరంలో గురువారం 58 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే సంక్షేమ కార్యక్రమాలను కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్, కమిషనర్ సుమన్, బాలాపూర్ తహశీల్దార్ మాధవి రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మణిపాల్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, మేనేజర్ నగేష్, ఆర్.ఓ.చంద్రశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి మున్సిపల్‌లో...

జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని జేజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో 77 మంది లబ్దిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఒక్క రోజే సుమారు 179 మందికి రూ.1కోటి 79 లక్షలు విలువగల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాధి, వైస్ చైర్మన్ ఫర్హా నాజ్, తహసీల్దార్ మాధవి, మున్సిపల్ కమిషనర్ వసంత, రిప్రజెంటేడ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన సబితమ్మ



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురువారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని భరోసా ఇచ్చారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని ఎన్నికల హామీల్లో ప్రకటించారని అన్నారు. ఆ పథకాన్ని కూడా తొందరగా ప్రారంభం చేయాలని కోరారు. మొత్తం 44 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ వాణి, మేనేజర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - ఎల్బీనగర్

నవతెలంగాణ 2024 క్యాలెండర్‌ను మహాత్మా గాంధీ న్యాయ కళాశాల చైర్మన్ అండ్ సెక్రెటరీ గంగల గోవర్ధన్ రెడ్డి గురువారం ఎన్టీఆర్ నగర్‌లోని మహాత్మా గాంధీ న్యాయ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగుల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక బడుగు, బలహీన వర్గాల గొంతుకై సమాజంలోని సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. కార్మికుల కష్టజీవుల కర్షకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం కోసం నవతెలంగాణ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సమాజం మార్పు కోసం నవతెలంగాణ పనిచేస్తుందని అన్నారు. అభ్యుదయ భావాలతో సమాజంలో మూఢ నమ్మకాలపై ప్రజల్లో నవతెలంగాణ దిన పత్రిక అవగాహన తీసుకొస్తుందన్నారు. నవ తెలంగాణ సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, గంగి రెడ్డి, కృష్ణ మూర్తి, సంపత్, నవతెలంగాణ ఎల్బీనగర్ జోన్ ఇంచార్జ్ శేఖర్, డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత ట్రైనింగ్, ఉపాధి కల్పిస్తాం'

నవతెలంగాణ-తుర్కయంజాల్

మహిళలకు ఉచిత ట్రైనింగ్ తోపాటు ఉపాధి కల్పిస్తామని ఎయిర్ వాటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ప్లాంట్ హెడ్ ఎస్ జయరామన్ అన్నారు. ఎయిర్ వాటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫైన్ ఎన్ జీఓ రాగన్నగూడ తుర్కయంజాల మున్సిపాలిటీలోని ఫైన్ స్కిల్ సెంటర్ 40 మందికి మహిళలకు టైలరింగ్, బ్యూటీ కోర్స్ శిక్షణ పూర్తి అయిన వారికి గురువారం సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయరామన్



మాట్లాడుతూ 'నాయి దిశా'లో 40 పేద మహిళలకు ఉచిత స్కిల్ ట్రెనింగ్ ఇచ్చి, సాధికారత వైపు నడిపిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా బీపీల్ (BPL) కింద ఉన్న మహిళలకు ఉంచితంగా ట్రెనింగ్ ఇచ్చి ఉపాధి కలిపిస్తునట్లు తెలిపారు. అనంతరం ఫైన్ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్.పరమేశ్వరి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలబడడానికి ఫైన్ కృషిచేస్తుందన్నారు. ఫైన్‌కి సపోర్ట్ చేసిన ఎయిర్ వాటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు సంస్థ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ వాటర్ ఇండియా కంపెనీ ప్రతినిధులు సందీప్, అజయ్ కుమార్, శేష గిరి, పార్థి గుప్త, తేజ తదితరులు పాల్గొన్నారు.



సెక్రటేరియట్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి.. ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

' బైండ్ల సంఘం భూమిని కబ్జా చేస్తే ఊరుకోం'

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

అంబేద్కర్ జ్ఞాన మందిర నిర్మాణం, బైండ్ల సామాజిక వర్గ సంఘానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకోమని రాష్ట్ర బైండ్ల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నందిగామ వెంకటేష్ అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, మునగనూర్ గ్రామ రెవెన్యూ సర్వే నెం. 83 లో కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలంటూ బైండ్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ రవీందర్ దత్తుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ వెంకటేష్, పలువురు బైండ్ల సంఘం నాయకులు మాట్లాడుతూ..జీవో 75 ప్రకారం 2023 ఆగస్టు 7న రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ రేమాండ్ పీటర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌కు సిపార్సు చేయగా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మునగనూర్ గ్రామ రెవెన్యూ సర్వే నెం. 83లో బైండ్ల హక్కుల పోరాట సమితి అంబేద్కర్ జ్ఞాన మందిరానికి 20 గుంటల స్థలాన్ని కేటాయించారని, అందుకు ప్రొసీడింగ్‌ను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తమకు కేటాయించిన స్థలం తమదంటూ కుందేటి కిష్టయ్య, అతని భార్య పోచమ్మ కుమారులు ఆనంద్, శివలు తమపై దౌర్జన్యంగా దాడి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీరందరిపై ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాగిళ్ల లక్ష్మణరావు, దేశపాక శ్రీనివాస్, ఇంద్ర పెళ్లి రాజన్న, కోక పరమేష్, నందిగామ కిషన్, నందిగామ పద్మ, చిన్నపాక శ్రీనివాసరావు, చిన్నపాక మల్లేష్, నాగిళ్ల యాదయ్య, చిన్నపాక రామకృష్ణ, కోక వెంకటేష్, చింతల దేవరాజు, గణేష్, సుదర్శన్ ఉన్నారు.

'అయ్యప్ప స్వాముల సమస్యలు పరిష్కరించాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

శబరిమలలో అయ్యప్ప స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అయ్యప్ప ఐక్య వేదిక ప్రతినిదులు కోరారు. ఈ మేరకు తెలంగాణ అయ్యప్ప ఐక్య వేదిక ప్రతినిదులు సచివాలయంలో గురువారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప భక్తులు దర్శనం కోసం గంటల తరబడి దర్శనం క్యూ లైన్‌లలో నిలబడుతున్నారని తెలిపారు. అక్కడ కనీస వసతులు కూడా లేవన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి.. ఒక అధికార బృందాన్ని కేరళ రాష్ట్రానికి పంపించి, తెలంగాణ అయ్యప్ప స్వాములు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి..వెంటనే సమాచారం తెప్పించుకొని పరిష్కారం చేకూర్చే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చా రని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిదులు నాయిని బుచ్చి రెడ్డి గురుస్వామి, బాల క్రిష్ణ గురు స్వామి, రాధ క్రిష్ణ గురుస్వామి, ప్రేమ్ గాంధీ గురుస్వామి, రాకేష్ గురుస్వామి, ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, విజయ భాస్కర్ గురుస్వామి తదితరుల పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే అందరి ధ్యేయం : కోదండరాం



నవతెలంగాణ - ధూల్ పేట్

రాజ్యాంగ పరిరక్షణనే అందరీ ధ్యేయం కావాలని ప్రముఖ విద్యావేత్త, రాజనీతి శాస్త్రవేత్త ఆచార్య కోదండరాం పిలుపునిచ్చారు. ప్రభుత్వ సిటీ కళాశాలలోని రాజనీతి శాస్త్ర విభాగం, కమీషన్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ, ఢిల్లీ సంయుక్తంగా జనవరి 3, 4 తేదీలలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వలసపాలనకు వ్యతిరేకంగా స్వయంపాలన కోసం జరిగిన పోరాటంలో నుండి రాజ్యాంగ అవసరం ఏర్పడిందన్నారు. వ్యవస్థలో ఉన్న అనేక వైరుధ్యాల వలన సమాజం వెనుకబడి ఉందన్నారు. సమాజంలోని వారందరూ శ్రమలో పాలుపంచుకుని, సంపాదనను కూడా సమానంగా పంచుకోవాలన్న అంబేద్కర్ మాటలను ఆయన ఉటంకిస్తూ, అప్పుడే సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ సదస్సులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులకు ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్, కమీషన్ ఉపసంచాలకులు డాక్టర్.షహజాద్, డాక్టర్.అయిజాజ్ సుల్తానా, డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.తిరుపతి, డాక్టర్.శంకర్ డాక్టర్.పావని, డాక్టర్.కృష్ణవేణి, డాక్టర్.శ్రీనివాస్ తదితర ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం చైన్స్ చోరీ చేసే కి'లేడీ' అరెస్ట్



నవతెలంగాణ - హయత్‌నగర్

డబ్బులు, బంగారం ఎవరికి ఊరికే రావు అని లలితా జ్యూవెలర్స్ యజమాని చెప్పిన మాటను ఓ కిలాడీ లేడీ నిరూపించింది. ఈ ఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎల్బీనగర్‌లోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితురాలి వివరాలను డీసీపీ సాయిశ్రీ వెల్లడించారు. సరూర్ నగర్‌లోని బుపేష్ గుప్తా నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గోనెల గౌతమి, నరేందర్ దంపతుల స్వస్థలం జడ్చర్ల మహబూబ్ నగర్ జిల్లా. నరేందర్ సినీ ఇండస్ట్రీలో జూనియర్ ఆర్టిస్టుగా పని చేస్తుండడంతో నగరానికి వలస వచ్చారు. అతనికి వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో బంగారం చైన్స్‌ను చోరీ చేయడం ప్రారంభించింది. గత నెల 31న దిల్‌సుఖ్‌నగర్‌లో ఉన్న లలితా జ్యూవెలర్స్‌లో బంగారం చైన్ కొనేందుకు వెళ్లి, కొంత సేపు సేల్స్ ఎస్క్యూటివ్‌తో మాటలు కలిపి 24గ్రాముల బంగారు గొలుసును తీసుకుని, మళ్ళీ అదే స్టాండ్‌లో నకిలీ బంగారం చైన్ పెట్టి అక్కడి నుంచి పరారైంది. కొంత సేపటికి దుకాణంలో సేల్స్ ఎస్క్యూటివ్‌లు చూసి నకిలీ బంగారాన్ని పసిగట్టగా సరూర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితురాలిని మీర్‌పేటలోని బుపేష్ గుప్తా నగర్‌లో ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నారు. నిందితురాలి వద్ద నుండి 190గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ 12లక్షల రూపాయలు వుంటుందని అంచనా వేశారు. తర్వాత ఆమెను రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, సరూర్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చిలుక ఉపేందర్ రెడ్డిది పెద్ద మనస్సు



కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకుంటూ ఉంటూ, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని తల్లి చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలను ప్రారంభించాడు. పదవి ఉన్నా లేకున్నా జనం గుండెల్లో ఉంటే చాలని అనుకునే నాయకుడు ఆయన. సమాజంలోని అసమానతలను విద్య ద్వారానే రూపుమాపగలమని బలంగా నమ్మి పేదవారికి, అనాథలకు వారి ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం చేస్తుంటాడు. నిస్వార్థంతో సేవ చేస్తే ప్రజలు గుర్తించి, ఆదరిస్తారని అంటూ ఉంటాడు అతనే మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌కు చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి.

నవతెలంగాణ- చైతన్యపురి

చిలుక ఉపేందర్ రెడ్డి రాజకీయ రంగంలో రాణిస్తూనే.. మరోవైపు సమాజ సేవ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సమాజంలోని నిరు పేదలకు, అన్ని వర్గాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరీ గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నాడు. కులమతాలకతీతంగా సహాయం కోసం తన దగ్గరికి వచ్చే అందరికీ తోచిన విధంగా సహాయం చేస్తూ ఉంటాడు. కరోనా కష్టకాలంలో కూడా ఎంతోమందికి నిత్యవసర వస్తువులు, మందులు అందించి వారిని ఆదుకున్నాడు. అటు సమాజ సేవ చేస్తూనే రాజకీయంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. డివిజన్‌లో పనిచేసే జిహెచ్‌ఎంసి కార్మికులకు బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ వారికి అండగా ఉంటున్నాడు. దేవాలయాలకు తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ అందరి మన్నలు పొందుతున్నాడు. పార్టీలకతీతంగా సేవా కొనసాగిస్తూ 'అన్నా' అని పిలిస్తే వారికి అండగా ఉంటూ వస్తున్నాడు. చాలామంది పేద విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సహాయం చేస్తూ, వారి ఉన్నత విద్యకు ఎంతో ప్రోత్సహిస్తున్నాడు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల సదుపాయాలు, విద్యార్థులకు కావలసిన బ్యాగ్స్, పెన్స్ ఇతర వస్తువులను అందజేస్తూ ఉంటాడు. మునగనూరు గ్రామంలో పేద విద్యార్థినుల చదువు కోసం వారి తల్లి హైమావతికి వచ్చే పెన్షన్ నిధుల నుండి 25 వేల రూపాయలు విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన 77 ఏళ్ల వృద్ధురాలికి కంటి ఆపరేషన్ చేయించారు. ఎన్టీఆర్ నగర్ కు చెందిన పేద ముస్లింకి తన సొంత నిధులతో దాదాపు 50 వేల రూపాయలు వెచ్చించి కాలు, చేయి సర్జరీ చేయించి, వారి కుటుంబానికి అండగా నిలిచాడు.

ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతను, పనిని అప్పగించినా ఆ పని పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసి చూపిస్తాడు. పిన్న వయసులోనే అటు సేవారంగం ఇటు రాజకీయరంగంలో రాణిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. కష్టపడి పనిచేసి అనుకున్నది సాధించడంలో పట్టు వదలని విక్రమార్కుడులా ఉంటాడు. పార్టీ ఏ బాధ్యతను అప్పగించినా వాటిని విస్మరించకుండా పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా ముందుంటాడు. సేవా కార్యక్రమాలు చేస్తూనే రాజకీయంగా తన మార్కును చూపిస్తూ డివిజన్‌లో అందరి మన్ననలు పొందుతున్నాడు.









•సామాజిక సేవ తోపాటు పార్టీ బలోపేతానికి కృషి
• పేదల కోసం విస్తృత సేవా కార్యక్రమాలు

'గురుకులాలలో దరఖాస్తులు చేసుకోవాలి'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకోవడానికి అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల, గిరిజన గురుకుల, బీసీ గురుకుల, జనరల్ గురుకులాల 5వ తరగతి ఉమ్మడి ప్రవేశపరీక్ష (VTGCET-2024) తేది 11-02-2024 ఉదయం 11:00 నుండి 01:00 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తు చివరి తేది 06-01-2024 అని అన్నారు. దీనికి గాను ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అర్హులు అని పేర్కొన్నారు. మీ దగ్గరలో ఉన్న మీసేవ సెంటర్లలో లేదా ఇంటర్నెట్ సెంటర్లలోకి వెళ్లి ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చును. అనంతరం ఈ ప్రవేశ పరీక్ష పోస్టర్‌ను అదనపు జిల్లా కలెక్టర్ భూపాల్ రెడ్డిల సమక్షంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పి.రఘునందన్ రావు- కందుకూరు ప్రిన్సిపాల్, కె యాదయ్య-శంషాబాద్ ప్రిన్సిపాల్, ఎమ్.రాజారావు, ఎమ్.రవీందర్ రెడ్డి, సి.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తట్టిఅన్నారం గ్రామ రెవెన్యూ సర్వేనెం. 127/1లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. మూడు సంవత్సరాలుగా ఈ స్థలం కబ్జాపై అనేక ఫిర్యాదులు చేసి, పోరాటం చేయడంతో అధికారులు స్పందించి హద్దురాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ స్థలంలో బోర్డులను ఏర్పాటు చేసినా అక్రమార్కులు వాటిని తొలగించి..అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మునీందర్ రెడ్డి, మల్లయ్య కాజా, సుధాకర్ ఉన్నారు.

రిన్జింగ్ చోడెన్ భూటియా... సిక్కింకి చెందిన మహిళా పారిశ్రామికవేత్త... స్కిన్‌కేర్ బ్రాండ్లను ఉత్పత్తి చేస్తూ గిరిజన మహిళలకు సాధికారత కల్పిస్తోంది. ఆర్గానిక్, హ్యాండ్‌క్రాఫ్ట్ పద్దతిలో స్కిన్‌కేర్ ఉత్పత్తులను తయారు చేసే సంస్థకు ఆమె ఫౌండర్. దీని ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు సబ్బులు తయారు చేయంలో శిక్షణ ఇస్తూ... సొంత వ్యాపారాలు ప్రారంభించేలా వారిని ప్రోత్సహిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...



స్కిన్ కేర్స్ ఉత్పత్తి చేస్తూ...
గిరిజన మహిళలకు సాధికారత కల్పిస్తూ...

అమెరికాలో తన మేనత్తతో కలిసి ఆన్‌లైన్ ఎల క్ట్రానిక్స్ వ్యాపారం ప్రారంభించిన భూటియా 2012లో తన స్వస్థలమైన సిక్కింకు తిరిగి రావాలని నిర్ణయించుకుంది. అయితే ఢిల్లీ కాలుష్యం కారణంగా కొంత ఇది ఇబ్బందికరంగా మారింది. స్థలం అందుబాటు లో లేకపోవడం, భర్త, పిల్లలను పెంపకం, కుటుంబ బాధ్య తలతో కొన్ని ఏండ్లు గడిచి పోయాయి. తన ఇద్దరు పిల్లలు పాఠశాలకు వెళ్ళడం ప్రారంభించిన తర్వాత ఏదో ఒకటి చేయాలనే కోరిక ఆమెలో బలంగా ఏర్పడింది.

ప్లాస్టిక్ నియంత్రించాలని

"నా భర్తకు అతని పూర్వీకుల నుండి కొంత ఆస్తి వచ్చింది. ఉత్తర సిక్కింలోని కబీలో అగాపి ఫార్మ్ అని పిలువబడే దాని చుట్టూ ఒక వ్యవ సాయ నివాసాన్ని నిర్మించాలని నిర్ణయించు కున్నాం. దాని చుట్టూ చెక్క కాటేజీలను నిర్మిస్తున్నాం" అని ఆమె చెప్పారు. ప్లాస్టిక్‌ను నివారించాలనే ఉద్దేశంతో ఆమె ఈ ఆలోచన చేశారు. భూటియా ఇంతకుముందు పశ్చిమ బెంగాల్‌లోని గోరుబతన్‌లో ఒక జంట నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ ఆమె చేతితో తయారు చేసిన సబ్బుల తయారీ గురించి నేర్చుకున్నారు. తమ స్థలాన్ని ఉపయోగించు కోడానికి ఇది తన మొదటి అడుగుగా ఆమె భావించింది. అప్పటి నుండి భూటియా వంట గది నుండి బయటకు వచ్చి చేతితో తయారు చేసిన సబ్బులను తయారు చేయడం ప్రారంభించారు.

ఇతరుల మాదిరిగా కాకుండా...

వ్యాపారం ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే కోవిడ్-19 కారణంగా అగాపి ఫామ్‌లో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 'వివిధ సేంద్రీయ పదార్థాలపై పరిశోధన చేయడానికి, సబ్బు తయారీ గురించి మరింత అర్థం చేసుకోవడానికి నాకు తగినంత సమ యం దొరికింది. దాంతో నేను సబ్బుల తయా రీని కొనసాగించాను. అయితే ఇతర సబ్బు తయారీదారుల మాదిరిగా కాకుండా శతాబ్దా లుగా సిక్కింలో అందుబాటులో ఉన్న ఔషధ మొక్కలపై దృష్టి పెట్టాలనుకున్నాను' అని ఆమె చెప్పారు. ఇదే ఆమె బ్రాండ్ అగాపి సిక్కిమ్‌లో ప్రారంభించేలా చేసింది. ఇది పెద్దఎత్తున చర్మ సంరక్షణ ఉత్పత్తులు, పరిష్కారాలను అందిస్తుంది.

ఔషధ మొక్కల ద్వారా...

మెటీరియల్ కోసం ఇతరులపై ఆధార పడటానికి బదులుగా భూటియా తన చుట్టూ అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించు కోవాలని భావించింది. స్థా నిక ఔషధ మొక్క లను వాడుకోవాలని నిర్ణయించుకుంది. బ్రైట్ పాటి లేదా మగ్‌వోర్ట్ అని పిలవబడే మొక్క ఇన్వాసివ్ రకం కలుపు. ఇందులో ఒత్తిడిని తగ్గించడం, జీర్ణక్రియలో సహాయం చేయడంతో పాటు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్‌గా ప్రసిద్ధి చెందడం వంటి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. బాగా



పెరిగిన పసుపు, కలబంద వంటి మొక్కలు కూడా ఇందులో ఉపయోగిస్తారు.

సామాజిక కోణంలో...

కరోనా తగ్గిన తర్వాత భూటియాకు సిక్కిం లోని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ డిపార్ట్ మెంట్‌తో కలిసి గ్రామంలోని 21 మంది మహిళలకు చేతితో తయారు చేసిన సబ్బులు, చర్మ సంరక్షణ ఉత్ప త్తులను ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చే అవకాశం లభిం చింది. ఇప్పుడు అగాపి సిక్కిం కేవలం వ్యవస్థా పక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, సామాజిక కోణం లో కూడా ఉంది. ఇది నేటికీ కొనసాగుతోంది. 'నేను మహిళలకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించి నప్పుడు పాఠశాలకు వెళ్లలేని, జీవనోపాధికి అవకాశం లేని గిరిజనులను నేను గుర్తించాను. ఆ మహిళలంతా తమ భర్తలపై పూర్తిగా ఆధారపడి ఉన్నారు. కేవలం ఇంటి పనులను మాత్రమే పరిమితమయ్యారు' అని ఆమె పంచుకున్నారు.

ఓ మంచి మార్గంగా...

వారు తమ ఇళ్లను విడిచిపెట్టడానికి, ఇతర మహి ళలతో కలిసి ఉండటానికి, వారి సమస్య లు, కోరికలను పంచుకోవడానికి, రోజులో కొంత సమయం తమ కోసం కేటాయించుకోడానికి ఈ సంస్థ ఓ మంచి మార్గంగా మారింది. మూడు నెలల శిక్షణా తర్వాత 10 మంది మహిళలు హ్యాండ్‌క్రాఫ్ట్ సబ్బులను తయారు చేయడానికి స్వయం సహాయక బృందాన్ని (ఎస్‌హెచ్ జీ) ఏర్పాటు చేసుకున్నారు. రెండేండ్లలో భూటియా 400 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. తన చుట్టూ ఉన్న గిరిజన సంఘాల్లో సాధికారత సాధించేలక్ష్యంతో కొనసాగుతున్నారు. భూటియా యూకేలో ఉన్నప్పుడు ఆర్గానిక్ కాస్మెటిక్ ఫార్ములే షన్ స్కూల్లో ఫార్ములా బటానికా నుండి చర్మ సంరక్షణలో ఆన్‌లైన్ కోర్సును అభ్యసించారు. ఇదే క్రీమ్‌లు, లోషన్‌ల వంటి చర్మ సంరక్షణ ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభించేం దుకు ఆమెను ప్రోత్సహించింది.

చిన్నగా మొదలై...

ఆమె బృందం తయారు చేసిన అన్ని ఉత్పత్తులు ల్యాబ్ ద్వారా ధృవీకరించబడతాయి. ప్రారంభంలో ఆమె చిన్న బ్యాచ్‌లతో ఉత్పత్తు లను తయారు చేయడం ప్రారంభించి వాటిని జెడబ్ల్యు మారియట్, తాజ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వంటి హోటళ్లకు సరఫరా చేశారు. ఇతర అమ్మ కాలు తమకున్న పరిచయాలు, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా జరిగాయి. ప్రస్తుతం ఉత్పత్తులు వారి సొంత వెబ్‌సైట్ అగాపిసికిమ్.కామ్‌లో అందుబాటులో ఉన్నాయి.

మహిళలను సిద్ధం చేస్తూ...

'స్థానికంగా అవోకాడోలు పుష్కలంగా లభి స్తు న్నాయి. అలాగే సీజన్లో నారింజ కూడా దొరుకుతాయి. ఇలాంటి సహజ పదార్థాలను ఉపయోగించి ఉత్పత్తు లను తయారు చేస్తున్నాం. వ్యాపారంతో పాటు నేను సిక్కింలోని వివిధ మూలల నుండి వచ్చిన మహిళలను కలుస్తూనే ఉంటాను. వారికి ఉత్పత్తులను ఎలా తయా రు చేయాలో నేర్పించడమే కాకుండా మార్కెటింగ్, ప్యా కేజింగ్, పంపిణీ నైపుణ్యాలలో కూడా వారిని సిద్ధం చేస్తాను. ఇప్పుడు వారు ఎక్కువగా ఫెయిర్లు, ఎగ్జిబిషన్ వంటి ప్రభుత్వ ఛానెల్‌ల ద్వారా అమ్ముతారు. అలాగే ఇతర మార్గాల ద్వారా కూడా అమ్మకాలు పెంచాలని భావిస్తున్నాను' అంటూ ఆమె తన మాటలు ముగించారు.



లవంగం టీ గురించి తెలుసా..!

లవంగం టీ ఒక హెర్బల్ టీ మాత్రమే కాదు, ఇది శరీరానికి కావాల్సిన అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కొన్ని సందర్భాలలో అతిగా తింటుంటాం. అలాంటి సమయంలో ఆ ఆహారం త్వరగా జీర్ణమవడానికి ఈ టీ చక్కని పరిష్కారం. అంతేకాదు, ఒత్తిడిని తగ్గించడంలో, రక్తంలో చక్కెరలో స్థాయి ఆకస్మిక పెరుగుదల, తగ్గుదలలను నియంత్రించడంలో సహాయ పడుతుంది. అతిగా తిన్న తర్వాత లవంగం టీ ఎందుకు తాగాలి అనే కారణాలను తెలుసుకుందాం...

జీర్ణక్రియ మెరుగుదలకు..

లవంగం టీ దాని జీర్ణ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. లవంగాలలోని సహజ సమ్మేళనాలతో కలిపి, ఈ వేడి టీ జీర్ణక్రియలో సహాయపడుతుంది. లవంగంలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు దీనిని ఎఫెక్టివ్ ఫ్రెషనర్‌గా చేస్తాయి. లవంగం టీని సిప్ చేయడం ద్వారా భోజనం తర్వాత నోటి దుర్వాసనను నిలువరించేందుకు సహాయపడుతుంది, తద్వారా మీరు తక్షణమే రిఫ్రెష్ అవ్వవచ్చు.



వాపును తగ్గిస్తుంది

లవంగాలలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ సున్నితమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రభావం రిచ్ లేదా స్పైసీ ఫుడ్స్ తీసుకున్న తర్వాత ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది

అధ్యయనాల ప్రకారం, లవంగాలను నమలడం వల్ల మెరుగైన ఇన్సులిన్ స్థాయిలను అందిస్తుంది. రక్తప్రవాహంలోకి నిరంతరం శక్తిని విడుదల చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర పెరుగుదలను నియంత్రిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ టీ వాసన ఒత్తిడి, ఆందోళన నుండి ఉపశమనం కలిగించే ప్రయోజనకరమైన లక్షణాలను కలిగి ఉంటుంది. చాలా ఒత్తిడికి గురైనప్పుడు లవంగం టీ తాగడం వల్ల మీ మానసిక స్థితి మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది లవంగాలలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి, ఇందులో విటమిన్ సి కూడా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. భోజనం తర్వాత లవంగం టీ తాగడం వల్ల అవసరమైన పోషకాలు అందుతాయి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహకరిస్తాయి.

కాంగ్రెస్‌లో వైఎస్‌ఆర్‌టీపీ విలీనం

(మొదటిపేజీ తరువాయి)

వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీ ఆదేశిస్తే ఆంధ్రలోనే కాదు,
అండమాన్ లోనైనా పని చేస్తా: వైఎస్ షర్మిల

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం చాలా సంతోషంగా ఉందని, నేటి నుంచి కాంగ్రెస్‌లో వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ భాగస్వామ్యమవుతుండడం నాకు ఎనలేని సంతోషాన్ని కలిగిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు ఇచ్చినా స్వీకరిస్తాననన్నారు. పార్టీ ఆదేశిస్తే ఆంధ్రప్రదేశ్ కాదు, అండమాన్ లోనైనా పని చేస్తానని అన్నారు. ఇందుకు అనుగుణంగా రానున్న ఎన్నికల్లో పార్టీ ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానని స్పష్టం చేశారు. పార్టీలో తనకు ఏ బాధ్యత ఇస్తారనేది రెండు రోజుల్లో తేలుతుందని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది తన తండ్రి రాజశేఖర్ రెడ్డి ఆశయమన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం పార్టీలో చేరానని, అందుకోసం పని చేస్తానని చెప్పారు. రాజన్న రాజ్యం దేశమంతటా వస్తే సంతోషమే కదా! అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద లౌకికవాద పార్టీ అని అన్నారు. అన్ని వర్గాలను, అందరినీ కలుపుతూ కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. ఒక క్రిస్టియన్ గా మణిపూర్ లో చర్చిల కూల్చివేత తనను తీవ్రంగా బాధించిందని, సెక్యులర్ పార్టీ అధికారంలో లేకపోతే ఏం జరుగుతుందనడానికి ఇదొక నిదర్శనమని బీజేపీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

ఏపీలో జగన్ ఓటమి ఖాయం: మాణిక్కం ఠాకూర్

ఏపీలో సీఎం జగన్ ఓటమి ఖాయమని ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్కం ఠాకూర్ అన్నారు. వైసీపీ గ్రౌండ్ కోల్పోతుందని, ఆ పార్టీని జగన్ పార్టీగా మాత్రమే పిలుస్తున్నారని చెప్పారు. ఏపీలో ఇండియా కూటమిలో ఉన్న పార్టీలతో పొత్తు ఉంటుందని చెప్పారు.

రిపబ్లిక్ డే నుంచి రూ.2500 స్కీమ్ !

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు సేకరించారు. వాటి వివరాలను కూడా ప్రత్యేకంగా నమోదు చేసేలా పోర్టల్‌లో అవకాశం కల్పించారు.

రేషన్‌కార్డు లేనివారికి ఎలా?

రేషన్‌కార్డు ఉన్న మహిళలకు మహాలక్ష్మి పథకంతో పాటు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందించడం సులువుగా ఉంటుంది. ఇదే సమయంలో రేషన్ కార్డు లేని వారు తమ పరిస్థితేంటని ఆందోళన చెందుతున్నారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి కూడా స్పష్టమైన ఆలోచనతో ఉన్నట్టు ఉన్నతాధికారుల ద్వారా తెలిసింది. ఈ మేరకు రాతపూర్వక ఆదేశాలు రానప్పటికీ డాటా ఎంట్రీ పూర్తికాగానే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి కుటుంబ వివరాలను అధికారులతో ప్రత్యేకంగా సర్వే చేయించి వారి అర్హతపై గ్రామపంచాయతీ ద్వారా తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. ఈ విధంగా నూతన రేషన్‌కార్డు కు అర్హులను కూడా గుర్తించి వారికి కూడా మహాలక్ష్మి సహా అన్ని పథకాలను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపే వీలైనంత మేరకు ఎక్కువ మంది లబ్దిదారులకు రూ.2500 అందేలా చూడాలని రాష్ట్ర సర్కారు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.

రజక ,నాయి బ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రజక, నాయి బ్రాహ్మణ సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా లాండ్రీలు, ధోబీ ఘాట్లు, హెయిర్ కటింగ్ సెలూన్లు విద్యుత్ సంస్థలకు బాకీ పడ్డ రూ. 90.89 కోట్ల బాకాయిలను త్వరలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇందుకు కావాల్సిన నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు లేక రాసినట్టు తెలిపారు. సెలూన్‌న్లు, లాండ్రీలు, ధోబీ ఘాట్లకు విద్యుత్ అధికారులు కనెక్షన్ కట్ చేయరని తెలిపారు.

అద్దె బస్సు సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ : టీఎస్‌ఆర్టీసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అద్దె బస్సు యజమానుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌ఆర్టీసీ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని బస్సు భవన్‌లో హైర్‌బస్సు యాజమానులతో ఆర్టీసీ యాజమాన్యం సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా ఐదు సమస్యలను వారు సంస్థ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సంస్థ ఉన్నతాధికారులతో కలిసి చర్చించారు. వీటి పరిష్కారానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు టీఎస్‌ఆర్టీసీ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ కమిటీ సిఫారసులను పరిశీలించిన తర్వాత.. ఆ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుందని హైర్ బస్సు యాజమానులకు వివరించింది. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. "హైర్ బస్సు యాజమానులు కొన్ని అంశాలను టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. మహాలక్ష్మి స్కీం అమలు తర్వాత ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి చర్చించాం. రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఆ కమిటీ అన్ని అంశాలను శాస్త్రీయ కోణంలో పరిశీలిస్తుంది. సంస్థ బస్సులు, హైర్ బస్సుల డేటాను క్రోడికరించి.. ఒక నిర్ణయం తీసుకుంటుంది. దీనిపై హైర్ బస్సు యాజమానులు సానుకూలంగా స్పందించారు." అని టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు.

ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సమ్మె వాయిదా
రాష్ట్ర అద్దె బస్సు యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ రెడ్డి

ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సమ్మెను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బస్సు భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ అధికారులతో సమావేశంలో అధికారులు సానుకూలంగా స్పందించడం వల్ల సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామన్నారు. పదో తేదీ వరకు సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో తాము భాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నామన్నారు.

అయితే ఈ పథకంలో భాగంగా తమ బస్సుల్లో కెపాసిటీకి మించి 100 నుంచి 120 వరకు ప్రయాణికులు ఎక్కుతున్నారని.. అదేవిదంగా ప్రతీ కిలోమీటర్‌కు బస్సును ఆపుతున్నారని తెలిపారు ఓవర్ లోడ్ కారణంగా కేఎంపీలు తగ్గించాలని కోరారు. అగ్రిమెంట్ ప్రకారం 10వ తేదీ వరకు బిల్లులు చెల్లించాలన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్‌కు ఇస్తున్న మాదిరిగా తమకు కూడా ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓవర్ లోడ్ కారణంగా బస్సుల మెయింటెనెన్స్ పెరుగుతుంది కావున మెయింటెనెన్స్ పెంచాలని కోరారు. ఈ సమస్యలను గడువులోగా తీర్చకపోతే యధావిధిగా సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. జనరల్ సెక్రెటరీ మైపాల్ రెడ్డి, కోశాధికారి, సత్యం బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

నిర్మాణం గురించి శ్రద్ధే లేదు..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'గత పదేండ్లుగా మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు.. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులెవ్వరూ పలకరించిన దిక్కు లేదు...' అంటూ బీఆర్‌ఎస్ క్షేత్రస్థాయి నేతలు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత కూడా సంస్థాగత లోపాలపై సమీక్షల్లేవని వారు వాపోయారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ నిర్మాణ లోపాలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయనీ, ఇప్పటికీ వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నించటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే ముమ్ముందు పరిస్థితి మరింత జఠిలమవుతుందంటూ వారు హెచ్చరించారు. బీఆర్‌ఎస్ పార్లమెంటు స్థానాల వారీగా సన్నాహక సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభమైన సంగతి విదితమే. ఇందులో భాగంగా గురువారం కరీంనగర్ ఎంపీ స్థానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, సీనియర్ నేతలు పోచారం శ్రీనివాసరెడ్డి, మధుసూదనాచారి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను విస్పష్టంగా చెప్పినట్టు సమాచారం. ముఖ్యంగా తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా ఉన్న టీఆర్‌ఎస్ పేరును బీఆర్‌ఎస్‌గా మార్చిన తర్వాత... కిందిస్థాయిలో గందరగోళం ఏర్పడిందంటూ వారు తెలిపారు.

జాతీయ స్థాయిలో క్రియాశీలక పాత్ర పోషించాలనే ఉద్దేశంతో పార్టీ పేరును బీఆర్‌ఎస్‌గా మార్చటం మంచిదే అయినా...అది ప్రతికూలంగా మారి, పార్టీ క్యాడర్‌లోనూ, ప్రజల్లోనూ అయోమయాన్ని సృష్టించిందంటూ ఆవేదన వ్యక్తం చేసినట్టు వినికిడి. అందువల్ల బీఆర్‌ఎస్ పేరును తిరిగి టీఆర్‌ఎస్‌గా మారిస్తే బాగుంటుందంటూ పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. దీంతోపాటు 'పార్టీ అధినేత కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావు కూడా జిల్లాల లీడర్లకు, క్యాడర్లకు అందుబాటులో లేకపోవటం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలకు కారణమైంది. అందువల్ల వారు ముగ్గురూ ఇప్పటికైనా అందరికీ అందుబాటులో ఉండాలి. కేటీఆర్, హరీశ్‌ల మధ్య అంతరం నానాటికీ పెరిగిపోతుందనే భావన పార్టీ నాయకుల్లో నెలకొన్నది.

అందువల్ల వారి మధ్య సఖ్యత పెరగాలి. అది పెరిగిందనే వాతావరణాన్ని తక్షణమే కల్పించటం ద్వారా నాయకుల్లో విశ్వాసాన్ని పెంచాలి...' అని పలువురు నేతలు నిర్మొహమాటంగా చెప్పినట్టు సమాచారం. ఇలాంటి దిద్దుబాటు చర్యలన్నింటినీ తక్షణమే చేపట్టకపోతే రానున్న పార్లమెంటు ఎన్నికల్లోనూ ఇబ్బందులు తప్పవంటూ వారు ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ అంశాలన్నింటినీ నోట్ చేసుకున్న కేటీఆర్, హరీశ్, ఇతర సీనియర్లందరూ వాటిని పరిగణనలోకి తీసుకుని, పాటిస్తామంటూ నేతలకు సర్ది చెప్పారు. మరోవైపు పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా శుక్రవారం చేవెళ్ల ఎంపీ స్థానంపై సమీక్ష నిర్వహించనున్నారు. ఆ స్థానానికి ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి పేరును కేసీఆర్ ఖరారు చేసిన సంగతి తెలిసిందే.

కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్

(మొదటిపేజీ తరువాయి)

వేర్వేరుగా అప్పీళ్లను దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ అభినంద్‌కుమార్ షావులి, జస్టిస్ నామారావు రాజేశేశ్వర్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం తీర్పు చెప్పింది.

కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గతంలో నిర్వహించిన రాత పరీక్షలో నాలుగు ప్రశ్నలను తొలగించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును పలువురు అభ్యర్థులు సవాల్ చేశారు. ఆ తీర్పును మార్పు చేసిన బెంచ్ తాజాగా తీర్పును వెలువరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలని, జేఎన్‌టీయూ ప్రొఫెసర్లకు కమిటీలో ఆస్కారం ఉండకూదని చెప్పింది.

తెలుగు అనువాదం చేయని నాలుగు ప్రశ్నలను తొలగించాకే మూల్యాంకనం చేయాలనీ, ఆ తర్వాత అందుకు అనుగుణంగా అర్హుల జాబితా ప్రకటించాలని గతంలో సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. సుమారు ఐదు వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి రెండేండ్ల క్రితం బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. అదే ఏడాది రాత పరీక్షను కూడా నిర్వహించింది. పేపర్‌లో నాలుగు ప్రశ్నలను తెలుగులో అనువాదం చేయలేదన్న వాదనలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేసిన అప్పీళ్లపై హైకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చేయబోయే సిఫార్సులకు అభ్యర్థులు, బోర్డు కట్టుబడి ఉండాలని, ఇదంతా నాలుగు వారాల్లోగా పూర్తి చేయాలని బోర్డును ఆదేశించింది.

కేటీఆర్‌కు అవగాహన రాహిత్యానికి నిదర్శనం

- అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

.కాంగ్రెస్ 420 హామీలంటూ మాజీ మంత్రి కేటీఆర్ బుక్‌లెట్‌ను విడుదల చేయడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే కొలమానమని ఆయనకు తెలియకపోవడం విచారకరమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయనకు ప్రజాస్వామ్యం పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రజల చేతిలో చీత్కారానికి గురై కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి తీరుతామని తెలిపారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న మున్సిపల్ శాఖలో ఆయన 420 వ్యవహారాలను త్వరలోనే బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ తుడిచిపెట్టుకుపోతుందని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో పరిణితి చెందిన నాయకునిగా పాలన సాగిస్తూ... గత ముఖ్యమంత్రులను మరిపిస్తున్నారని బండి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జగన్..జర జాగ్రత్త..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జాగ్రత్తగా వ్యవహరించాలంటూ బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్... ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి సూచించారు. అతి అంచనాలు, అతి ఆత్మవిశ్వాసానికి పోయి తెలంగాణలో తాము దెబ్బతిన్నామని ఆయన వాపోయారు. అందువల్ల పార్టీలో ఉన్న లోపాలు, లోటుపాట్లు, బలహీనతలను సరిదిద్దుకుని ముందుకు పోవాలంటూ సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ తుంటి శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ నందినగర్‌లోని తన సొంతింటిలో విశ్రాంతి తీసుకుంటున్న సంగతి విదితమే. ఆయన్ను పరామర్శించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ గురువారం విచ్చేశారు. బేగంపేట ఎయిర్‌పోర్టులో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి తదితరులు జగన్‌కు స్వాగతం పలికారు. అక్కడి నుంచి కేసీఆర్ ఇంటికి చేరుకున్న జగన్‌కు... మాజీ మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస యాదవ్, మహమూద్ అలీ, ఎంపీ జోగినేపల్లి సంతోశ్‌కుమార్ తదితరులు స్వాగతం పలికారు. కేటీఆర్, జగన్ ఈ సందర్భంగా ఆలింగనం చేసుకున్నారు.

అనంతరం కేసీఆర్‌ను పరామర్శించిన జగన్... ఆయన త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిరువురూ దాదాపు గంట సేపు ఏకాంతంగా భేటీ అయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి, అందుకుగల కారణాలు, సిట్టింగులను మార్చకపోవటం వల్ల జరిగిన నష్టం, పదేండ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ అనూహ్యంగా ప్రభుత్వంలోకి రావటం, అంతకంటే అనూహ్యంగా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేపట్టటం తదితరాంశాలు వారిద్దర మధ్య చర్చకొచ్చినట్టు తెలిసింది. టీడీపీ పోటీలో లేకపోవటం, వైఎస్‌ఆర్‌టీపీ పోటీ చేయకపోవటం తదితరాంశాలు కూడా తమకు ప్రతికూలంగా మారాయని కేసీఆర్ ఈ సందర్భంగా వివరించారు. మరోవైపు ఏపీలో మారుతున్న రాజకీయ సమీకరణాలు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దోస్తీ, తన సోదరి షర్మిల కాంగ్రెస్‌లో చేరటం, తద్వారా ఉత్పన్నమయ్యే పరిణామాలపై జగన్...కేసీఆర్‌కు వివరించినట్టు సమాచారం. ఏదేమైనా రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దంటూ కేసీఆర్... ఏపీ సీఎంకు సూచించారు. జగన్ వెంట ఏపీ ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘురాం, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి తదితరులున్నారు. జగన్ ఈ సందర్భంగా కేసీఆర్‌కు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేసీఆర్ నివాసానికి విచ్చేసిన జగన్...1.30 గంటలకు అక్కడి నుంచి తిరిగి ఏపీకి బయల్దేరారు.

మెప్పించే సరికొత్త ప్రేమకథ


కిషోర్ కేఎస్‌డి

కిషోర్ కేఎస్ డి, దియా సితెపల్లి హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా 'ప్రేమకథ'. ఈ చిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్ పీ, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మించాయి. విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిర్మాతలు. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహ నిర్మాత. శివశక్తి రెడ్ డీ దర్శకుడు. నేడు ఈ సినిమా థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో గురువారం చిత్ర ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు శివశక్తి రెడ్ డీ మాట్లాడుతూ, 'రియాల్టీకి దగ్గరగా ఉండే సినిమా. మీరంతా ఈ కథకు కనెక్ట్ అవుతారని ఆశిస్తున్నా' అని తెలిపారు. సినిమా తీయడం కన్నా దాన్ని కరెక్ట్‌గా రిలీజ్ చేయడం పెద్ద టాస్క్‌గా మారింది. ఈ సినిమా రిలీజ్‌లో మధుర శ్రీధర్, బేబి ప్రొడ్యూసర్ ధీరజ్, శింగనమల కల్యాణ్ హెల్ప్ చేశారు. ప్రేక్షకులు మా సినిమాకి సక్సెస్ అందిస్తారని కోరుకుంటున్నా' అని నిర్మాత విజయ్ చెప్పారు. మరో నిర్మాత సుశీల్ మాట్లాడుతూ, 'నాకు తెలుగు చిత్ర పరిశ్రమ కొత్త. మలయాళంలో మూవీస్ చేశాను. ఒక మంచి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ ఇది. ఒక కొత్త లవ్ స్టోరీని ఈ సినిమాలో చూపిస్తున్నాం. మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాం' అని చెప్పారు.


అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నటి పావల శ్యామలకు రూ.25వేలు ఆర్థిక సాయం అందించిన 'మనం సైతం' కాదంబరి కిరణ్

నవచిత్రం

డైమండ్ అన్వేషణలో పింకీ



విఆర్ పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మావతి సమర్పణలో కిరణ్, మౌర్యాణి జంటగా సుమన్, శుభలేఖ సుధాకర్, రవి అట్లూరి ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'పింకీ'. సీరపు రవి కుమార్ దర్శకత్వంలో పసుపులేటి వెంకట రమణ నిర్మిస్తోన్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి మొదటి వారంలో విడుదలకు సిద్ధమవుతోంది.

ఈ సందర్భంగా గురువారం ఫిలించాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాతలు ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సాయి వెంకట్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

హీరో కిరణ్ మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో హీరోగా అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు' అని అన్నారు. 'దర్శకుడిగా ఇది నా మొదటి సినిమా. నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా సినిమా బాగా రావడానికి సహకరించారు. ఒక డైమండ్ కోసం జరిగే అన్వేషణే ఈ చిత్రం. ఫ్యామిలీ, సస్పెన్స్ థ్రిల్లర్ ఇది' అని దర్శకుడు సీరపు రవి కుమార్ చెప్పారు. నిర్మాత పసుపులేటి వెంకట రమణ మాట్లాడుతూ, "జరిగిన కథ, జనం' చిత్రాలు స్వీయ దర్శకత్వంలో నిర్మించాను. వాటికి మంచి పేరొచ్చింది. ఆదర్శ భావాలతో ఆ రెండు చిత్రాలు చేశాను. ప్రజంట్ జనం పార్ట్ 2 షూటింగ్‌లో ఉంది. సీరపు రవి కుమార్ చెప్పిన కథ నచ్చడంతో ఈ చిత్రాన్ని నిర్మించాను. ఇప్పటికే షూటింగ్ పూర్తయింది. సెన్సార్ పనులు జరుగుతున్నాయి' అని తెలిపారు.

హను-మాన్ ఆద్యంతం అత్యద్భుతం

\- నిర్మాత నిరంజన్‌రెడ్డి



డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తేజ సజ్జ కాంబోలో రూపొందిన సినిమా 'హను-మాన్'. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈనెల 12న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత కె నిరంజన్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు.

'నిర్మాతగా ఇది నా మొదటి సినిమా. తొలి సినిమానే ఇంత గ్రాండ్ స్కేల్‌లో చేయడం, సంక్రాంతికి సినిమాని విడుదల చేయటం చాలా సంతోషంగా ఉంది. సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్‌తో కూడిన సూపర్ హీరో జోనర్ మూవీ ఇది. ఆంజనేయ స్వామి చిరంజీవి. ఆయన ఇప్పటికీ హిమాలయాల్లో తపస్సు చేస్తూ ఉన్నారని మనం నమ్ముతాం. హనుమాన్ మన రియల్, యూనివర్సల్ సూపర్ హీరో. ఆంజనేయ స్వామిని ఎలా చూద్దామని అనుకుంటారో ఈ సినిమా చూసి బయటికి వచ్చినపుడు అది ఫుల్ ఫిల్ అవుతుంది. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా ఆనందంగా ఫీలౌతారు. ఒక్కమాటలో చెప్పాలంటే సినిమా ఆద్యంతం అత్యద్భుతంగా ఉంటుంది. దర్శకుడు ప్రశాంత్ వర్మ విజన్. ఈ కథ చెప్పినప్పుడే గ్లోబల్ ఆడియన్స్‌ని ఆకట్టుకునేలా ఉంది. మార్వల్ డీసిలా మన ఇండియన్ సినిమాకి ఒక ఫ్రాంచైజ్ లేదు. అలా మనకీ ఒక ఫ్రాంచైజ్ ఉండాలని ఈ సినిమా చేశాం. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఇది పెద్దది అవుతుందనే నమ్మకంతో చేశాం. మా నమ్మకాన్ని నిజం చేస్తూ బిజినెస్ కూడా అద్భుతంగా జరిగింది. తెలుగు రాష్ట్రాలలో కేవలం థియేట్రికల్‌గా 20కోట్లు జరిగింది. మాకున్న స్టార్ కాస్ట్‌కి ఇది హ్యూజ్ నెంబర్. ఓవర్సీస్, కర్ణాటక, నార్త్ ఇండియాతో పాటు నాన్ థియేట్రికల్‌లో చాలా మంచి బిజినెస్ జరిగింది. సంక్రాంతికి దాదాపు ఏడెనిమిది సినిమాలు ఉన్నాయి. అయితే మా ప్రాజెక్ట్ వరకూ విజయంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. బాలీవుడ్‌లో దాదాపు 200 స్క్రీన్స్‌లో రిలీజ్ చేస్తున్నాం. చిరంజీవి ఈ సినిమాలో ఉన్నారా లేదా అనేది సర్ప్రైజ్. సినిమాలో ఎన్ని సర్‌ప్రైజ్‌లు ఉన్నాయనేది తెరపై చూసినప్పుడే తెలుస్తుంది (నవ్వుతూ). చిరంజీవి ప్రీరిలీజ్ ఈవెంట్‌కి వస్తున్నారు. ఇందులో కోటి అనే సర్ప్రైజ్ రోల్ ఉంది. దీనికి రవితేజ వాయిస్ ఓవర్ చెప్పడం ఆనందంగా ఉంది'.

మంచి కంటెంట్ ఉన్న సినిమా

ప్రణవ్, షజ్ఞ శ్రీ హీరో, హీరోయిన్లుగా శ్రీనాథ్ పులకురం దర్శకత్వంలో కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మిస్తున్న సినిమా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల'. ఈ సినిమాలోని రెండో సాంగ్ 'చల్లగాలి..' అంటూ సాగే రొమాంటిక్ వీడియో సాంగ్‌ని రిలీజ్ చేశారు.

ఇప్పటివరకు లిరికల్ సాంగ్స్ రిలీజ్ అవ్వడమే కానీ ఫస్ట్ టైం మూవీకి సంబంధించిన వీడియో సాంగ్ మూవీ రిలీజ్‌కి ముందే రిలీజ్ చేయడం విశేషం.

సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, '2000 బ్యాక్‌డ్రాప్ నేటివిటీకి తగినట్టుగా సినిమాను తీసుకొచ్చారు. విజువల్స్ చాలా బాగున్నాయి. మంచి కంటెంట్ ఉన్న సినిమా' అని చెప్పారు.


షజ్ఞ శ్రీ, ప్రణవ్

'ఈ కాలంలో ప్రైవేట్ కాలేజీలు తప్ప ప్రభుత్వ జూనియర్ కళాశాల అనే మాట చాలా తక్కువ వినిపిస్తోంది. పుంగనూరు గ్రామంలో జరిగిన ఒక రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా తెరకెక్కించాం' అని దర్శకుడు శ్రీనాథ్ పులకురం చెప్పారు.

నిర్మాత భువన్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, 'దర్శకుడు శ్రీనాథ్ మంచి కాన్సెప్ట్‌తో కొత్త కథగా ఈ సినిమాను మీ ముందుకు తీసుకురాబోతున్నాడు' అని తెలిపారు. 'డైరెక్టర్ శ్రీనాథ్ నన్ను నమ్మి సెలెక్ట్ చేశారు. షార్ట్ ఫిలిమ్స్ చేసుకుంటూ ఒక యాక్టర్‌గా ఎదగాలనుకున్న నన్ను హీరోను చేశారు' అని హీరో ప్రణవ్ చెప్పారు. హీరోయిన్ షజ్ఞ శ్రీ మాట్లాడుతూ, 'చిన్మయి పాడిన 'చల్లగాలి..' పాట మంచి సక్సెస్ అవుతుంది' అన్నారు.

2021 ఆరంభంలో ఆసీస్ కంచుకోట గబ్బా (బ్రిస్బేన్)లో విజయంతో కంగారూలకు గర్వభంగం చేసిన టీమ్ ఇండియా.. తాజాగా 2024 న్యూ ఇయర్ టెస్టులో దక్షిణాఫ్రికాకు దిమ్మదిరిగే విజయం సాధించింది. సఫారీ కంచుకోట కేప్‌టౌన్‌లో తొలిసారి టెస్టు విజయం నమోదు చేసి.. న్యూలాండ్స్ కోటను బద్దలు కొట్టింది. 32 ఏండ్లలో కేప్‌టౌన్‌లో ఏడు టెస్టులు ఆడిన భారత్.. ఆతిథ్య జట్టుకు షాక్ ఇచ్చింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 1-1తో సమం చేసింది.


పేస్ ప్రజంభనంలో భారత్ పైచేయి సాధించింది. మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా వరుస ఇన్నింగ్స్‌ల్లో ఆరు వికెట్ల ప్రదర్శనతో నిప్పులు చెరుగగా.. సఫారీసేన 55, 176 పరుగులకే పరిమితమైంది. 79 పరుగుల ఊరించే లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి 12 ఓవర్లలోనే ఛేదించింది.


అదరగొట్టారు : కేప్‌టౌన్ టెస్టులో చారిత్రక విజయం అనంతరం భారత జట్టు గ్రూప్ ఫోటో

కేప్‌టౌన్ కోట బద్దలు!

- రెండో టెస్టులో భారత్ రికార్డు విజయం
- 7 వికెట్ల తేడాతో ఆతిథ్య సఫారీ చిత్తు
- బుమ్రా సిక్సర్, మార్క్‌రామ్ శతకం

1-1తో ఫ్రీడమ్ టెస్టు సిరీస్ సమం


బూమ్‌బూమ్ : ఆరు వికెట్లతో చెలరేగిన జస్‌ప్రీత్ బుమ్రా (6/61)

నవతెలంగాణ-కేప్‌టౌన్

సఫారీ గడ్డపై భారత్ చరిత్ర సృష్టించింది. ఇన్నాండ్లూ అందని ద్రాక్షగా కనిపించిన కేప్‌టౌన్ టెస్టు విజయం ఎట్టకేలకు టీమ్ ఇండియా సొంతమైంది. రెండు రోజుల్లోనే ముగిసిన టెస్టు సమరంలో ఆతిథ్య సఫారీ పేసర్లను తలదన్నే ప్రదర్శన భారత పేసర్లు కనబరిచారు. స్వల్ప స్కోర్లు నమోదైన టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. 1-1తో ఫ్రీడమ్ టెస్టు సిరీస్‌ను సమంగా పంచుకుంది. 79 పరుగుల ఊరించే ఛేదనలో ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (28, 23 బంతుల్లో 6 ఫోర్లు), రోహిత్ శర్మ (16 నాటౌట్) మెరవటంతో 12 ఓవర్లలోనే టీమ్ ఇండియా ఉత్కంఠకు తెరదించింది. దక్షిణాఫ్రికా ఓపెనర్ ఎడెన్ మార్‌క్రామ్ (106, 103 బంతుల్లో 17 ఫోర్లు, 2 సిక్స్‌లు) అసమాన శతకంతో ఆకట్టుకున్నాడు. సహచర బ్యాటర్లు పేకమేడలా కుప్పకూలినా.. ఓ ఎండ్‌లో మార్‌క్రామ్ పరుగులు పిండుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 176 పరుగులు చేయగా.. ఇన్నింగ్స్ పరాజయం నుంచి తప్పించుకుంది. భారత పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా (6/61) ఆరు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. వీడ్కోలు హీరో డీన్ ఎల్గర్‌తో కలిసి జస్‌ప్రీత్ బుమ్రా సంయుక్తంగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును పంచుకున్నాడు. హైదరాబాదీ స్టార్ మహ్మద్ సిరాజ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు సొంతం చేసుకున్నాడు. భారత్, దక్షిణాఫ్రికా కెప్టెన్లు రోహిత్ శర్మ, డీన్ ఎల్గర్‌లు గాంధీ మండేలా ఫ్రీడమ్ టెస్టు సిరీస్ ట్రోఫీని సంయుక్తంగా అందుకున్నారు.

ఉత్కంఠ రేపినా..! : చారిత్రక టెస్టు విజయం, ఫ్రీడమ్ సిరీస్ సమం చేసే సువర్ణావకాశం. అందుకు భారత్ ముందున్న లక్ష్యం 79 పరుగులు. ఆధునిక క్రికెట్‌లో ఇదో సవాలే కాదు. కానీ కేప్‌టౌన్‌లో పేసర్ల వీరంగం చూసిన తర్వాత ఆ మాట అనలేం. తొలి ఇన్నింగ్స్‌లో 0 సున్నా పరుగులకే చివరి ఆరు వికెట్లు కోల్పోవటం వెంటాడుతూనే ఉంది. దీంతో భారత్ ఛేదన ఉత్కంఠ రేపింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (28) ఓ ఎండ్‌లో కెప్టెన్ రోహిత్ అండతో రెచ్చిపోయాడు. ఆరు ఫోర్లతో ఎదురుదాడి చేశాడు. లక్ష్యాన్ని కరగదీశాడు. రోహిత్ శర్మ (16 నాటౌట్) దూకుడు చూపించాడు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 44 పరుగులు జోడించారు. దీంతో డ్రెస్సింగ్‌రూమ్ వాతావరణం కాస్త తేలికపడినా.. సఫారీ శిబిరంలో ఆశలు ఆవిరి కాలేదు. శుభ్‌మన్ గిల్ (11), విరాట్ కోహ్లి (12) విలువైన పరుగులు జోడించారు. శ్రేయస్ అయ్యర్ (4 నాటౌట్) ఓ బౌండరీతో ఉత్కంఠకు తెరదించి, సంబురాలకు తెరతీశాడు. సఫారీ బౌలర్లలో రబాడ, బర్గర్, జాన్సెన్‌లు తలా ఓ వికెట్ పడగొట్టారు.

బుమ్రా బూమ్ : ఓవర్‌నైట్ స్కోరు 62/3తో రెండో రోజు బ్యాటింగ్ మొదలెట్టిన దక్షిణాఫ్రికాకు భారత పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా చుక్కలు చూపించాడు. బూమ్ బూమ్ ప్రదర్శనతో చెలరేగిన బుమ్రా.. కేప్‌టౌన్‌లో రెండో ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. డెవిడ్ బెడింగ్‌హామ్ (11) ఓవర్‌నైట్ స్కోరుకే బుమ్రాకు దాసోహం అయ్యాడు. కైల్ వెరెనె (9), మార్కో జాన్సెన్ (11), కేశవ్ మహరాజ్ (3), లుంగిసాని ఎంగిడి (8)లు బుమ్రా పేస్‌కు పడిపోయారు. ఓ ఎండ్‌లో వికెట్ల జాతర సాగినా.. మరో ఎండ్‌లో ఎడెన్ మార్‌క్రామ్ (106) అసమాన శతక ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. 17 ఫోర్లు, 2 సిక్స్‌లు సంధించిన మార్‌క్రామ్.. 102.91 స్ట్రయిక్‌రేట్‌తో మెరిశాడు. రెండు జట్ల నుంచి మరో బ్యాటర్ కనీసం అర్ధ సెంచరీ సాధించని పిచ్‌పై 8 ఫోర్లతో 68 బంతుల్లో అర్ధ సెంచరీ.. 16 ఫోర్లు, 2 సిక్సర్లతో 99 బంతుల్లో శతకం సాధించాడు. మార్‌క్రామ్ ఒక్కడే 103 పరుగులు చేయగా.. సఫారీ బ్యాటర్లు అందరూ కలిసి 73 పరుగులే జోడించారు. భారత బౌలర్లలో ముకేశ్ కుమార్ (2/56), మహ్మద్ సిరాజ్ (1/31), ప్రసిద్ కృష్ణ (1/27) రాణించారు.



'దక్షిణాఫ్రికా పర్యటన భారత్‌కు ఎప్పుడూ కఠిన సవాలే. ఇక్కడ టెస్టు విజయం సైతం గొప్ప ప్రదర్శనే. సిరాజ్ స్పెల్ అత్యంత అరుదుగా చూస్తాం. సిరాజ్, బుమ్రా ప్రదర్శన విజయంలో కీలకం. తొలి ఇన్నింగ్స్‌లో 98 పరుగుల ఆధిక్యం కలిసొచ్చింది. చివరి ఆరు వికెట్ల పతనం అసంతృప్తిని మిగిల్చింది. కేప్‌టౌన్‌లో ఇది గొప్ప విజయం. సెంచూరియన్ పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకుంటాం' - రోహిత్ శర్మ, భారత కెప్టెన్

స్కోరు వివరాలు :

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : 55/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : 153/10

దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ : మార్‌క్రామ్ (సి) రోహిత్ (బి) సిరాజ్ 106, ఎల్గర్ (సి) కోహ్లి (బి) ముకేశ్ 12, టోనీ (సి) రాహుల్ (బి) ముకేశ్ 1, స్టబ్స్ (సి) రాహుల్ (బి) బుమ్రా 1, డెవిడ్ (సి) రాహుల్ (బి) బుమ్రా 11, వెరెనె (సి) సిరాజ్ (బి) బుమ్రా 9, జాన్సెన్ (సి,బి) బుమ్రా 11, మహరాజ్ (సి) అయ్యర్ (బి) బుమ్రా 3, రబాడ (సి) రోహిత్ (బి) ప్రసిద్ 2, బర్గర్ నాటౌట్ 6, ఎంగిడి (సి) యశస్వి (బి) బుమ్రా 8, ఎక్స్‌ట్రాలు :06, **మొత్తం :(36.5 ఓవర్లలో ఆలౌట్) 176.**

వికెట్ల పతనం : 1-37, 2-41, 3-45, 4-66, 5-85, 6-103, 7-111, 8-162, 9-162, 10-176. **బౌలింగ్ :** బుమ్రా 13.5-0-61-6, సిరాజ్ 9-3-31-1, ముకేశ్ 10-2-56-2, కృష్ణ 4-1-27-1.

భారత్ రెండో ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) స్టబ్స్ (బి) బర్గర్ 28, రోహిత్ శర్మ నాటౌట్ 17, గిల్ (బి) రబాడ 10, కోహ్లి (సి) వెరెనె (బి) జాన్సెన్ 12, శ్రేయస్ అయ్యర్ నాటౌట్ 4, ఎక్స్‌ట్రాలు : 9, **మొత్తం :(12 ఓవర్లలో 3 వికెట్లకు) 80.**

వికెట్ల పతనం : 1-44, 2-57, 3-75.

బౌలింగ్ : కగిసో రబాడ 6-0-33-1, బర్గర్ 4-0-29-1, మార్కో జాన్సెన్ 2-0-15-1

ఆటలు

ఎలైట్‌కు ఎగబాకాలని!

- ప్లేట్ గ్రూప్ ఫేవరేట్‌గా హైదరాబాద్
- నేడు నాగాలాండ్‌తో రంజీ పోరు

సోవిమా (నాగాలాండ్)



రంజీ ట్రోఫీలో తిరిగి ఎలైట్ లీగ్‌లోకి అడుగు పెట్టాలనే సంకల్పం హైదరాబాద్‌లో కనిపిస్తుంది. ఈ ఏడాది సయ్యద్ ముస్తాక్ అలీ టీ20, విజయ్ హజారే ట్రోఫీల్లో హైదరాబాద్ మెప్పించింది. అగ్రజట్లను ఢీకొట్టి మంచి విజయాలు సాధించినా.. నాకౌట్‌కు చేరుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది. వైట్‌బాల్ ఫార్మాట్ విజయం అందించిన ఉత్సాహంతో రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ప్లేట్ విభాగంలో ఆంధ్రప్రదేశ్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కింలతో హైదరాబాద్ పోటీపడనుంది. నాగాలాండ్, మేఘాలయతో బయట ఆడనున్న హైదరాబాద్.. ఆంధ్రప్రదేశ్, మిజోరాం, సిక్కింలతో సొంతగడ్డపై తలపడనుంది. కెప్టెన్ తిలక్ వర్మ చేరికతో హైదరాబాద్ జట్టులో మరింత ఉత్సాహం కనిపిస్తుంది. భారత జట్టు తరపున నిలకడగా రాణించిన తిలక్ వర్మ హైదరాబాద్‌ను రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్‌కు తీసుకెళ్లాలనే పట్టుదలతో కనిపిస్తున్నాడు. కోచ్ రవితేజ, కెప్టెన్ తిలక్ వర్మ ఈ సీజన్లో ఐదు విజయాలపై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. తన్మయ్ అగర్వాల్, సివి మిలింద్, రాహుల్ సింగ్, రవితేజ, రోహిత్ రాయుడు, చందన్ సహాని, కార్తికేయ, తనయ్ త్యాగరాజన్‌లు హైదరాబాద్‌కు కీలకం కానున్నారు.


డెవిడ్ వార్నర్‌కు పాక్ క్రికెటర్ల గార్డ్ ఆఫ్ హానర్

ఆసీస్, పాక్ మూడో టెస్టు వర్షం అంతరాయం

సిడ్నీ : రసవత్తరంగా సాగుతున్న ఆస్ట్రేలియా, పాకిస్థాన్ మూడో టెస్టు మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 47 ఓవర్లలో 116/2 పరుగులు చేసింది. రెండో రోజు ఆటలో 46 ఓవర్ల అనంతరం వర్షంతో ఆట నిలిచిపోయింది. వెలుతురు లేమి, వర్షంతో రెండో రోజు పూర్తి ఓవర్ల సాధ్యపడలేదు. వీడ్కోలు టెస్టులో డెవిడ్ వార్నర్ (34, 68 బంతుల్లో 4 ఫోర్లు) మెరిశాడు. ఉస్మాన్ ఖవాజ (47)తో కలిసి వార్నర్ తొలి వికెట్‌కు 70 పరుగులు జతచేశాడు. మార్నస్ లబుషేన్ (23 నాటౌట్), స్టీవ్ స్మిత్ (6 నాటౌట్) అజేయంగా క్రీజులో నిలిచారు. ఆసీస్ మరో 197 పరుగుల తొలి ఇన్నింగ్స్ వెనుకంజలో కొనసాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 313 పరుగులు చేసింది. మహ్మద్ రిజ్వాన్ (88), ఆమర్ జమీల్ (82), ఆగా సల్మాన్ (53) అర్ధ సెంచరీలతో రాణించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పవన్ ఖేరాపై కేసుల కొట్టివేతకు సుప్రీం 'నో'

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీని అవమానించేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణపై కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరాపై చేపట్టిన క్రిమినల్ చర్యలను కొట్టివేసేందుకు సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. ఖేరా గత సంవత్సరం ఫిబ్రవరిలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీని 'నరేంద్ర గౌతమ్‌దాస్ మోడీ'గా సంబోధించారు. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీతో ప్రధాని మోడీకి ఉన్న సంబంధాలను ఎత్తిచూపుతూ ఆయన ఈ మాట అన్నారు. అదానీ గ్రూపుపై అమెరికా సంస్థ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ రూపొందించిన నివేదికపై నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో మోడీ ప్రభుత్వాన్ని ఖేరా ఆ సందర్భంలో విమర్శించారు. ఖేరాను ఫిబ్రవరి 23న అస్సాం పోలీసులు ఢిల్లీ విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు. అయితే ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఉత్తరప్రదేశ్, అస్సాం రాష్ట్రాలలో ఖేరాపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

వారి ఎముకలు విరిచేయండి

- జన్మదిన వేడుకలలో

మహారాష్ట్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు

ముంబయి : మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ (ఔరంగాబాద్) జిల్లాలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రి అబ్దుల్ సత్తార్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. సత్తార్ పుట్టినరోజు సందర్భంగా సిల్లోడ్ పట్టణంలో బుధవారం రాత్రి ప్రముఖ నృత్య కళాకారిణి గౌతమి పాటిల్‌తో నాట్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన ప్రజలు పెద్ద ఎత్తున కరతాళధ్వనులు చేస్తూ హంగామా సృష్టించారు. దీంతో ఆగ్రహించిన సత్తార్ పోలీసులను ఉద్దేశించి 'వారిపై లాఠీఛార్జి చేయండి..వారి ఎముకలు విరిచేయండి' అని సూచించారు. 'అల్లరి చేసే వారిని కుక్కలను కొట్టినట్లు కొట్టండి. వారి ఎముకలు విరిగేలా కొట్టండి' అని హుకుం జారీ చేశారు. సత్తార్ సూచన మేరకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జి చేసిన దృశ్యాలు కూడా వీడియోలో కన్పించాయి. సత్తార్ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన ఎమ్మెల్యే. ఆయన మైనారిటీల అభివృద్ధి శాఖకు సహాయ మంత్రిగా వ్యవహరిస్తున్నారు.

9న రాజ్యసభ ప్రివిలేజ్ కమిటీ భేటీ

- ఎంపీల సస్పెన్షన్‌పై చర్చ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభ ప్రివిలేజస్ కమిటీ సమావేశం ఈనెల 9న ఎంపీ హరివంశ్ అధ్యక్షతన జరుగనున్నది. ఇటీవల ముగిసిన శీతాకాల సమావేశాల్లో 11 మంది ఎంపీల సస్పెన్షన్‌కు సంబంధించిన కేసుతో సహా పలు అంశాలపై కమిటీ నిర్ణయం తీసుకోనున్నది. శీతాకాల సమావేశాల్లోనే 46 మంది సభ్యులను రాజ్యసభ నుంచి కూడా సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇందులో 11 మందిపై సభ ప్రివిలేజ్ కమిటీకి పంపారు. ఈ కమిటీకి డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్ నేతృత్వం వహించనున్నారు. సస్పెన్షన్ వ్యవహారంపై రాజ్యసభ కమిటీ సమావేశం ఇంకా పెండింగ్‌లో ఉంది. ప్రివిలేజ్ కమిటీ నివేదిక వచ్చే వరకు ప్రతిపక్ష పార్టీ ఎంపీలు జెబి మాథర్ హిషామ్, హనుమంతయ్య, నీరజ్ డాంగి, రాజమణి పటేల్, కుమార్ కేత్కర్, జిసి చంద్రశేఖర్, బినోయ్ విశ్వం, సందోష్ కుమార్, ఎం మహమ్మద్ అబ్దుల్లా, జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీం సస్పెండ్ అయ్యారు.

ఏపీలో 9, 10 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన

- లోక్‌సభ ఎన్నికల సన్నాహాలపై సమీక్ష

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా ఎన్నికల సన్నద్ధతపై ముగ్గురు సభ్యుల ప్యానెల్ సమీక్షను ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం వచ్చే వారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడులను సందర్శించనుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనుప్ చంద్ర పాండే, అరుణ్ గోయెల్ జనవరి 9, 10 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నట్లు ఈసీ వర్గాలు తెలిపాయి. అంతకు ముందు జనవరి 7, 8 తేదీలలో తమిళనాడులో పర్యటించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 25 స్థానాలు, తమిళనాడులోని 39 లోక్‌సభ స్థానాలకు సంబంధించిన సన్నాహాలను ఈసీ సమీక్షించనుంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలను కూడా ఈసీ సమీక్షిస్తుంది. వీరి సందర్శనలకు ముందు, సీనియర్ ఈసీ అధికారుల బృందాలు గత కొన్ని నెలలుగా సన్నాహాలను సమీక్షించాయి. ఏప్రిల్, మే నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగాల్సి ఉంది. 2019లో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పర్యటనలను పూర్తి చేసిన తరువాత, మార్చి 10న ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది.

రక్తం అమ్మకానికి కాదు : కేంద్రం

న్యూఢిల్లీ : రోగులకు అవసరమైన రక్తాన్ని కొన్ని బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు అధిక ధరలకు అమ్ముకుంటున్నాయని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వీటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రక్తానికి వసూలు చేస్తున్న అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని నిర్ణయించినట్లు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) వెల్లడించింది. 'రక్తం అమ్మకానికి కాదు' అనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని.. ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు కేవలం ప్రాసెసింగ్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని సూచించింది.

"రక్తానికి అధిక రుసుం అంశంపై గతేడాది సెప్టెంబరులో నిర్వహించిన డ్రగ్స్ కన్సల్టేటివ్ కమిటీ 62వ సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో చర్చలు జరిపారు. 'రక్తం అమ్మకానికి కాదు' అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. దాన్ని సరఫరా మాత్రమే చేయాలని నిర్ణయించారు. బ్లడ్ బ్యాంకులు కేవలం ప్రాసెసింగ్ రుసుం వసూలు చేయాలని సిఫార్సు చేశారు' అని డిసెంబర్ 26నాటి లేఖలో డిసిజిఐ పేర్కొంది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఔషధ నియంత్రణ విభాగాలకు తెలియజేసినట్లు తెలిపింది.

కాగా, కేంద్రం తాజా మార్గదర్శకాల ప్రకారం రక్తం లేదా రక్తం విభాగాలకు (ప్లాస్మా, తెల్లరక్తకణాలు వంటివి) రూ.250 నుంచి రూ.1550 వరకు మాత్రమే వసూలు చేయాలి. ఈ నిబంధనలకు కట్టుబడి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ అధికారులకు డిసిజిఐ సూచించింది. కొన్ని ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు అధిక రుసుం వసూలు చేస్తున్నాయనే విమర్శలున్నాయి. రక్తదానం చేయని పక్షంలో ఒక్కో యూనిట్‌కు రూ.3000 నుంచి రూ.8వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. రక్తం కొరత, అరుదైన గ్రూపు అవసరమైన సమయంలో ఈ ధర మరింత ఎక్కువ ఉంటోంది.

మహారాష్ట్రలో తొలి మహిళా డీసీపీ

- వివాదాస్పద పోలీసు అధికారిణికి రాష్ట్ర ఉన్నత పదవి

ముంబయి : మహారాష్ట్రలో తొలి మహిళా డిజిపిగా 1988 బ్యాచ్ ఐపిఎస్ రష్మి శుక్లాను నియమించారు. డిజిపిగా గతవారంలో పదవీ విరమణ చేసిన రజనీష్ సేథ్ స్థానంలో కొత్త పోలీస్ బాస్‌గా రష్మీ శుక్లాను నియమిస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. దీంతో మహారాష్ట్రలో తొలి మహిళా డిజిపిగా రష్మి శుక్లాను రికార్డులకెక్కారు. ప్రస్తుతం సరిహద్దు రక్షణ దళం సశాస్త్ర సీమా బాల్ (ఎస్ఎస్‌బి) అధిపతిగా కేంద్రం డిప్యూటేషన్‌లో శుక్లా వున్నారు. కాగా, మహారాష్ట్రంలో తొలి మహిళా డిజిపిగా నియమించబడిన శుక్లాపై అనేక వివాదాలు ఉన్నాయి. గతంలో మహారాష్ట్ర రాష్ట్ర నిఘా విభాగం (ఎస్ఐడి) కమిషనర్‌గా ఉన్న సమయంలో అప్పటి దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం సన్నిహితంగా ఉన్నారని, శివసేన, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు ఫోన్లను రహస్యంగా ట్యాప్ చేశారని శుక్లాపై ఆరోపణలు ఉన్నాయి. తరువాత మహాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఎస్ఐడి నుంచి సమాచారాన్ని ఫడ్నవీస్‌కు లీక్ చేశారని కూడా శుక్లాపై అభియోగాలు ఉన్నాయి. ఈ ఆరోపణలతో శుక్లా మూడు కేసుల్లో నిందితులుగా ఉన్నారు. దీంతో శుక్లాను సివిల్ డిఫెన్స్‌కు మహాకూటమి ప్రభుత్వం బదిలీ చేసింది. అయితే మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచీ కూడా శుక్లా మళ్లీ రాష్ట్రానికి తిరిగివస్తారనే వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు అవే నిజమయ్యాయి. అలాగే శుక్లా ఈ జూన్‌లో పదవీ విరమణ చేయాల్సి ఉంది.

హస్డియో అడవులను రక్షిద్దాం

- 7న పౌరుల నిరసన మార్చ్
- మద్దతు పలికిన ఎస్కేఎం
- మైనింగ్ కోసం పెద్ద ఎత్తున చెట్ల నరికివేతలు
- ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అధికారంలోకి రాగానే షురూ



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో హస్డియో అడవుల రక్షణకు అక్కడి పౌరులు సిద్ధమయ్యారు. బొగ్గు మైనింగ్ కోసం పెద్ద ఎత్తున చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా వారు నిరసనకు తయారయ్యారు. ఈనెల 7న హస్డియో అర్సండ్‌లో వారు నిరసన మార్చ్ చేయనున్నారు. వీరి నిరసన మార్చ్‌కు సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్కేఎం) మద్దతు పలికింది. హస్డియో అడవుల్లో జీవ వైవిధ్యం సమృద్ధిగా ఉన్నది. హస్డియో నది పరివాహక ప్రాంతం అభివృద్ధి చెందని ప్రాంతాలలో తాగునీటికి కీలకమైన సహాయాన్ని అందిస్తుంది. ఇలాంటి అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఇటీవల రాష్ట్రంలో బీజేపీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది కొనసాగుతున్నది. అయితే, రాష్ట్ర సీఎం విష్ణుదేవ్ సాయ్ మాత్రం తన ప్రభుత్వ చర్యను సమర్థించుకుంటున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు కొనసాగింపుగానే ఇలా చేస్తున్నట్టు తెలిపారు. దీంతో బీజేపీ సర్కారు తీరుపై అక్కడి ప్రజలు, సామాజిక, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు సంఘాలు సైతం ప్రభుత్వ తీరును గర్హిస్తున్నాయి.

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేనిదే హస్డియోలో ఒక్క చెట్టు కూడా నరికివేయటం జరగదు. కాబట్టి, గత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూపించి కొత్త బీజేపీ సర్కారు తప్పించుకోలేదు. హస్డియోను మైనింగ్ రహితంగా ఉంచాలన్న అసెంబ్లీలో ఏకగ్రీవంగా పాసైన తీర్మానాన్ని బీజేపీ ప్రభుత్వం పాటించాలి. ఇందుకు, హస్డియో ప్రాంతంలో అన్ని కోల్ మైన్స్‌ల కేటాయింపులు రద్దు చేయాలి" అని ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్), ఛత్తీస్‌గఢ్ సెక్రెటరీ సంజయ్ పరాటే అన్నారు.

తిరిగి ప్రారంభమైన అటవీ వృక్షాల నరికివేత, మైనింగ్ అనేది బీజేపీ, ప్రధాని మోడీకి దగ్గరుండే ప్రత్యేక వ్యాపార సంస్థలకు లాభం చేకూర్చటం కోసమేనని ఛత్తీస్‌గఢ్ బచావో ఆందోళన్‌తో పని చేసే సామాజిక కార్యకర్తలు ఆరోపించారు. అసెంబ్లీలో తీర్మానాన్ని, ప్రజలు, జీవవైవిధ్య సంపదను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం హస్డియో అడవులను రక్షించాలని సామాజిక కార్యకర్తలు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

రైల్వేలో ఆర్‌టీఐ నిబంధనలు కఠినతరం



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ 3డీ కటౌట్లతో రైల్వే స్టేషన్లలో సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయడానికి పెట్టిన ఖర్చు విషయంలో వివాదం చెలరేగడంతో రైల్వే శాఖ అప్రమత్తమైంది. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద వచ్చిన ప్రశ్నలకు జోనల్ రైల్వేలు ఇచ్చే సమాధానాల విషయంలో పాటించాల్సిన నిబంధనలను కఠినతరం చేసింది. సవరించిన నిబంధనల ప్రకారం ఆర్‌టీఐ సమాధానాలు జోనల్ రైల్వేల జనరల్ మేనేజర్లు (జీఎం) లేదా డివిజనల్ రైల్వే మేనేజర్ల (డీఆర్ఎం) ద్వారా మాత్రమే వెళ్లాల్సి ఉంటుంది. ఈ మేరకు గత సంవత్సరం డిసెంబర్ 28న జనరల్ మేనేజర్లకు అడ్వైజరీలు పంపారు.

ఆర్‌టీఐ దరఖాస్తులకు జోనల్ రైల్వేలు, ఇతర క్షేత్ర స్థాయి యూనిట్లు పంపుతున్న సమాధానాలలో 'నాణ్యత క్షీణిస్తోందని తన దృష్టికి వచ్చినట్లు రైల్వే శాఖ తెలిపింది. పలు సందర్భాలలో ఆర్‌టీఐ దరఖాస్తులకు సమాధానాలు పంపడానికి నిర్దేశించిన గడువు దాటిపోతోందని, దీనివల్ల అనేక దరఖాస్తులు తొలి అప్పీలెట్ అథారిటీ లేదా సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ వద్ద పేరుకుపోతున్నాయని, పనిభారం పెరగడంతో పాటు సంస్థాగత పనులకు అంతరాయం ఏర్పడుతోందని వివరించింది. 'ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే దరఖాస్తులను ఎట్టి పరిస్థితులలోనూ గడువు లోగా పరిష్కరించాలి. దీనితో పాటు ఆర్‌టీఐ కింద ఇచ్చే సమాధానాలు నాణ్యంగా ఉండాలి. కాబట్టి వాటికి జోనల్ రైల్వేలలో జనరల్ మేనేజర్, డివిజన్లలో డివిజనల్ రైల్వే మేనేజర్ స్థాయిలో ఆమోదం పొందాలి. ఆర్‌టీఐ కింద వచ్చే తొలి అప్పీలుకు ఇచ్చే సమాధానాలను సంబంధిత జీఎం, డీఆర్ఎంలకు చూపాలి' అని రైల్వే శాఖ ఆ అడ్వైజరీలో సూచించింది. 2005వ సంవత్సరపు ఆర్‌టీఐ చట్టం ప్రకారం ప్రస్తుతం పిటిషనర్లు కోరిన సమాచారాన్ని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, చీఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అందిస్తున్నారు. చట్ట ప్రకారం జీఎం, డీఆర్ఎంలకు ఈ విషయంతో ఎలాంటి సంబంధం లేదు. రైల్వే స్టేషన్లలో ప్రధాని కటౌట్లతో సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసినందుకు అయిన ఖర్చు వివరాలు అందించిన నేరానికి సెంట్రల్ రైల్వే పీఆర్‌ఓ శివరాజ్‌పై బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. మోడీ ప్రభుత్వానికి జరిగిన అవమానానికి శిక్షగా శివరాజ్‌ను బదిలీ చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. అయితే సెల్ఫీ పాయింట్ల ఖర్చును వెల్లడించినందుకే శివరాజ్‌ను బదిలీ చేశారన్న ఆరోపణను రైల్వే అధికారులు తోసిపుచ్చారు. సవరించిన మార్గదర్శకాలకు, ఆర్‌టీఐ ప్రశ్నకు ఇచ్చిన సమాధానానికి సంబంధం లేదని కూడా తెలిపింది. కాగా సెల్ఫీ బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి తాను ఆర్‌టీఐ కింద అడిగిన వివరాలకు దక్షిణ, పశ్చిమ, ఉత్తర రైల్వేల నుండి ఎలాంటి సమాధానం రాలేదని రైల్వే మాజీ ఉద్యోగి అజయ్ బోస్ చెప్పారు.

గాజా, ఉక్రెయిన్‌లపై పశ్చిమ దేశాల కపటత్వం



ఉక్రెయిన్ పైన ఒక వైఖరి, గాజాపైన దానికి పూర్తిగా భిన్నమైన వైఖరి తీసుకుంటున్న పశ్చిమ దేశాలకు నీతి, నియమాల గురించి మాట్లాడే హక్కు ఏమాత్రం లేదని టర్కీ విదేశాంగ మంత్రి హకన్ ఫిదన్ అన్నాడు. గాజాలో జరుగుతున్న యుద్ధం, లెబనాన్ పైన ఇజ్రాయిలీ దాడి, ఎర్ర సముద్రాన్ని యెమెనీ మిలిటెంట్లయిన హౌతీలు దిగ్బంధించటం వంటి విషయాల గురించి ఆయన ఒక పత్రికా సమావేశంలో మాట్లాడిన సందర్భంగా పై విషయాన్ని చెప్పాడు. "గాజాలో జరుగుతున్నమానవ హననంవల్ల పశ్చిమ దేశాలు, యూరోపియన్లు తాము కూడబెట్టుకున్న గౌరవాన్ని, ప్రతిష్ఠను ఆకస్మికంగా పోగొట్టుకున్నారు. మానవాళి దృష్టిలో ముఖ్యంగా మన తరంలో వాళ్ళు తమ ప్రతిష్ఠను పూర్తిగా కోల్పోయారు." అని ఫిదన్ పాత్రికేయులతో చెప్పాడు. పోయిన ప్రతిష్ఠ వాళ్ళకు తిరిగి రాదని కూడా ఆయన చెప్పాడు.

గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దారుణ మారణకాండపై, ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంపైన పశ్చిమ దేశాల ప్రకటితఅధికార వైఖరిని పోల్చినప్పుడు వారి కపటత్వం శిఖరాగ్రానికి చేరిందనేది సుస్పష్టం. నీతి, నియమాలను పట్టించుకోని వారికి వాటిని గురించి మాట్లాడటం సాధ్యపడదని, ఇదంతా ఒక పెద్ద భౌగోళిక వ్యూహ సంబంధిత సంక్షోభానికి దారితీస్తుందని ఫిదన్ చెప్పాడు. ఒకవైపు అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధానికి ఎటువంటి షరతులులేకుండా మద్దతు తెలుపుతుండగా రష్యా చైనాల వైఖరి వేరుగా వుంది. ఈవిధంగా ఆ ప్రాంతంలో సమతౌల్యం ఆవిర్భవిస్తూవుందని ఆయన చెప్పాడు. గాజా సమస్యని శాంతియుతంగా పరిష్కరించటానికి, వారి విధానాన్ని సమన్వయం చేయటానికి టర్కీ తో పాటు మధ్య ప్రాచ్యంలోని అనేక ముస్లిం దేశాలు ఒక 'కాంటాక్ట్ గ్రూప్'ను ఏర్పాటుచేశాయని ఫిదన్ రిపోర్టర్లలకు గుర్తుచేశాడు. టర్కీలో ఇజ్రాయిల్ కోసం గూఢచర్యం జరుపుతున్న33మంది ఏజంట్లను అరెస్టు చేసిన మరుసటి రోజు టర్కీ విదేశాంగ మంత్రి ఈ ప్రకటన చేయటం గమనార్హం. గాజాలో పాలస్తీనా వాసులపైన హత్యాకాండను జరుపుతున్న ఇజ్రాయిల్ ప్రధాని బెన్జమిన్ నేతాన్యాహు 'హిట్లర్ కన్నా నీచుడు' అని గత వారం టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ నిందించాడు. గాజాలో ఇప్పటివరకు 22000మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ హతమార్చింది.

ఇరాన్‌లో టెర్రరిస్టు దాడి ..100 మంది మృతి

ఇరాన్ లోని దక్షిణ మధ్య నగరమైన కెర్మన్ లో బుధవారంనాడు టెర్రరిస్టు దాడి జరిగింది. ఇరాన్ జనరల్ కాస్సెమ్ సొలైమనీ నాలుగవ వర్ధంతి సందర్భంగా ఏర్పాటైన సంస్మరణ సభలో రెండు శక్తివంతమైన బాంబులను పేల్చారు. ఈ బాంబు దాడిలో కనీసం 100మంది మరణించారు. 200మంది గాయపడ్డారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ మాజీ కమాండర్ సమాధికి సమీపంలో ఈ బాంబులను రిమోట్ తో పేల్చటం జరిగింది. గాయపడిన వారిని వేగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ వివిధ ఆసుపత్రులకు తరలించాయని కెర్మన్ రెడ్ క్రెస్సెంట్ హ్యుమనిటేరియన్ గ్రూపు అధినేత రెజా ఫల్లా ఇరానియన్ టెలివిజన్ కి చెప్పడని అల్ జజీరా పేర్కొంది.



ఇరాన్ ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రుడైన సొలైమనీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశంతో 2020 జనవరి 3వ తేదీనాడు ఇరాన్ రాజధాని బాగ్దాద్ లో ఒక అమెరికా డ్రోన్ దాడితో హత్య చేయటం జరిగింది. ఇరాకీ రాజధాని బాగ్దాద్‌లో అమెరికా సైనిక దళాలపైన దాడిచేయటానికి ప్రణాళిక రచిస్తున్నాడన్న గూఢచార నివేదిక ఆధారంగా తాను సొలైమనీని హతమార్చటానికి ఆదేశించానని ట్రంప్ ఆ తరువాత ప్రకటించాడు. లెబనాన్ లో ఒక ప్రముఖ హమస్ నాయకుడైన సలే అల్–అరౌరిని ఒక డ్రోన్ దాడిలో హత్యకు గురైన తరువాత రోజు కెర్మన్ లో ఈ బాంబు దాడి జరిగింది. ఈ దాడి ఇజ్రాయిలీ జియొనిస్టు ఆక్రమణదారులతో తలపడటానికి మరింత స్ఫూర్తిని ప్రజ్వలింప జేస్తుందని ఇరాన్ ప్రకటించింది. 15నిముషాల తేడాతో రెండు పేలుళ్ళు సంభవించాయి.

మొదటి పేలుడు సొలైమని సమాధి గల కెర్మన్ లోని గొల్జార్ శ్మశాన వాటికకు 700మీటర్ల దూరంలో పేలిందని, రెండవ పేలుడు ఒక కిలోమీటర్ దూరంలో పేలిందని గార్డియన్ పత్రిక రాసింది. ఈ శ్మశాన వాటికకు 'అమరుల తోట' అని కూడా పేరుంది. ఇక్కడ దాదాపు 1000మంది అమరులను ఖననం చేశారు. అమెరికా, పశ్చిమ దేశాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న 'ప్రతిఘటన అక్షం' మద్దతుదారులకు ఈ శ్మశాన వాటిక యాత్రాస్థలంగా మారింది. ఈ దాడిలో సొలైమని సమాధి దెబ్బతినలేదని విడియో ఫుటేజీలో స్పష్టంగా తెలుస్తోంది. ఈ హేయమైన టెర్రరిస్టు దాడి వెనుక ఇజ్రాయిలీ గూఢచార సంస్థ మొస్సాద్ ఉన్నట్టు ఇరాన్ అనుమానిస్తోంది.

నిమ్స్‌ను సందర్శించిన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి టి.అమర్‌నాథ్‌గౌడ్ గురువారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు. అక్కడ ఆయన సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం నిమ్స్ డైరెక్టర్ బీరప్పను కలిసి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి, సంతృప్తిని వ్యక్తం చేశారు.

'హిట్ అండ్ రన్'పై రేపు రాష్ట్రవ్యాప్త నిరసనలు

- ఎస్‌డబ్ల్యూఎఫ్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'హిట్ అండ్ రన్' కేసులకు సంబంధించి శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) పిలుపునిచ్చింది. ఆ సంఘం నాయకులు వీరాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్టు ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. హిట్ అండ్ రన్ కేసుల్లో డ్రైవర్‌కు పదేండ్ల జైలు శిక్ష విధిస్తామనటం దారుణమని పేర్కొన్నారు. రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ జరిమానా విధించేందుకు ఉద్దేశించిన భారత న్యాయ సంహిత చట్టంలోని 104(2) సెక్షన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా రోడ్డు రవాణా రంగాన్ని రక్షించాలనీ, డ్రైవర్లకు భద్రత కల్పించాలని కోరారు. ఆర్టీసీలోని కార్మిక సంఘాలన్నీ ఈ సమస్యలపై ఐక్య కార్యాచరణకు ముందుకు రావాలంటూ విజ్ఞప్తి చేశారు.

సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరంగల్ జిల్లాలోని సంగెం మండలం మొండ్రై.. ప్రాంతానికి చెందిన జీ. సుమలత గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.. లక్షల్లో వైద్య ఖర్చులు కావటంతో పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిశారు..ఆమె విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి సమస్య తీవ్రతను తెలియజేశారు.. సీఎం సహాయ నిధి నుంచి రూ. 2.50 లక్షలు మంజూరు చేయించి సంబంధిత పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేద ప్రజల వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ, ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందనీ, ఆర్థిక స్థోమత కారణంగా ఎవరు దిగులుపడవద్దనీ, వారికి ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఏపీలో సంక్రాంతి తరువాత సమ్మె

- ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల హెచ్చరిక
- పంచాయతీరాజ్ కమిషనరు కార్యాలయం వద్ద మహా ధర్నా



అమరావతి: ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో సంక్రాంతి తరువాత సమ్మెలోకి వెళతామని ఎపి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. వేతనాలు పెంచాలని, మ్యాన్‌డేస్ పని విధానం రద్దు చేయాలని, ఎఫ్‌టిఇ అమలు చేయాలని, విలీన పంచాయతీల్లో అసిస్టెంట్లను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ గురువారం ఉదయం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం దగ్గర్లో మహాధర్నాకు దిగారు. ముందుగానే అక్కడకు చేరుకున్న అసిస్టెంట్లను పోలీసులు మోహరించడంతో గుంపులు గుంపులుగా చేరి ఒక్కసారిగా ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ఎనిమిదేళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. అలాగే మ్యాన్‌డేస్ పేరుతో వేధింపులకు దిగుతున్నారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్‌టిఇ అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా మండలస్థాయిలో బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. వీటిపై ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన హామీనిచ్చారని, దాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. సంక్రాంతి లోపు సమస్యలు పరిష్కరించకపోతే జనవరి 18 నుండి సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26 వేలు లేదా, నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగికి చెల్లించిన విధంగా రూ.20 వేలు వేతనం చెల్లించాలని కోరారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పరంధామయ్య మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉండగా జగన్ తాను అధికారంలోకి వస్తే కనీస వేతనం రూ.26 వేలు చెల్లిస్తామని, రెగ్యులరైజ్ చేస్తామని, మ్యాన్‌డేస్ విధానాన్ని రద్దు చేస్తామని తెలిపారని, అయినా చేయలేదని అన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అన్నమాట నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.

వేతనాలు పెరిగేట్లు చూస్తాం : కమిషనర్ సూర్యకుమారి హామీ

మహధర్నా సందర్భంగా నాయకులను పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి చర్చలకు ఆహ్వానించారు. వినతిపత్రం సమర్పించిన అనంతరం నాయకులు ఉమామహేశ్వరరావు తదితరులు సమస్యలు వివరించారు. దీనికి స్పందించిన కమిషనర్ వేతనాల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పెరిగేటట్లు చూస్తామని తెలిపారు. మ్యాన్‌డేస్ విధానాన్ని సవరిస్తామని, ఎఫ్‌టిఇ పరిధిలోకి తీసుకొస్తామని అన్నారు. పట్టణాల్లో కలిసిపోయిన గ్రామాలకు సంబంధించిన అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చి ప్రత్యామ్నాయ ఉపాధి చూపిస్తామని పేర్కొన్నారు. ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించే అంశాన్ని చూస్తామన్నారు. ఈ విషయాలన్నీ ధర్నా దగ్గరకు వచ్చిన డైరెక్టర్ చినతాతయ్య, ఎంఎస్ శ్రీవారెడ్డి, జెసి జ్యోతి ఫీల్డ్ అసిస్టెంట్లకు కమిషనర్ తరపున వివరించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్, అధికారులకు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం పరంధామయ్య, బి నరసింహులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా, మహేష్, వీరేష్, హరిప్రసాదు, గణేష్, శివప్రసాదు, రవి, భవానీ తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి సిసిఎం నాయకులు వెంకటరెడ్డి తదితరులు ధర్నాకు మద్దతు తెలిపారు.